

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 34, పేజీలు : 12 వెల : 6.50

జకార్తాలో భారీ అగ్నిప్రమాదం 16 మంది దుర్మరణం 9లో

పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం

పకడ్బందీగా 'దిశ' అమలు

అత్యాచారాల నిందితులను వెంటనే అదుపులోకి..

కఠిన శిక్షలు పడేవిధంగా 'దిశ' పరిధిలో విచారణ

కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు: సిఎం జగన్

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: మహిళా రక్షణకు భద్రతకు మరింత పకడ్బందీ దిశ చట్ట పరిధిలో కేసుల విచారణ చేపట్టనున్నారు.నిందితులను తక్షణం అరెస్ట్ చేయడంతో పాటు వారి విచారణను దిశచట్ట తరహాలో జరపనున్నారు.నేరస్తులపై వెంటనే చర్యలు తీసుకునేందుకు వేగవంతంగా కచ్చితమైన సాక్ష్యాధారాలు, ఇతర అంశాలతో ఎఫ్ఐఆర్‌లు, చార్జ్‌షీట్లు ఫైల్ చేస్తారు. బాలికలు, యువతులు విధిగా దిశ యాప్‌ను తమ స్మార్ట్ ఫోన్లుల్లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని తీసుకునేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఇప్పటికే ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం, అవగాహన సదస్సుల నిర్వాహణతో సుమారు రెండు కోట్ల వరకు స్మార్ట్ ఫోన్ యాప్ డౌన్‌లోడ్ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

మహిళలకు రక్షణ కల్పించే దిశలో ఈ యాప్‌ను దాదాపు స్మార్ట్ ఫోన్ అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా విధిగా ప్రతిపాఠశాల,కళాశాలపై, ఆపై విద్యాసంస్థలతో పాటుగా, బస్‌స్టాప్‌లు,కీలక కూడళ్లు,మార్కెటింగ్ సెంటరుల్లో ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.వర్కింగ్ ఉమెన్ నుంచి మాల్స్ పనిచేసే సెల్స్‌గరల్స్,భవన ఇతర కార్మికరంగాల్లో వున్న మహిళలకు,చిరు వ్యాపారాలు చేసే స్త్రీలకు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది.ఎస్‌వోఎస్ గురించి వివరించాలని నిర్ణయించింది. ఇతర మహిళా రక్షణ సదుపాయాల వివరించాలని సిఎం ఆదేశాల మేరకు చర్యలు చేపట్టింది.ఈ అంశంపై పోలీసు, స్త్రీ సంక్షేమశాఖ, సిఎంవో అధికారయంత్రాంగం అందించిన వివరాలను అనుసరించి అక్క చెల్లెమ్మల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం స్త్రీల పక్షపాత ప్రభుత్వమని,వారి రక్షణ కల్పించే విషయంలో రాజీపడేప్రసక్తేవే లేదన్నారు. ఎపిమహిళ దేశానికే ఆదర్శవంతంగానిలిచే విధంగా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. దిశ యాప్ మొబైల్‌యాప్‌లో ఉంటే చాలు, అక్క చెల్లెమ్మలకు అనుక్షణ ఓ అన్నయ్య తోడు ఉన్నట్లే నని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ మాట్లాడుతూ దిశ పరిధిలో కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కోర్టులు ఏర్పాటు చేయాలనుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఇందుకోసం గౌరవనీయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపేందుకు సిఎం జగన్ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకున్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణాలో దిశ అనే యువతి దారుణంగా అత్యాచారానికి గురై, హత్య గురైన సందర్భంలో అటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో చోటుచేసుకోకూడదనుకున్నామన్నారు. ఆ ఉద్దేశంతోనే దిశ చట్టం చేసామన్నారు. ఇది కేంద్ర,రాష్ట్రల పరిధిలోని ≫2

డయాఫ్రం వాల్ మరమ్మతు ఈ సీజన్‌లోనే చేపడతాం

పోలవరంలో మంత్రి అంబటి

పోలవరం, మార్చి 5, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు అతి ముఖ్యమైన డయాఫ్రమ్ వాల్ పారదర్శకంగా అక్కడక్కడ మాత్రమే పోయిందని డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ నిపుణులు తేల్చి చెప్పారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.

ఆదివారం ప్రాజెక్టులోని డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్ గత వరదలకు ఎంత వరకు పోయింది,లేక మొత్తం పోయిందా అనే విషయాన్ని ప్రజలు ఆసక్తికరంగా చూస్తున్నారని వారికి సామాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.400 వందల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన డయాఫ్రం వాల్ వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు. వరద సమయంలో ఎగువ,దిగువ కాపర్ డ్యాం పనులు పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ కట్టడం వల్ల ఇంత నష్టం జరిగిందన్నారు.వరదల సమయంలో నీటిని దిగువకు కాపర్ డ్యాం ద్వారా తరలించే ప్రయత్నంలో డయాఫ్రం వాల్ ప్రాంతం వద్ద గుంతలు పడి ఇసుక,సమాగ్రీ అంతా కొట్టుకుపోయిందని దీని వల్ల 2 వేల కోట్లు నష్టం జరిగిందన్నారు.ఇదంతా గత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పిదమేనన్నారు.

ఈ సీజన్‌లో డయాఫ్రం వాల్ పనులు మొదలు పెట్టి ప్రతిష్టాత్మకంగా చేపడతామన్నారు.ఈ పనులకు ఇప్పటికే 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసర ఉండగా 28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తరలించడం జరిగిందని అన్నారు.డయాఫ్రం వాల్ గ్యాప్ 2లో నాలుగు చోట్ల దెబ్బ తిన్నా ఎంత ఖర్చు అవుతుందో ఇప్పటి రేట్లును బట్టి చెప్పలేమని ఎస్టిమేషన్ వేస్తారని అది త్వరలో చెబుతామన్నారు.ఈఎంసీ పి నారాయణరెడ్డి,ఇఇ ఆదిరెడ్డి ఉన్నారు.

30,137 ఎకరాల చుక్కల భూములకు విముక్తి

నిషిద్ధ జాబితానుండి తొలగింపు

ప్రభుత్వం నిర్ణయం

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: నిషిద్ధ జాబితా నుంచి 30,137 చుక్కల భూములను తొలగిస్తూ ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ఉత్తర్వులను గెజిట్ రూపంలో ఇచ్చింది.వల్నాడు జిల్లాలోని 30,137 ఎకరాల చుక్కల భూముల నిషిద్ధ జాబితా 22(1)(ఇ) నుంచి రాష్ట్ర ప్రభుతం తప్పించింది. గతంలో ఈ భూములన్ని నిషిద్ధ జాబితా పరిధిలోకి చేర్చారు.వీటితో పాటు కొన్ని ప్రభుత్వ దేవాదాయ,వక్ఫ్,సిలింగ్,ఎసైన్‌మెంట్ ల్యాండ్ సీలింగ్ భూములను ఆయా కేటగిరిల్లో కాకుండా (1),(ఇ)లో చేర్చారు.ఈ మేరకు గతంలో ఇచ్చిన జీవో సవరిస్తూ ఇప్పుడు గెజిట్‌ను విడుదల చేసారు.ఇందులో ఉన్న ప్రకారం 30,137.69 ఎకరాల చుక్కల భూములను నిషిద్ధ జాబితాలోని 1(ఇ) కేటగిరి నుంచి తప్పిస్తున్నట్లు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం పల్నాడు జిల్లా కలెక్టరు నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఈ ఉత్తర్వులను ఇస్తున్నట్లు తెలిపారు.(1)(బీ)లోని 4,892.22 ఎకరాలు (1),(సి)లోని 12869.44 ఎకరాలు (1),(సి)లోని 9.80 ఎకరాలు, (1),(డి)లోని 86.76 ఎకరాలు,(1),(డి)లోని 86.76 ఎకరాలను వాటి కేటగిరిని అనుసరించి ప్రభుత్వ,ఎసైన్డ్,వక్ఫ్/ దేవాదాయ ల్యాండ్ సీలింగ్ భూముల పరిధిలోనికి తీసుకువచ్చారు. ఒక జిల్లాలో ఒకేసారి 30వేల ఎకరాలకుపైగా నిషేధిత భూముల జాబితా నుంచి తొలిగించడం చర్చనీయాంశంగామారింది. త్వరలో గుంటూరు జిల్లాలో ఉన్న చుక్కల భూములకుకూడా ఉత్వర్వులు వెలువడే అవకాశం ఉంది.

వరంగల్లులో మహిళా కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

వరంగల్ క్రైం ప్రభాతవార్త 05: మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఆదివారం తన స్వగృహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం సృష్టించింది. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణు రావు కాలనీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తన కూతురు ఆత్మ హత్య చేసుకునేంత పిరికిది కాదని తన చావుకు కారణమైన తన భర్త శ్రీధర్ ఓ ఫైనాన్సర్ అని మౌనిక చావు వెనక ఏదో బలమైన కారణం ఉందని పోలీసులు విచారణ జరిపి నిందుతునపై కఠిన చర్యలు తీపుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని విచారణ అనంతరం శాఖపర మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తీరు మార్చుకోండి..

- నిరంకుశ పాలన వైపు వెళ్లడం మంచిదికాదు..
- సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదం తెస్తున్న గవర్నర్లు
- విపక్షాలను వేధిస్తున్న దర్యాప్తు సంస్థలు
- ఫెడరలిజానికి వ్యతిరేకంగా కేంద్రం చర్యలు
- ప్రధాని మోడీకి ప్రధాన విపక్షాల ఉమ్మడిలేఖ
- కెసిఆర్, మమత, కేజ్రీవాల్, భగవంత్, తేజస్వి, ఫరూక్, శరద్, ఉద్ధవ్, అఖిలేష్ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5: ప్రతిపక్ష పార్టీల నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను పచ్చిగా దుర్వినియోగ పరచడం, భారతదేశం ప్రజాస్వామ్య నుంచి నిరంకుశ పాలన దిశగా పరిణామం చెందుతున్నట్లుగా అనిపిస్తోందని ప్రతిపక్ష పార్టీల నేతలు, విపక్షాలకు చెందిన ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంకా ప్రజాస్వామిక విలువలను పాటించేదేశమేనని ప్రధాని నరేంద్రమోడీ అంగీకరిస్తానని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని నరేంద్రమోడీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు సంయుక్త లేఖ రాశారు. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు,పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత,ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు,పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆర్‌జేడీ నేత,బిహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్, జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత,మాజీ కేంద్ర మంత్రి ఫకూర్ అబ్దుల్లా, ఎన్‌సీపి అధినేత,మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్, శివసేన (యుబిటీ) పార్టీ నేత,మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే, సమాజ్‌వాద్ పార్టీ అధినేత, మాజీ సిఎం అఖిలేష్ యాదవ్ ఉమ్మడిగా నాలుగు పేజీల లేఖ నాలుగు పేజీల లేఖరాశారు. ఆలేఖలో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ కార్యాలయాలను,కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తూ ఎన్నికలక్షేత్రానికి వెలుపల తలపడటాన్ని తీవ్రంగా ఖండిస్తు ≫10

'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు పరామర్శ

తాడేపల్లి, మార్చి 5,ప్రభాతవార్త : సిఎం జగన్మోహనరెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఇప్పటం గ్రామంలో జనసేన పార్టీ నేతలతో కలసి గ్రామ వీధుల్లో కలియ తిరిగారు.ఈ సందర్భంగా ఇళ్లు కూల్చివేతల్లో నష్టపోయిన బాధితులను వివరాలు అడిగి తెలుసుకునారు.ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలు శోకంలో ఉంటే సైకో జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు. కావాలని సమస్య సృష్టించి రాక్షసానందంతో బతికే వ్యక్తి జగన్ అని అన్నారు.ఒక ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ, మరోచోట పెళ్లి పెట్టుకున్న ఇంటిని కూలగొట్టారని అన్నారు. పాత మార్కింగ్ సమయంలో స్వచ్ఛందంగా ప్రజలే ప్రహరీ పడగొట్టుకున్నారని ఇప్పుడు కాల్వలు దాటి కొత్త మార్కింగ్ ≫2

వైజాగ్ సమ్మిట్ అంతా జగన్నాటకమే

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

పీలేరు, మార్చి 5 ప్రభాతవార్త: గత రెండు రోజులు క్రితం వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల (సమ్మిట్) అంతా జగన్నాటకమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో ప్రవేశించి పీలేరులో జరిగిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరాచకాలకు అడ్డాగా మారిందని, గుండాగిరి, దౌర్జన్యాలతో కాలం గడుపుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నికలు సమీపిస్తున్న విషయాన్ని గ్రహించి పారిశ్రామిక వేత్తల కాళ్లు పట్టుకుని ఇండస్ట్రీయల్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి సభ ఏర్పాటుచేయడం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆక్రమించుకున్న భూములు రేట్లు పెంచుకోవడానికే అదేవిధంగా సొంత కంపెనీలు అభివద్ధి చేసుకోవడానికి ఎత్తుగడ వేసి పారిశ్రామిక వేత్తల సభను నిర్వహించడం చూస్తే రాష్ట్ర ప్రజలను ఎంతమోసం చేస్తున్నారో గ్రహించవచ్చునని లోకేష్ అలన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రంలో బడా కంపెనీలు ప్రారంభిస్తే వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉన్న కంపెనీలను తరిమివేయడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పిస్తున్న గల్లా కంపెనీలను సైతం అనేక ఇబ్బందులకు గురిచేసి రాష్ట్రం నుంచి తరిమివేయడం కూడా ఆయన చేస్తున్న అరాచకాలకు చిరునామా అని ఆయన అన్నారు.

టిడిపి పరిపాలనలో విదేశాల నుంచి వివిధ రకాల పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రాష్ట్రంలో ఇండస్ట్రీల్ కంపెనీలను ప్రారంభించిన ఘనత గత టిడిపిదే అనిఆయన గుర్తుచేశారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయఢంకా మోగించడం ఖాయం అని తిరిగి రాష్ట్రంలో పేద ప్రజలకు కూడు, గుడ్డతో పాటు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ≫2

మోడీ వల్లే విద్యాసంస్కరణలు

వినూత్న మార్పులు తెచ్చిన ఘనత ప్రధానిదే

రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరగడంలేదు

-కేంద్రమంత్రి లోకనాథన్ మురుగన్

మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతున్న దృశ్యం

నెల్లూరు మార్చి 5, ప్రభాతవార్త: ఏ దేశంలోని విధంగా మన దేశంలో విద్యారంగంలో వినూత్నంగా, పెనుమార్పులను తీసుకొచ్చిన ఘనత ఒక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీకే దక్కుతుందని కేంద్ర పశుసంవర్ధక, మత్స్య, సమాచార ప్రసార శాఖామాత్యులు లోకనాథన్ మురుగన్ కొనియాడారు. ఆదివారం రూరల్ నియోజకవర్గం గాంధీనగర్ రోడ్డులో ఉన్న బిజెపి నాయకుడు, ఎమ్మెల్సీ వాకాటి.నారాయణరెడ్డి నివాసానికి లోకనాథన్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ బలపరచిన అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. నూతన విద్యా విధానంలో మాతృ భాషకు అధిక ప్రాధాన్యం ప్రధాని ఇచ్చారని లోకనాథన్ వెల్లడించారు. అలాగే వైద్య రంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి ఏ పార్టీ చేయని విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు 10లక్షల పైచిలుకు ఉద్యోగాలను నిరుద్యోగులకు అందించి మాట మీద నిలబడిన వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్రమోడీకే సాధ్యమైందన్నారు. మోడీ పాలన ప్రజారంజకంగా సాగుతోందన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 15 అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలను మోడీ నెలకొల్పారన్నారు. 2014 వరకు ఏడు ఎయిమ్స్ సంస్థలు మాత్రమే ఉండేవని మంత్రి గుర్తుచేశారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 219 వైద్య కళాశాలలు దేశంలో ఏర్పడ్డాయన్నారు. అదే విధంగా గతంలో 16 ఐఐటిలు ఉండగా కొత్తగా ఏడు ఐఐటిలను కేంద్రం నెలకొల్పిందన్నారు. ఐఐఎంలలలో కూడా ఏడు సంస్థలను ఏర్పాటు చేసిందని మురుగన్ తెలిపారు. అలాగే క్రీడలను ప్రోత్సాహించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్నవారిని గుర్తించి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి ఎదిగేలా చూస్తున్నామన్నారు. ప్రతి నెల రోజ్‌గారి మేళాను నిర్వహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం కడు శోచనీయమన్నారు. దానివలనే త్రిపుర, నాగాలాండ్‌లలో బిజెపి మొన్న జరిగిన ఎన్నికల్లో విజయఢంకా మోగించిందన్నారు. ఆంధ్రాకి మోడీ మత్స్య, పశుసంవర్ధక శాఖ రంగాల అభివృద్ధి కోసం అన్ని రకాలుగా సహకరిస్తూ, అనేక నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమ, విద్యారంగానికి సంబంధించి అనేక సంస్కరణలను ఏనలేనికృషి చేస్తూ, అనేకమార్పులను తీసుకురావడం ≫2

మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సిద్ధం

నల్లమలగుండా కాలిబాటన వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

ఉగాది మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి5 ,ప్రభాతవార్త: శ్రీశైలం మల్లన్న చెంత కన్నడిగుల సంబరాలకు సన్నద్ధం అవుతున్నట్లు శ్రీశైల దేవస్థానం ఇఒ ఎస్.లవన్న తెలిపారు.ఈక్రమంలోనే ఈ నెల 19 నుండి 23వ తేదివరకు జరిగే ఉగాది మహోత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్రల నుండి తరలివచ్చే భక్తులకు అనువైన సౌకర్యాలను ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ నేపధ్యంలోనే నల్లమల గుండా కాలిబాటన వచ్చే భక్తులకు వెంకటపురం, నాగలూటి, దామేర్లకుంట,పెద్ద చెరువు, మఠంబావి, బీమునికొలను, కైలాసద్వారం, దారివెంట చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం,దాతలచే అన్నప్రసాద వితరణ, ఉచిత వైద్యశిబిరాలు, భక్తులకు అనువైన మంచి దర్శన ఏర్పాట్లు, తదితర ఏర్పాట్లను చేసేందుకు గాను ఇప్పటికే తమ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.ఉత్సవాలలో స్వామి, అమ్మవార్లకుజరిగే ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోపం ≫2

రాష్ట్రపతి ముర్ము ఆహ్వానంతో ఆదివారం 'అమృత్ ఉద్యాన్'ను సందర్శించిన ఢిల్లీ హైకోర్టు సిజె, జడ్జిలు

'ఇప్పటం'లో పర్యటించిన నాదెండ్ల

≫ పెట్టడం దుర్మార్గమని అన్నారు. జనసేన సభకు పొలాలు ఇచ్చారని కక్ష కడతారా అని ప్రశ్నించారు. మాకు సహకరించిన ప్రజలకు మేము అండగా ఉంటామని అన్నారు. మరోసారి అధికారులు ఇక్కడ హడావిడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. మచిలీపట్నం సభకు ఆటంకాలు కలిగించేందుకు ఇక్కడ ఇబ్బంది పెడతారా అని మాపార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి జగన్‌కు పిచ్చెక్కిందని అన్నారు. రోజు కూలీ చేసుకునే వారిపై ప్రతాపం చూపించడం మంచి పద్ధతి కాదన్నారు. 151మంది ఎమ్మెల్యేలను ఇచ్చింది ఈలాంటి దాడి చేయమనా ఇంకా 175ఎమ్మెల్యేలను మీకిస్తే ప్రజలను బతకనిస్తారా అని ఎద్దేవ చేశారు. దమ్ముంటే అంటున్నారుగా...వైఎస్సార్సీ నాయకులు ఇక్కడికి రండి...వీళ్లని చూడండి అధికారులకు కూడా తప్పు చేస్తున్నామని అర్థం అయ్యింది. మా అధినేత బాధ్యతగా ఇక్కడకు వచ్చారు. ధ్వంశాలు, విధ్వంశాలు చేయడమే జగన్ పాలన అని విమర్శించారు. పేదల కన్నీటిని చూసేందుకు జగన్ పాలన చేస్తున్నారని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సైకో సియం వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. పర్యటనలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయకులు పోతిన మహేష్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, రావిరమ, బడే కోమలి, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, చవ్వాకుల కోటేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

హిప్నాటిజంలో కెసిఆర్ దిట్ట: పొంగులేటి

తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రభాతవార్త: అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టడంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మించిన మాంత్రికుడు మరొకరు లేరని ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్, బిజెపిలను కాదని ప్రజలు రెండుసార్లు బీఆర్ఎస్‌కు పట్టం కడితే బంగారు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని ఆయన ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సమీపంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ప్రజల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రం సుమారు రూ. 5లక్షల కోట్లు అప్పుల్లో కూరుకుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మనిషిపై రూ.1,35,000 అప్పు ఉందన్నారు. స్వరాష్ట్రం సాధించుకున్న సమయంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం ఇప్పుడు అప్పులలో ఉందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో భారీ ప్రాజెక్టుగా చెప్పుకుంటున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లతో పాలేరు ప్రజలు కాళ్ళు ఎప్పుడు కడుగుతారో చెప్పాలని అధికార పార్టీ నేతలను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభల్లోనూ అసెంబ్లీ సాక్షిగా చేసిన వాగ్దానాలు అమలు కాలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను నమ్మి టీఆర్ఎస్‌లో చేరానని, ఆ తర్వాత చెప్పిన మాటలు విని తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే దానికి సమాధానం చెబుతారని తెలిపారు.

'దిశ' అమలు

≫ అంశంగా ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్రం నుంచి అనుమతి రావాల్సి వుందన్నారు. అయితే రాష్ట్రంలో దిశ పరిధిలో మహిళలకు రక్షణను కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. దీనికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటుగా నాలుగు అవార్డులు లభించాయన్నారు. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే యువతులు, మహిళలు ఆపదలో ఉన్నామని భావించినప్పుడు దీని ద్వారా పోలీసులతో పాటుగా ఐదుగురు కుటుంబ సభ్యులు, స్నేహితులకు సమాచారం ఇచ్చే వెసులుబాటు కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రయాణ సమయాల్లో రక్షణ మార్గనిర్దేశనం కోసం "ట్రాక్ మై ట్రావెల్" ఆప్షన్ ఏర్పాటు యాప్‌లో ఉందన్నారు. తాము చేరాల్సిన గమ్యస్థానాన్ని అందులో నమోదు చేస్తే అనుక్షణం ట్రాకింగ్ జరుగుతుందన్నారు. ప్రయాణిస్తున్న వాహనం దారి తప్పితే వెంటనే ఆ సమాచారాన్ని దిశ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, వారి బంధుమిత్రులకు చేరవేసి రక్షణ కల్పించే అవకాశం ఉందన్నారు, దిశ యాప్‌తో డయల్100, డయల్ 112 నంబర్లతో పాటుగా పోలీసు ఉన్నతాధికారుల, సమీపంలోని పోలీసు స్టేషన్లు, ఆసుపత్రులు, మెటర్నిటీ(ప్రసూతి కేంద్రాలు) సెంటర్లు, అత్యవసర వైద్యసేవలను అందించే ట్రామా కేర్ సెంటర్లు, బ్లడ్‌బ్యాంకులు, మందుల దుకాణాల వివరాలను సైతం తెలుసుకునేందుకు ప్రత్యేక ఆప్షన్లు అందుబాటులో ఉంటాయన్నారు. పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోలు సెంటరు పరిధిలో పుషబటన్ ఆప్షన్ ఉంటుందన్నారు. ఈ ఆప్షన్ దా ్వరా పోలీసులు యాప్ వినియోగదారులకు ఏకకాలంలో సూచనలు, సలహాలు అందించి, వారిని జరుగబోయే ప్రమాదాల గురించి అప్రమత్తం చేసే ఏర్పాటు ఉంటుందన్నారు. దిశ యాప్ పరిధిలో ఉన్న ప్రతి సదుపాయాన్ని ప్రయోజనాన్ని గ్రామవాలంటరీలు, గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పోలీసు మిత్రలు విస్తృతంగా ఇంటింటికి తిరిగి అవగాహనే కలిగించాలన్నారు. ప్రకాశం బ్యారెజీ వద్ద జరిగిన సంఘటన గమనించినప్పుడు ఎంతగానో బాధకలిగిందన్నారు. ఒక అమ్మాయి ఏ టైంలోనైనా బయటకు వెళ్ళినప్పుడు అనుకోకుండా ఏదైనా సంభవించివచ్చునన్నారు. జనసంచోహం లేనప్పుడు వాళ్ళ పరిస్థితి ఏమిటనేదానికి నిదర్శనం తాడేపల్లి సంఘటన అన్నారు. విజయవాడ, గుంటూరులో యువతులను ప్రేమ పేరిట కామోనా ్మదులు దాడి చేసిన ఘటనల్లో నిందితులను వెంటనే అదపులో తీసుకుని, క్రిమినల్ చర్యలు తీసుకున్నా మన్నారు. ఇటువంటి నేరాలు మనం ఏలా ఆపగలమనే ఆలోచన నుంచి దిశ యాప్‌ను అభివృద్ధి చేసా మన్నారు. అలా అభివృద్ధి చేసిన ఈ దిశాయాప్‌ను ఎంత ఎక్కువమంది అక్కచెల్లెమ్ములతో డౌన్లోడ చేయించగలిగితే అంత ఎకు ్కవగా అక్క చెల్లెమ్మలకు సహాయం చేయగలుగుతామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో స్మార్ట్ ఫోన్ వాడుతున్న ప్రతి అక్క, చెల్లెమ్మ వాళ్ళందరి పోన్లో దిశయాప్ డౌన్‌లోడ్ కావాలనా ్నరు.. మన ప్రభుత ్వంలో ప్రతి అడుగు కుడా అక్కచెల్లెమ్మలకు మేలు చేసే విషయంలో ఎక్కడా కుడా వెనకడుగు వేసే ప్రసక్తి ఉండకూడదని సీఎం జగన్ స్పష్టీకరించారు. 900 మొబైల్ పెట్రోలింగ్ ద్విచక్ర మోటారు వాహనాల ఇటీవల అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఈ వారంలో మరిన్ని వాహనాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టే దిశలో మరింత నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అట్టడుగు వర్గాల్లో తమ ప్రభుత్వం అత్యంత విశ్వసనీయతను కలిగిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో హోంమంత్రి ఒక దళితురాలన్నారు. తన చెల్లెలన్నారు., అట్టడుగు వర్గాల్లో విశ్వాసం కలిగించేందుకు తాను ఈ విషయాన్ని చెప్పాల్సి వుందన్నారు. అట్టడుగు వర్గాల్లో కుడా తమకు పోలీసులు దగ్గరకు వెళ్ళితే న్యాయం కలుగుతుందనే విషయాన్ని తెలియచేయడానికి ఈ ప్రస్తావనన్నారు. పోలీసులు దగ్గరకు వెళ్లడానికి భయపడాల్సిన అవసరం లేదు, పోలీసులు మనకు మేలు చేసే ఆప్తులు అనే సందేశం పోవడానికి ఈ విషయం ఉపయోగపడుతుందన్నారు. ఈయాప్‌ను అభివృద్ధి చేసే విషయంలో సుచరితమ్మ కుడా కీలక పాత్రను వహించారన్నారు. దిశకు సంబంధించిన ఇద్దరు మహిళా అధికారులు నియమించామన్నారు. పోలీసు నుంచి ఐపీఎస్ అధికారి దీపికా పాటిల్, మహిళా సంక్షేమం నుంచి ఐఎఎస్ అధికారి కృతికా శుక్లా వీరిద్దరిని నియమించామన్నారు. ప్రత్యేకంగా దిశకు సంబంధించిన కార్యక్రమాల పైనే వీరు పనిచేస్తున్నారన్నారు. అక్కచెల్లెమ్మలకు భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యతనిచ్చే విషయంలో ఎక్కడాకుడా జాప్యం లేకుండా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో జిల్లాకొకటి తక్కువగా కాకుండా 18 దిశా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు. వీటిలో పోలీసు ఉద్యోగులందరు మహిళలేనన్నారు. ఎవరికైనా సైబర్ క్రైమ్‌గాని, ఎటువంటి సమస్యఉన్నా అక్కడికివెళితే సిబ్బంది అంతా మహిళలుకాబట్టి మనస్ఫూర్తిగా ఫిర్యాదిదారులతో మాట్లాడుతూ వారి సమస్యలు వింటారన్నారు. ఫిర్యాదును స్వీకరిస్తారన్నారు. దిశ కేసులను ప్రత్యేకంగా చూడ్డానికి ప్రతి జిల్లాలోను మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించామన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వ కట్టుబడి వుందని స్పష్టంచేసారు.

ప్రెస్ అకాడమీ నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మంత్రి అంబటి

నిజాన్ని ఎంతో కాలం తొక్కిపెట్టలేం

నిజం నత్తలా నడుస్తుంది, అబద్ధం మెరుపువేగంతో పరుగులుదీస్తుంది: మంత్రి అంబటి రాంబాబు

విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్తప్రతినిధి: నిజం నత్తలా నడిస్తే అబద్ధం మెరుపు వేగంతో పరుగులుదీస్తుందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మీడియా రాసే, చెప్పే కథనాలు నిజానికి నిలువుటద్దంగా ఉండాలన్నారు. వాస్తవాలకు ప్రాధన్యత నిచ్చినప్పుడు పాత్రికేయం ప్రజాహితమవుతుందన్నారు. సామాజిక మాధ్యమాలు మంచి సాధనాలైనప్పటికి సత్యశీలతను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉంటాయన్నారు. సత్యశోధన జర్నలిజానికి మూలమన్నారు. ప్రతికూలతతో ఆలోచించే కన్నా సానుకూలతతో వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాస్వామిక విలువలు పెంచే దిశలో జర్నలిస్టులుండాలన్నారు. జర్నలిజం మౌలిక సూత్రాలు-ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మీడియా అంశంపై ఆదివారం ఆర్టీసీ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నేడు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయడంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలు ప్రధాన పాత్ర వహిస్తున్నాయని కొనియాడారు. కొన్ని పత్రికలు నిజాన్ని తొక్కి పెట్టి వక్రీకరణతో వార్తలు రాస్తున్నాయన్నారు. అబద్ధం ఎంతో కాలం ఆగదని, నిజం తెలిసినప్పుడు ఆ పత్రికలు విలువలు కొల్పొతాయన్నారు. ఇటీవల కొన్ని సంఘటనల్లో వాటి నిజస్వరూపం బయట పడిందన్నారు. నిష్పక్షపాత జర్నలిజానికి ఎప్పటికి ఆదరణ ఉంటుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సైనికుడి చేతిలో గన్ను లాంటిది విలేకరి చేతిలో పెన్ను అన్నారు. విలేకరుల రాసిన పుస్తకాలను గ్రంథాలయాల కొసం కొనుగోలు చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ సమితి అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు తెలిపారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి, విజయబాబు, ఎంఎల్‌ఏ మల్లాది విష్ణు, ఎన్నార్జీఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కన్నడిగుల సంబరాలకు సిద్ధం

≫ లేకుండా పరిపూర్ణంగా జరగాలని పూజాదికాలన్ని నిర్దేశించిబడిన సమాయానికంతా ప్రారంభిచడం జరుగుతుందని వివరించారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాన్ని అందజేసే విధంగా సిబ్బంది పనిచేయడం జరుగుతుందని చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లు చేసినట్లుగానే భక్తులు సేవ తీరేందుకు ఉగాది మహోత్సవాలలో కూడా పలు చోట్ల చలువ పందిళ్లును ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు. భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని అందుకు అనుగుణంగా నీటిసరఫరాకు అవసరమైన చర్యలను ప్రణాళికను రూపొందించి సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం, మరియు కైలాసద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు కూడా ట్యాంకర్ల ద్వార మంచినీటి అందించడం జరుగుతుందని అదే విధంగా క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. భక్తులకు సేవలందించేందుకు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛందసేవకుల సహకారాన్ని తీసుకొవడం జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీశైలక్షేత్ర పరిదిలో పలుచోట్ల భక్తులకు అన్నదానం చేసే దాతలకు దేవస్థానం నుండి అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు. భక్తుల రద్దిని దృష్టిలో ఉంచుకోని శ్రీశైలమంతటా పలు ఆరుబయలు ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాట్లు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో తాత్కలిక లైటింగును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. లక్షాలాది సంఖ్యాలో భక్తులు వస్తున్నకారణంగా అవసరానికి సరిపడ మేరకు దేవస్థానం వైద్యశాలలో అవసరమైన మేరకు ఔషదాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఆ దిశలో చర్యలు తీసుకొవడం జరుగుతుందని పేర్కన్నారు. భక్తులకు సమాచారాన్ని తెలియజేసేందుకు అవసరమైన అన్నిచోట్ల కూడా కన్నడబాషలో విస్తృతంగా సూచికబోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఉత్సవాలలో భక్తులను అలరింపజేసేందుకు కన్నడ భక్తి సంగీతవిభావరి, కన్నడ ప్రవచనాలు, భక్తినాటకాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థమై నందిసర్కిల్, కల్యాణకట్ట, పాతళగంగ మెట్లమార్గం, సాక్షిగణపతి, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, యజ్ఞవాటిక, దేవస్థానం వైద్యశాల మొదలైన చోట్ల తాత్కలిక సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఉత్సవాలలో భద్రత పరమైన అంశాలపై కర్ణాటక ప్రభుత్వం సకారంతో పోలిస్ బలగాలను ఎక్కువ మంది విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించేందుకు సహకారం కొరడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా నంధ్యాల జిల్లా యంత్రాంగం, స్థానిక యంత్రాగం సహకారం, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విదాలుగా సహకారం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు. ఉగాది మహోత్సవాలకు తరలివచ్చే భక్తులందరు శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రులవుతూ దేవస్థానంకు సహకరించాలని చెప్పారు.

ఈశాన్య రాష్ట్రాలను మోడీ అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు: బిజెపి ఎంపి డా. లక్ష్మణ్

హైదరాబాద్, మార్చి 5 ప్రభాతవార్త: దేశంలో ఈశాన్య రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్రమోడి అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం చిన్నచూపు చూసిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా అస్సాం రాజధాని గుహవటిలో బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల నుంచి తీవ్రవాదాన్ని తొలగించి, వెనుకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధిని కొత్త పరుగులను పెట్టిస్తున్నారన్నారు. అందుకే త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలినంత కాలం మాఫియా, గుండాయిజం రాజ్యమేలితే హిమంత బిశ్వశర్మ వచ్చిన తరువాత దేశభక్తి, అభివృద్ధి కనిపిస్తుందన్నారు.

మోడీ వల్లే విద్యాసంస్కరణలు

≫ జరిగిందన్నారు. నేడు దేశంలో ప్రతి పేద విద్యార్థి చదువుకుంటున్నాడంటే అది మోదీ తీసుకొచ్చిన మోదీ తీసుకొచ్చిన మార్పుతోనేనన్నారు. జగన్ పాదయాత్రలో నిరుద్యోగులకు ప్రతి ఏడాది ఉద్యోగాలను ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పాడన్నారు. జాబ్ క్యాలెండరని విడుదల చేస్తానని చెప్పి భారీఎత్తున ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చాడన్నారు. జగన్ రాష్ట్రంలోని నిరుద్యోగులను నిలువునా ముంచేసి జాబ్ క్యాలెండర్‌ని అడ్రస్సు లేకుండా చేశాడని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది కేంద్రం జాబ్ క్యాలెండర్‌ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ద్వారా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. అంతేకాక పదవీ విరమణ వయస్సును చంద్రబాబునాయుడు 60 ఏళ్లకు పెంచితే జగన్ 62కు పెంచి యువతకి అన్యాయం చేశాడని విమర్శించారు. గత 9సంవత్సరాల్లో దేశం అన్ని రంగాల్లోత ముందుకు సాగుతోందనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదన్నారు. తెలుగురాష్ట్రాల్లో అభివృద్ధి తిరోగమనంలో ఉందని, ఈ ముఖ్యమంత్రులు మాటల్లో తప్ప చేతల్లో చేసింది శూన్యమని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సన్నారెడ్డి.దయాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి. అధికార ప్రతినిధి కర్నాటి. ఆంజనేయరెడ్డి, గుండ్లపల్లి. భరత్‌కుమార్‌యాదవ్, కందుకూరు. సత్యనారాయణ, కాకు.విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి. మండ్ల.ఈశ్వరయ్య, గడ్డం.విజయకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, యర్రబోలు. రాజేష్, కుడుముల.సుధాకర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, యశ్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్నాటకమే

≫ గతంలో ప్రభుత్వం ఇండస్ట్రీల్‌ను ఏర్పాటుచేసేందుకు వేల ఎకరాల కొనుగోలు చేసిన భూములలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పీలేరు నియోజకవర్గంలో కంపెనీలను ఏర్పాటుచేసి నియోజకవర్గ నిరుద్యోగ సమస్యను పూర్తిగా తీరుస్తామని కిషోర్‌కుమార్‌రెడ్డితో కలిసి పీలేరు నియోజకవర్గంలో పూర్వవైభవం కల్పిస్తామని అన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/03/23

DAY - SINGAM SERIES Dr No:176	DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 859493	1st Prize Rs.100000/- 325486
2nd Prize Rs.7000/- 24729	2nd Prize Rs.7000/- 38111
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
22422 22795 35712 48081 48337	01706 08565 22375 41523 56648
54791 55204 62437 70184 92522	64842 76438 79922 94630 96181
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
2765 3742 4326 4701 5914 6216 8552	0625 1130 2714 3197 3221 4196 4987
9115 9503 9702	5452 5581 7362
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0008 0803 3603 3908 4533 4897 6460	1383 3703 5245 6255 7244 7699 7857
8139 8779 9464	8618 9699 9979
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0002 1365 3347 4464 5987 7377 9172	0040 1390 2585 3827 5552 7645 9103
0194 1617 3376 4565 5989 7437 9180	0111 1414 2752 4177 5630 7681 9244
0253 1721 3380 4622 6285 7526 9258	0158 1501 2904 4181 6056 7739 9339
0400 1781 3412 4711 6363 7543 9297	0236 1521 2948 4353 6500 7743 9476
0421 2082 3636 4747 6373 7738 9325	0294 1589 3044 4381 6522 7762 9581
0463 2308 3642 4752 6429 8074 9539	0345 1694 3045 4515 6582 7863 9814
0472 2310 3757 4810 6433 8277 9613	0481 1707 3139 4619 6619 7995 9816
0600 2358 3780 4850 6687 8370 9813	0530 1864 3146 4625 6646 8132 9924
0611 2425 3787 5224 6713 8432 9933	0565 1922 3158 4872 6833 8144 9947
0680 2488 3833 5231 7103 8536 9941	0581 1986 3165 4879 6841 8188 9975
0709 2649 3861 5305 7119 8605	0593 2016 3167 4898 6934 8422
1003 2764 3885 5565 7142 8862	0894 2169 3356 5016 7010 8541
1094 3133 4029 5628 7297 9056	1037 2268 3416 5041 7160 8950
1120 3175 4119 5886 7299 9084	1070 2401 3581 5331 7178 9034
1231 3177 4362 5890 7362 9090	1140 2525 3684 5353 7318 9085

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/03/23

DAY - ROSA SERIES Dr No:176	DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 994539	1st Prize Rs.100000/- 762954
2nd Prize Rs.7000/- 10451	2nd Prize Rs.7000/- 41897
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
01683 24387 25303 27855 28085	06297 06347 21073 37164 63400
36471 52082 53499 57834 99059	78073 80077 80972 88943 90258
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0899 0995 2123 3998 5508 7115 7563	0768 1289 1907 2675 4338 7049 7710
7770 7974 9902	8773 9079 9501
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2002 3115 3152 3873 4039 4867 6749	0949 2841 3647 4195 4329 5754 6185
8804 9296 9514	7026 8957 9483
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0144 1161 2594 4235 6096 7783 9065	0118 1841 3415 4268 5924 7046 9154
0216 1217 2693 4431 6119 7838 9162	0147 1859 3451 4539 6072 7283 9179
0406 1282 2711 4521 6271 8024 9200	0177 2140 3558 4555 6150 7351 9346
0495 1349 2742 4609 6378 8125 9387	0282 2279 3559 4706 6178 7378 9347
0510 1493 2841 4647 6582 8238 9415	0494 2383 3576 4766 6228 7706 9477
0544 1501 2975 4768 6614 8271 9444	0510 2729 3692 4880 6318 7963 9485
0618 1548 3166 4784 6672 8279 9530	0698 2731 3758 4923 6325 8251 9518
0680 1639 3190 4935 6713 8459 9856	0785 2932 3895 5066 6406 8309 9522
0746 1671 3225 4995 6780 8571 9917	0810 3107 3897 5124 6487 8533 9662
0759 1679 3485 5472 6812 8601 9960	0951 3131 3976 5168 6659 8760 9761
0800 1829 3643 5713 7247 8630	1025 3196 3987 5200 6676 8815
0817 1991 3671 5810 7373 8645	1082 3204 4042 5302 6705 8831
0838 2065 3723 5814 7424 8664	1404 3332 4153 5739 6864 8833
1011 2279 3773 5948 7758 8703	1430 3363 4163 5743 7010 8879
1129 2315 4176 5984 7766 9050	1833 3380 4258 5749 7018 9040

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - THANGAM SERIES Dr No:176	DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.100000/- 162125	1st Prize Rs.50000/- 328247
2nd Prize Rs.7000/- 82649	2nd Prize Rs.7000/- 37128
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
06657 07607 35644 53357 55256	31903 35124 41105 64325 64581
56103 71869 90769 91944 94359	71002 71695 77820 91305 98422
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
3070 3383 4181 4192 4547 4751 6873	0054 0469 1705 3744 5465 5581 6444
7060 7182 9087	7129 8006 8629
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0152 0520 0894 2406 2696 3256 3465	0419 0914 2238 4981 5438 6682 7319
5765 7577 8233	7571 9045 9407
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0027 1109 2869 4297 5795 7421 8889	0124 1709 3071 4232 5957 7374 9077
0057 1260 3001 4317 5801 7535 8960	0509 1773 3116 4271 5985 7514 9273
0067 1384 3066 4557 5949 7551 8971	0531 2060 3130 4287 6077 7597 9495
0376 1637 3114 4600 6028 7642 8988	0534 2206 3136 4444 6128 7668 9557
0398 1800 3135 4650 6077 7676 9049	0577 2405 3263 4564 6233 7860 9606
0427 1812 3257 4670 6126 7721 9364	0605 2451 3316 5264 6284 7909 9749
0459 2088 3525 4922 6260 8047 9466	0684 2469 3449 5408 6400 8222 9779
0595 2168 3577 5065 6424 8125 9738	0746 2492 3564 5446 6477 8266 9792
0705 2349 3645 5070 6588 8325 9828	0760 2554 3675 5490 6526 8270 9804
0755 2360 3646 5076 6751 8328 9868	0860 2707 3698 5607 6624 8293 9894
0798 2475 3714 5232 6903 8360	0931 2743 3716 5659 6912 8675
0805 2532 3883 5249 7147 8508	1030 2759 3968 5662 6931 8792
0855 2620 4056 5646 7183 8587	1043 2794 4023 5742 6991 8895
0891 2798 4109 5673 7215 8686	1176 2992 4035 5882 7106 8918
1085 2829 4254 5783 7298 8837	1445 3052 4163 5950 7143 9058

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176	DAY - MANI SERIES Dr No:35
1st

టిడిపి నేత రాజా కన్నుమూత

ప్రభుత్వ వేధింపులే రాజా మృతికి కారణం: చంద్రబాబు నాయుడు

వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పిస్తున్న జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు

ప్రత్తిపాడు, మార్చి5 ,ప్రభాతవార్త: జనహృదయనేత ప్రత్తిపాడు నియెజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వరుపుల రాజామృతిని నియెజకవర్గ టిడిపి శ్రేనులు జీర్ణించుకోలేకపొతున్నారు. చక్కని చిరుహసంతొ ప్రతిఒక్కరిని పేరుపేరునపలకరించే నేత, ఇకలేరు అని తెలిసి నియజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లా వ్యాప్తంగా గల రాజా అభిమానులు, టిడిపి కార్యకర్తలు భారీగా ప్రత్తిపాడు తరలివచ్చారు. సాలూరు, బోబ్బిలి నియెజకవర్గాలలో ఉత్తారాంధ్రా ఏమ్మేల్సే ఎన్నికల పరిశీలకుడిగా నియమించడంతొ గత నాలుగురోజులుగా అయ నియెజకవర్గ ఇంచార్జులతొ కలిసిప్రచారంలో జోరుగా పాల్గొన్నారు. శనివారం ప్రత్తిపాడు చేరుకొని కుటుంబీకులు కార్యకర్తలతొ ముచ్చటించారు. అనంతరం గుండెల్లొ అస్వస్తతగా ఉండటంతొ హుటా హుటినా కాకినాడ సూర్యగ్లొబుల్‌కు తరలించారు. కొన్ని వైద్యపరిక్షల అనంతరం అపోలొ అసుపత్రికి తరలించారు.

అపోలో వద్ద కారుదిగగానే కుప్ప కూలారని రాజావెంట ఉన్నవారు తెలిపారు. అపోలో వైద్యబృందం స్పందించి గంటకు పైగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మృతిచెందినట్లు వైద్యులు నిర్దారించిన తరువాత మృతదేహాన్ని ప్రత్తిపాడులో కార్యకర్తల సందర్శనార్దం ఉంచారు.

శోకసంద్రంలొ ప్రత్తిపాడు టిడిపి కార్యకర్తలు

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

అశేషంగా తరలివచ్చిన కార్యకర్తలతొ రాజా స్వగృహం ప్రాంతం నిండిపోయింది. విషయ ం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయడు ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకోని అక్కడనుండి రోడ్డుమార్గంలొ ప్రత్తిపాడు వచ్చారు. వరుపులరాజా మృతదేహంపై పార్టీ జెండాకప్పి ఘన నివాళర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగడసంతాపం వ్యక్తంచేసారు, మృతి వివరాలు రాజా తాత మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావుని అడిగి తెలుసుకున్నారు. ఏ విషయంలొ నైనా అండగా ఉంటానని రాజా భార్య సత్యప్రభ, కుమార్తె మాధురి, కుమారుడు తర్షిత్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ సంద ర్భంగా చంద్రబాబునాయడు మాట్లాడుతు పార్టీ అదేశించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేవాడని, ప్రతికార్యక్రమంలొను చురుగ్గా పాల్గొనే జనహృదయనేత రాజా మృతి పార్టికి తీరని లొటున్నారు, ప్రభుత్వ వేదింపులే రాజా మృతికి కారణంఅని, అక్రమకేసులతొ రాజా ఎంతొ ఒత్తిడికి లొనయ్యరని, అక్రమంగా 12 కేసులు పెట్టారని, టిడిపి నేతలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తొందని చంద్రబాబు అరొపిం చారు. అయన వెంట రాష్ట్రపార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయడుజిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, పెద్దాపురం శాసనసభ్యుడు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రు యనమల కృష్ణుడు, వర్మ,జిల్లా టిడిపి నాయకులు పర్వత సురేష్ పొల్నాటి శేషగిరి టిఎన్‌టియసి ఉపాధ్యక్షులు వెన్నాశివ,నియెజకవర్గయవత అధ్యక్షుడు కీర్తి సుభాష్, మండలపార్టీ అధ్యక్షుడు అమరాది సత్యన్నారాయణ,బద్దిరామారావు తదితరులు ఉన్నారు.

నివాళులర్పించిన అధికారపార్టీ నేతలు

ప్రత్తిపాడు నియెజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల రాజా మరణవార్త తెలుసుకున్న జిల్లా వైఎస్సార్సీ నాయకలు తీవ్ర సంతాపం వ్యక్తంచేసారు. రోడ్డు భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా ప్రత్తిపాడు చేరుకోని వరుపులరాజా మృతిదేహం వద్ద నివాళర్పించారు. అదేవిదంగా జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షులు కాకినాడరూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, పర్వత పూర్ణచంద్రప్రసాద్, పెండెం దొరబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకినాడ ఎంపి వంగాగీత తదితరులు రాజా మృతదేహానికి పూల మాలలు వేసి నివాళర్పించారు.

పెదశంకర్లపూడిలొ అంత్యక్రీయలు:

వరుపులరాజా పార్థవదేహాన్ని ప్రత్యేకవాహనంపై ఉంచి వందలాది వాహనాల ర్యాలీగా పె ప్రత్తిపాడు,రాచపల్లి,ఒమ్మింగి,ఉత్తరకంచి,లంపకలొ వ,మిదుగా పెదశంకర్లపూడిలోగల రాజా వ్యవసాయక్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రల్లో అడుగడుగునా అయన పార్థవ దేహంపై పూలు జల్లి కన్నీటి పర్యంతమయ్యరు.

కనువిందుచేసిన మలయప్ప దర్శనం

శ్రీదేవిభూదేవిసమేతుడై తెప్పపై విహారం

తిరుమల,మార్చి 5ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వేంకటేశ్వరునికి సాయం సంధ్యవేళ జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో మూడవరోజు సాయంత్రం ఆదివారం రాత్రి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి సమేతుడై తెప్పపై వేంచేపుచేసి పుష్కరిణిలో విహరించారు. ఆదివారం సాయంత్రంవెంకన్న ఉత్సవమూర్తి మలయప్ప స్వామి ఉభయ దేవేరులతోకలసి ఆలయం వద్ద నుంచి మాడ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. భక్తులు ఏడుకొండలవాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలా విద్యుత్‌దీప కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

వెంకన్న ఆశీస్సులందుకున్న

జస్టిస్ విక్రమ్‌నాథ్

తిరుమల, మార్చి 5 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం వివిపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న జస్టిస్ కుటుంబానికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న న్యాయమూర్తి కుటుంబం తొలుత ధ్వజస్తంభానికి మొక్కరు. ఆనందనిలయం లోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహూకరించారు.

శ్రీవారి సేవలో ఎంపి కేశినేని

తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఎంపి కేశినేని నాని కుటుంబంతోకలసి వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

తిరుమల,మార్చి5ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతామంచి జరగాలని ప్రార్థించినట్లు వైఎస్సార్సీ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం వివిపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

కాణిపాకంలో ఘనంగా మహాపూర్ణాహుతి

కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త: సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమంను చివరి రోజు ఆదివారం మహాపూర్ణాహుతి కార్యక్రమంను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనమును విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఒ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, రుత్వికులు మూడు రోజుల పాటు జరుగనున్న లక్షమోదక లక్ష్మీగణపతి హవనము మహాయజ్ఞంను శుక్రవారం నుండి నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈమేరకు చివరి రోజు ఆదివారం యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమంను నిర్వహించారు. ఉదయం స్వామీజీలు స్వామివారిని దర్శించుకున్న అనంతరం యాగశాలకు చేరుకుని యాగశాలలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక హారతి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా రుత్వికులు, అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ గణపతిపూజ, మణ్టపారాధన, మూలమ్రత్ర జపము, మోదకహవనము, మహాపూర్ణాహుతి, మహా నివేదన, నీరాజనం కలశోద్వాసన పూజా కార్ యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వమించారు. యాగశాలలో స్వామీజీల ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం యాగశాలలోని ప్రధాన కలశాన్ని మంగళవాయిద్యాల నడుమ ప్రధాన ఆలయంలోకి తీసుకువెళ్ళి స్వామివారి మూలమూర్తికి అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. అలాగే అతిథిలకు మహదాశీర్వచనం, పూజలను దిగ్విజయంగా నిర్వహించిన పండితులు, అర్చ కులు, రుత్వికులకు ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులకు స్వామీజీలు లక్ష మోదక లక్ష్మీగణపతి హవనము విశిష్టత గురించి వివరించి దివ్య ఆశీస్సులు అందజేశారు.

'దేవాంగులకు నామినేటెడ్ పోస్టు కేటాయించాలి'

విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఆ సమావేశములో రాష్ట్ర అధ్యక్షుడు దేవాంగ కర్ణ నాగరాజు మాట్లాడుతూ వస్త్ర రంగంలో ప్రధానమైన చేనేత కులంలో మొత్తం 19వర్గాల్లో ముఖ్యమైన ఎస్.టి.డి (సాలి, తొగట, దేవాంగ) కులములో శాలీలు, తొగటలకు నేటి ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులు ఇచ్చింది. మరి దేవాంగులకు ఎందుకు గుర్తించలేదు. పార్టీలలో సేవలందిస్తున్న మమ్మల్ని విస్మరించడం మీకు తగదు. తక్షణమే ఒకఎమ్మెల్యే నామినేటెడ్ పోస్టును దేవాంగులకు కేటాయించాలన్నారు. రాబోవు 2024 శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు మా దేవాంగు లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి, చీరాల, రాజ మండ్రి, పెద్దాపురం, పుట్టపర్తి మొదలగు నాలుగు నియోజకవర్గాల్లో మాకు అవకాశం కల్పించాల న్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హిందు పురం స్థానం దేవాంగులకే కేటాయించాలన్నారు. దేవాంగులకు ఉచిత పిజివిద్యతోపాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. చేనేత ప్రధానవృత్తి కావడం వలన చేనేతలకు నూలు కొనుగోలు దగ్గర నుండి వస్త్రం అమ్మకం వరకు పలుమార్లు దశల వారీగా జిఎస్టీ అమలు చేయడం వల్ల చేనేత నడ్డి విరుస్తున్నానన్నారు. చేనేత వస్త్రాలపై నేత ముడి సరుకులపై జిఎస్టీని ఎత్తి వేయాలన్నారు. అర్హత ఉన్న చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, ప్రభుత్వమే చర్యలు తీసుకొని సాంకేతిక కారణాలను సరిచేసుకొని అందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, కోశాధికారి ఉప్పు కనకరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, దేవాంగ కుల శ్రేయోభిలాషులు, ప్రతినిధులు రాష్ట్ర నలుమూలల నుండి హాజరయ్యారు.

అనధికారిక కౌంటర్లకు అడ్డులేదు

దేవస్థానం కౌంటర్లకు దిక్కులేదు

పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రు.8.5లక్షలతో నిర్మించిన రాహుకేతుదోషనివారణ పూజల సామగ్రిని ప్యాకింగ్ చేసే భవనం

ప్రారంభోత్సవాలకు నోచుకోని భవనాలు

శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం వ్యాపారసంస్థగా మారిపోతుంది. ఇక్కడ అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై వెలుస్తాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత కాలంగా ఆలయానికి సంబంధించిన స్థుపద మండపం ఆవరణ అంతా వ్యాపారసంస్థలకు దేవస్థానం అనుమతించటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ దేవాదాయశాఖ అనుమతి లేకుండా అనధికారికంగా కౌంటర్లు వెలుస్తున్నాయి. అయితే దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాల ప్రారంభోత్సవానికి సుమూహూర్తమే లేదన్నట్లు మారింది. ఈ గందరగోళ పరిస్థితి ఏమిటన్న చర్చచోటు చేసుకుంది.

దేవస్థానం భవనాల ప్రారంభోత్సవం ఎప్పుడు?

శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజల సామగ్రిని ప్యాక్ చేసే మండపం రాహుకేతుదోష నివారణ పూజలు రూ.750లు నిర్వహించే మండపం పక్కన ఉంది. అలాగే రాహుకేతుదోష నివారణ పూజాల టిక్కెట్లు (రూ.500లు, రూ.750ల)విక్రయించే కౌంటర్లు ఇక్కడే ఉన్నాయి. ఈ పూజా సామగ్రి స్టోర్స్‌కు పంపటానికి రూ.750ల పూజల మండపం ఎదురుగా ఉన్న క్యూలైన్లును దాటుకొని రావాల్సి ఉంది. దాంతో ఈ సమస్యలను గుర్తించిన దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ శాఖ మంచినిర్ణయం తీసుకున్నారు. పాతాళ వినాయక ఆలయం ఎదురుగా రూ.8.5లక్షలతో ఓ భవనం నిర్మించారు. అలాగే మరో రూ.2.7 లక్షలతో రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు విక్రయించే కౌంటర్లను ఏర్పాటు చేసారు. నిర్మాణాలు పూర్తిఅయి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. పాలకులు పట్టించుకోరు. అధికారులు స్పందించరు. సమస్యను గుర్తించిన అధికారుల స్పందన మంచిదే కానీ అమలు చేసిన నిర్ణయాన్ని అమలు చేయటంలో ఎందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావటం లేదు.

అనధికారిక కౌంటర్లు యుద్ధ ప్రాతిపదికపై:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇ టీవల కాలంలో అనధికారిక కౌంటర్ల ఏర్పాటు చకచకా సాగిపోతుంది. కానీ అధికారిక కార్యక్రమాలు అమలులో జాప్యం చోటు చేసుకుంటుంది. మహాశివరాత్రికి గతంలో ఎన్నో ప్రారంభోత్సవాలు ఏర్పాటు చేసేవారు. అయితే ఈ ఏడాది ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో ప్రారంభోత్సవాలు అమలు జరగలేదు. దాంతో పలు ప్రతిష్టాత్మక నిర్మాణాలకు పూజలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. స్థుపద మండపం, 2,3వ గేట్ల వద్ద దుకాణాలు ఇబ్బడిముబ్బడిగా ప్రారంభమౌతున్నాయి. కానీ దేవస్థానం లక్షలకు లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు మాత్రం ప్రారంభోత్సవాలకు నోచుకోవటం లేదు.

ఇఇ వివరణ:

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మించిన పాతాళ వినాయక ఆలయం ఎదురుగా ఉన్న కొత్త నిర్మాణాలకు సంబంధించి ఇఇ మురళీధర్‌రెడ్డిని వివరణ కోరగా నాలుగైదు రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తామని వివరణ ఇచ్చారు. మహాశివరాత్రికి ముందే ప్రారంభించాలని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెట్టుబడులన్నీ అంకెల గారడీనే

జనసేన నేత మనోహర్ నాదెండ్ల

విజయవాడ,మార్చి 5,ప్రభాతవార్తప్రతినిధి: విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్ అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ మనోహర్ నాదెండ్ల వ్యాఖ్యానించారు. ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలయింది. విశాఖ పెట్టుబడుల సదస్సు ఓ అంకెల గారడీ అన్నారు. అంతా అభూత కల్పనన్నారు. రాష్ట్రానికి రూ.13లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయంటూ అబద్దాలు చేబుతున్నారన్నారు. ఇప్పటికే ప్రారంభమైన కంపెనీలను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు కాగితాలపై చూపించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిన్న చేసిన 14 ప్రారంభోత్సవాల్లో 8 శ్రీసిటీలోనివేనన్నారు. కృష్ణపట్నం వద్ద స్టీల్ ప్లాంట్ కోసం గతంలోనే ఎంఒయు చేసుకుందన్నారు. ఇప్పుడు మరో దాన్ని మరోసారి చూపించారన్నారు. తిరుపతి, విశాఖలో ఓబరాయ్ సంస్థకు గతంలోనే భూములు కేటాయించగా, నిర్మాణాలు కుడా జరిగాయన్నారు. ఇప్పుడు విశాఖలో ఎంఒయూ చేసుకున్నారన్నారు. రూ.30వేల కోట్ల పెట్టుబడులు అంటూ ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేదని, సరైన నాయకత్వం కుడా లేదని, ఇలాంటి ప్రభుత్వంపై పెట్టుబడిదారుల్లో ఎలా నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రభుత్వం పెట్టుబడిదారుల సదస్సు పేరిట రెండు రోజుల్లో రూ.175 కోట్లు ప్రజాధనాన్ని తగలేసిందని విమర్శించారు. రాష్ట్ర ఐటీ మంత్రి కోడిగుడ్డును ఇంకా మర్చిపోలేక పోతున్నారని ఏద్దేవా చేసారు. వారి శాఖ విడుదల చేసిన ప్రకటనలు సీపుడ్ కోడిగుడ్లనుకుడా కలిపేసారని ఆరోపించారు. సీపుడ్ అంటే చేపలు రొయ్యలు అని తెలుసని, మరి కోడిగుడ్డు ఆ జాబితాలోకి ఎలా చేరిందని నాదెండ్ల ప్రశ్నించారు. దేశంలోనే సీపుడ్ ఎగుమతుల్లో రాష్ట్రం నెంబరు వన్ స్థానంలో ఉందని అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇటువంటి మంత్రులు శాఖల్ని ముందుకు తీసుకుని వెళ్తున్నారని ఏద్దేవా చేసారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతులు

వైజాగ్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడికి వినతిపత్రం ఇస్తున్న సచివాలయ ఉద్యోగులు

రాజమొమ్మంగి, మార్చి 5, ప్రభాతవార్త: సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం విశాఖపట్టణంలో జరిగిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డికి అల్లూరి జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రంలో సమస్యలు ఇలా ఉన్నాయి. సెల్ సిగ్నల్ సరిగాలేని కారణంగా బయోమెట్రిక్, ఫేసియల్ హాజరు మినహాయింపు, ఎన్నికల బియల్ఓల విధుల్లో మినహాయింపు, గ్రేడ్.5 పంచాయతీ కార్యదర్శికి డిడిఒ హోదా, స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ కల్పించడం, ఏరియల్, ఇంక్రిమెంట్లు, బదిలీలు కల్పన, సిగ్నల్ లేని సచివాలయాలకు బియస్ ఎన్ఎల్ సిగ్నల్ ఏర్పాటు, మహిళా పోలీసులకు రాత్రి విధుల్లో మినహాయింపు, రాజకీయ ఒత్తిడులు, దాడులు లేకుండా చూడటం, కారుణ్య నియామకాలు, రెండేళ్లు సర్వీసు పూర్తి చేసుకుని వారిని సర్వీసు రెగ్యులర్ చేయాలని వంటి సమస్యలను ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యూనియన్ జనరల్ సెక్రటరీ చెక్కా రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ సోముల కిషోర్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ పొట్టబోయిన శ్రీనివాస్‌దొర, సింహాద్రి, రామరాజు, గంగవరం, చింతూరు మండలాల సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయలేదు, విజ్ఞప్తి చేసాం

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై తాము రాష్ట్ర గవర్నర్‌కు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మీడియాకు తెలిపారు. ప్రభుత్వం తమను తప్పుగా అర్థం చేసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు,పెన్షనర్లు ఫించనులు మొదటి తారీఖునే ఇవ్వాలని తాము గవర్నర్‌కు విజ్ఞాపన పత్రం అందజేసాం. అయితే ప్రభుత్వం ఆ పత్రాన్ని ఫిర్యాదుగా భావించిందని విచారం వ్యక్తం చేసారు. గవర్నర్‌ను తాము కలుసుకున్న తరువాత తమ సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదని నోటీసులు జారీ చేసారన్నారు. ఎసిబి కేసులు ఎదుర్కొంటున్న వారిని విచారణ అధికారిగా పేర్కొన్నారని వ్యాఖ్యానించారు. కింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. తాము ప్రజాస్వామిక హక్కులను అనుసరించే గవర్నర్‌ను కలిసామన్నారు. జీతాలు,పెన్షనులు సకాలంలో చెల్లించే విధంగా చట్టం చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు.

ఇందులో తప్పెమీ ఉందో ఆలోచించాలన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో ఉన్నప్పుడు జరుగు తున్న అంశాలపై గవర్నర్‌కు తెలియజేయడంలో తప్పులేదన్నారు. ఈ అంశంపై న్యాయపోరాటం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్లు తప్పించి ప్రభుత్వంతో తమకు ఎలాంటి వైరుద్యాలు లేవన్నారు. ఉద్యోగులు తమ విధుల విషయంలో రాజీపడరన్నారు. అయితే సమస్యల పరిష్కారం కోసం కార్యచరణ తప్పని సరిగా ఉంటుందన్నారు.

వార్త

ప్రభుత్వ చర్యలు తాత్కాలికం. ప్రజల మధ్య సంబంధాలు శాశ్వతం -జాన్ రస్కిన్

-సమ్మర్‌వెల్స్

మారని పుతిన్ ధోరణి!

ఉక్రెయిన్‌పై తన దండయాత్రను నిరాఘాటంగా కొనసాగిస్తున్న పుతిన్ ఇంతటి భారీస్థాయిలో ప్రతిఘటనవస్తుందని తొలినాళ్లలో ఊహించలేదు. ఏడాది పూర్తయిన తర్వాత కూడా ఉక్రెయిన్‌ను తన దారికి తెచ్చుకోలేక పోయామని, ఇందుకు గల కారణాలను అన్వేషించుకోవడంలోనే నిమగ్నం అయ్యారు. ఇపుడు కొత్తగా ఆత్మాహుతి దాడులకు కొత్త ఎత్తుగడ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాగ్నార్ వంటి తిరుగుబాటుదారులున్న అత్యంత క్రూరమైన ప్రైవేటు ఆర్మీ ఉక్రెయిన్‌లో ఉంది. సుమారు 50వేలమంది వరకూ ఈ ప్రైవేటు సైన్యం ఓపక్క యుద్ధంలో పాలుపంచుకుంటోంది. మరోవైపు నుంచి రష్యా సైనికబలగాలు,యుద్ధట్యాంకులు, వైమానిక దాడులు ఉక్రెయిన్‌పై రష్యా దారుణ మారణహోమం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఏదిఎలాఉన్నా యుద్ధం ముగించేందుకు మాత్రం పుతిన్ అంగీకరించడంలేదు. ఉక్రెయిన్ స్వాధీనంతోనే యుద్ధవిరమణ అన్నట్లుగా తన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సైతం ఈ యుద్ధ విరమణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, యుద్ధం వెంటనే నిలిపివేయాలని కోరుతూ తీర్మానాలు చేయడం, మానవహక్కుల ఉల్లంఘనలపై హెచ్చరికలు చేయడం వంటివి చేసినా ఎక్కడా పుతిన్‌లక్ష్యపెట్టలేదు. దీనికితోడు నాటో సైనిక దళాలనుంచి భారీఎత్తున ఉక్రెయిన్‌కు ఆయుధ సాయం అందుతుండటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తొలిసారి ఉక్రెయిన్‌లో పర్యటించడం, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి అన్నివేళల్లోనూ అండగా ఉంటామని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మద్దతు ప్రకటించడం వంటి సంఘటనలను పుతిన్ ఎంతమాత్రం జీర్ణించుకోలేకపోయారనే చెప్పాలి. యుద్ధం కారణంగా సాయుధగ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది. వాగ్నార్ వంటిప్రైవేటు కంపెనీలతోపాటు అనేక ప్రాంతీయ బెటాలియన్లను పుతిన్ ఉక్రెయిన్‌కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విరమించేది లేదని, పాత రష్యా కూటమి ఆవిర్భావమే తన లక్ష్యం అంటూ ముందుకుపోతున్న పుతిన్ యుద్ధానికి అమెరికా, ఇతర పాశ్చాత్యదేశాలే కారణమని ప్రత్యారోపణలు చేస్తూ వచ్చారు. ఎలాంటి ప్రతిఘటన ఎదురయినా సరే ఎంత దూరం అయినా పుతిన్ మొండిగా వెళతారని ఆయన సన్నిహితులే చెపుతున్నారు. సైనిక ప్రతిఘటన తప్ప వేరే ఏదీ కూడా పుతిన్‌ను ఆపలేదని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడంలో తన తప్పు ఎంత మాత్రం లేదని, కేవలం అమెరికా ఇతర పాశ్చాత్య దేశాలే కారణం అని వాదించారు.రష్యా,అమెరికా మధ్య అమలులో ఉన్న అణ్వాయుధ నియంత్రణ చిట్టచివరి ఒప్పందం రద్దుచేసుకోవాలని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇదే జరిగితే అణుయుద్ధం ముప్పు సైతం పొంచి ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పైగా ఈనిర్ణయం యుద్ధాన్ని ఆపాలన్న ఆలోచన కూడా పుతిన్‌కు లేదని తెలియజేస్తున్నట్లుగా ఉంది. రష్యాపై ఎనలేని ఆంక్షలు విధించడానికి కారణం ఆయన అనుసరిస్తున్న వైఖరే కారణమని పాశ్చాత్యదేశాలు భావిస్తున్నాయి. పుతిన్ అన్ని ఒప్పందాలను ఉల్లంఘించారని, రష్యా ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక ఒప్పందం, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ ఏర్పాటుపై ఒప్పందం వంటివి అన్ని ఉల్లంఘించారని వాదిస్తున్నాయి. యుద్ధంచేస్తున్న ఉక్రెయిన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు ఒప్పందం, యుఎన్ ఛార్టర్, 1975నాటి హెల్సింకి చట్టం, బుడాపెస్ట్ ఒడంబడిక, ఇలా అన్నీ ఆయన ఉల్లంఘించినవేనని అమెరికా వంటి దేశాలు ఆరోపిస్తున్నాయి. పైగా నాటోకూటమి తూర్పువైపు విస్తరించరాదన్న 1990నాటి ఒప్పందానికి కట్టుబడిలేవని కూడా ఇపుడు పుతిన్ ఆరోపిస్తున్నారు. అధ్యక్ష పదవికి వచ్చిన తొలినాళ్లలో నాటోను పెద్ద ముప్పుగా చూడని పుతిన్ ఉక్రెయిన్‌పై స్పందించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన ప్రతిభ, ప్రతిష్ట అంతరించిపోకుండా చూసుకునేందుకే ఇపుడు పుతిన్ పాత యుఎస్ఎస్ఆర్ కూటమిని తెస్తానని చెపుతున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదేవిధంగా చైనా అధ్యక్షుడి తరహాలోనే రష్యాకు శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు రాజ్యాంగాన్ని సైతం మార్చే యత్నంచేసిన పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి ఎంత మొత్తుకున్నా నిలిపివేస్తారని భావించడం అర్థరహితమేనని చెప్పకతప్పదు. పైగా ఇపుడు రానున్న ఎన్నికల కోసం ఆయన ఒక వేదికను కూడా సిద్ధం చేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని భూతద్దంలో చూపిస్తున్నాయంటూ పాశ్చాత్య దేశాలపై ఎదురుదాడికి దిగుతున్నారు. యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి లక్షలమంది రష్యన్లు దేశం వీడివెళ్లిపోయారు. యువకులు, నిపుణులు, మేధావులు, విద్యావంతులు ఎంతోమంది వీరిలో ఉన్నారు. వీరందరి వలన కారణంగా ఆర్థికవ్యవస్థ కొంతమేర దెబ్బతింటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. సేవల రంగం అడుగుంటుంది. రష్యా ఆర్థికవ్యవస్థ మరింతగా క్షీణించిందనే చెప్పాలి. వీటికితోడు యుద్ధం మాటున రష్యాలో ఇపుడు సాయుధ గ్రూపుల ప్రాబల్యం పెరిగిపోయింది.రష్యారక్షణ మంత్రిత్వశాఖకు ఇక్కడి ప్రైవేటు గ్రూపులతో ఒక విధంగా అంతర్యుద్ధమే నడుస్తున్నదని చెప్పాలి. దేశసుస్థిరతకు, అభివృద్ధికి ఈ ప్రైవేటు సైనికముఠాలు అడ్డంకులుగా మారతాయన్నది అక్కడి ప్రజల వాదన. ఎన్ని విమర్శలు వచ్చినా సరే ఇపుడు ఉక్రెయిన్‌తన దారికి తెచ్చుకోడానికే పుతిన్ మొగ్గుచూపుతున్నాడు.అందుకోసమే ఇపుడు ఆత్మాహుతి దాడులకు కొత్త కుట్రలు పన్నుతున్నట్లు బయటపడింది. అదే జరిగితే ఉక్రెయిన్ మరింత విధ్వంసానికి లోనవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

కార్పొరేట్ చదువులకు బలవుతున్న విద్యాకుసుమాలు

ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమస్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.

ఎం. సోమేశ్వరరావు

తెలుగు రాష్ట్రాల్లో కార్పొరేట్ కళాశాలల ధనదాహానికి ముక్కుపచ్చలారని విద్యార్థుల జీవితాలు బలైపోతున్నాయి. తమ పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలన్న తల్లిదండ్రులకు చివరకు పిల్లలే లేకుండాపోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో సెంట్రల్ జైళ్లను తలపించే విధంగా విద్యావ్యవస్థ ఉండడంతో మానసిక ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. విద్యార్థులు హాయిగా చదువుకోవాల్సిన సమయంలో తమ జీవితాలను అర్ధాంతరంగా ఆర్పేసుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థుల బలవన్మరణాలకు కొన్ని కళాశాలలు అడ్డాలుగా మారుతున్నాయి. అయినా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ కళాశాలలంటే మార్కులు,ర్యాంకులేకాదు ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు కూడా వినిపిస్తాయి. చదువుల తల్లి సరస్వతి కొలువై ఉండాల్సిన కళాశాలల్లో మరణ మృదంగాలు మోగుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక భవనాలపై నుంచి దూకి చనిపోయే విద్యార్థులు కొంత మందైతే, ఫ్యాన్లకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్న విద్యార్థులు మరికొంత మంది. ఇరుకిరుగు గదుల్లో చాలీచాలని అన్నం పెడుతూ రోజుకు 12గంటలు, 13 గంటలు చదివించేలా తయారైన కార్పొరేట్ కళాశాలల టైంటేబుల్ చూస్తే అమ్మో అనిపిస్తుంది.ఇటు వారిటైం టేబుల్‌కు అనుగుణంగా చదవలేక,అటు ఆ విషయాలను తల్లిదండ్రులకు చెప్పలేక చాలామంది విద్యార్థులు వారిలో వారే కుమిలిపోతున్నారు. మరికొంత మంది ఈ మానసిక ఒత్తిడి నుంచి విముక్తి కలిగించుకోవడం కోసం ప్రాణాలను తీసేసుకుంటున్నారు.ఒకటి కాదు రెండు కాదు తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా కార్పొరేట్ కళాశాలల్లో విద్యా విధానం మాత్రం మారడం లేదు. మార్కుల వేటలో చివరకు తమ ప్రాణాలను బలిపెడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే విద్యాలయాలు కాస్త స్మశానాలుగా మారే పరిస్థితి ఉంది. ఎంతో మంది భావితరాల పౌరులు తమ భవిష్యత్తును కోల్పోయే పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు చర్యలు తీసుకోకపోతే ఇంకా చాలామంది పిల్లలు తమప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం అయిన గుంటూరు, విజయవాడ,విశాఖపట్నం లాంటిచోట్ల మొత్తం కూడా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు దండిగా వచ్చాయి. వాటి మధ్య పోటీ కూడా పెరిగింది. ఆ కాలేజీలకు ర్యాంకులు వస్తున్నాయనే ఉద్దేశంతో వాటినే తల్లిదండ్రులు ఎంచుకుని తమపిల్లలను వాటిలో చేరుస్తున్నారు. అయితే ఫలితాల కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నాయి.పుస్తకాలు పట్టుకుని చదువుతూ ఉండడం,రోజువారీ లేదా వారంవారీ పరీక్షలు రాయడం మాత్రమే వారి జీవితంగామారిపోయింది.బాహ్య ప్రపంచంతో దాదాపుగా సంబంధాలు, ఓ నిర్బంధ జీవితాన్ని గడుపుతున్న పరిస్థితి ఉంది. దాంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు.ఈ ఒత్తిడివల్ల విద్యార్థులు కోల్పోతున్న మానసిక స్థైర్యాన్ని అటు తల్లిదండ్రులు కానీ, ఇటువిద్యాసంస్థలు కానీ పట్టించుకోవడం లేదు. అలా ఒత్తిడికి గురవుతున్న వారికి కళాశాలలో సైకాలజిస్ట్‌తో అవగాహన సదస్సు కార్యక్రమాలు విద్యాసంస్థలు నిర్వహించడం లేదు. తమ పిల్లలు డాక్టర్ కావాలని, ఐఐటి సీటు రావాలని ఆశతో తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల వైపు మొగ్గుచూపుతున్నారు. ఇంతకముందు ఇంజినీరింగ్ చదువులపై మోజు చూపేవారు. కానీ ఇంజినీరింగ్ విద్య మామూలు డిగ్రీ విద్యాస్థాయికి దిగజారిపోయింది. లెక్కకు మించి ఇంజినీరింగ్ కాలేజీలు రావడంతో మామూలు విద్యార్థి కూడా ఎలాగో ఇంజినీర్ అవుతున్నాడు. దాంతో నిరుద్యోగం కూడా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను పీడిస్తోంది. దీంతో తల్లిదండ్రులకు డాక్టర్ చదువుపై మక్కువ పెరిగింది. అదేవిధంగా ఐఐటిపై కూడా మోజు ఉంది. తమ పిల్లల స్థాయిని అంచనా వేయకుండా వారి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు కార్పొరేట్ కాలేజీల్లోకి తమ పిల్లలను నెడుతున్నారు. పిల్లల అభిప్రాయాలను కూడా తల్లిదండ్రులు వినడానికి సిద్ధపడడం లేదు.దీంతో విద్యార్థులకు మరోదారి లేక తనువు చాలిస్తున్నారు. ప్రతిభ గల విద్యార్థులతో తమ పిల్లల

ను పోల్చుకోవడం కూడా తల్లిదండ్రులు చేస్తున్నారు. ఐఐటి వచ్చిన పిల్లను లేదా మెడిసిన్‌లో చేరిన పిల్లలను చూపించి తమ పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇతరపిల్లలకు వచ్చేమార్కులను చూపించి తమ పిల్లలను తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.దీంతో పిల్లలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇతరులతో పోల్చడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. మార్కులు సాధించకపోతే జీవితమే లేనట్లుగా తల్లిదండ్రులుభావిస్తున్నారు.దాంతో తమ పిల్లలను 24 గంటలు పుస్తకాలు ముందు పెట్టుకుంటే తప్పవారు శాంతించడం లేదు. టీవీలను, క్రీడలను అటకెక్కిస్తున్నారు. ఇది పిల్లలకు తల్లిదండ్రుల పట్ల వైముఖ్యాన్ని కూడా పెంచుతోంది. ఇందులో తల్లుల ఆగ్రహానికి పిల్లలు తీవ్రంగా గురవుతున్న విషయం కూడా కాదనలేం. కార్పొరేట్ విద్యాసంస్థలు పెట్టె ఒత్తిడివల్ల చాలా మంది పిల్లలు వ్యతిరేకిస్తున్నారు.ఆటలు, పాటలు,సరదాలు అన్నీదూరం. ప్రధానంగా ఇంటర్మీడియేట్ నుండి విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. విద్య అనేది భవిష్యత్తుకు కీలకం. దాంతో ఇంటర్మీడియేట్ విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోంది. లేలేత నూనూగు మీసాలతో పలు విషయాలపై అయోమయంలో పడే వయస్సు అది. దేనిమీద కూడా స్పష్టత వచ్చే వయస్సుకాదు.పైగా బాహ్య ప్రపంచం అనేది లేకపోవడం. ఇతరులతో సామాజిక సంబంధాల్లోకి వచ్చే వెసులుబాటు లేకపోవడం వారిని అంతర్ముఖులుగా తయారు చేస్తోంది. చదువులో పోటీపడలేని నిస్సహాయ స్థితికి విద్యార్థులు చేరుకుంటున్నారు. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు వారికి చాయిస్ లేకుండా చేస్తున్నారు.చదవడమో, చావడమో అనే అంతిమ స్థితికి వారిని నెట్టేయడమే అసలు కారణం.వారికి నచ్చినరంగంలో కాలు పెడితే ఆ రంగంలో పిల్లలు తమప్రతిభను ప్రదర్శించి ఆరంగంలో ఎదుగుతారనే భావన తల్లిదండ్రుల మనసుల నుంచి దాదాపుగా తొలిగిపోయింది. తమ పిల్లల అభిరుచిని బట్టి, చదువులో వారి స్థాయిని బట్టి కోర్సులను ఎంచుకోవాలనే వివేకం పూర్తిగా నశించింది.అందరూ డాక్టర్, ఇంజినీర్లో, కాలేరనే వివేచనా శక్తిని కోల్పోతున్నారు. అందుకే కార్పొరేట్ కాలేజీల వెంటపడుతున్నారు. ఈ విద్యాసంస్థల్లో కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీ జరగుతున్నా సరైన నిబంధనలను పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోకపోవడం, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్, ఐఐటి లాంటి పేర్లతో తల్లిదండ్రులని మభ్యపెట్టి వారిదగ్గర నుండి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. దీనితో విద్యార్థులకు ఈ పరిస్థితి నెలకొంది. ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వాటిపై ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు జరిగిన సంఘటనలపై అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఈవిద్యాసంస్థల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల వారికి మరింతగా ఆజ్యంపోస్తున్నారు.విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడే విద్యాసంస్థలపై అధికారులు కఠినమైనచర్యలు తీసుకున్నప్పుడుమాత్రమే ఇవి సాధ్యం.గతంలో విద్యాసంస్థలకు విశాలమైనఆటస్థలంఉండేది. క్రీడాపరికరాలు విద్యాసంస్థల్లో ఉండేవి. ఓ ఆటల పీరియడ్ కూడా ఉండేది. దానికో టీచర్ కూడా ఉండేవాడు.జనవరి 26 వస్తుందంటే సాంస్కృతి కార్యక్రమాల సందడి ఉండేది. వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలుండేవి. ఆటల పోటీలు ఉండేవి. ఇవన్నీ విద్యార్థులు ఆయా రంగాల్లో జాతీయ స్థాయిలోనో, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తారని కాదు.పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఎదగడానికి పనికివస్తాయని మాత్రమేఉండేవి.కానీ ఇప్పుడు అపార్టుమెంట్లలో కూడా విద్యాసంస్థలు నడుస్తున్నాయి. గాలీ వెలుతురు సోకని ఇరుకు గదులు. పిల్లలకు ఏ రకంగానూ ఊపిరాడని వాతావరణం ఉంటోంది. ఏం మాట్లాడితే ఏ ముప్పు వస్తుందో అనే భయం మధ్య విద్యార్థులు చదువుకొంటున్నారు. రేపు తమ తల్లిదండ్రులు కోరుకున్నట్లు సీట్లురాకపోతే తాము ఎదుర్కోబోయే పరిస్థితి ఏమిటనే భయాందోళనలకు గురవుతున్నారు. ఎదురు మాట్లాడడం కాదు, తమ అభిప్రాయాలను వెల్లడించడానికి కూడా అవకాశం లేని నిర్బంధ స్థితిని కార్పొరేట్ విద్యాసంస్థలు తయారు చేశాయి. గతంలో పదో తరగతి తర్వాత ప్రభుత్వ కాలేజీల్లో సీటు వస్తే అదృష్టంగా భావించేవారు. ఎయిడెడ్, ప్రభుత్వ కళాశాలలో సీటు వస్తే గోల్డ్‌మెడల్ సాధించినట్లుఉండేది. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కాలేజీల్లోనూ చదివినవారు చాలామంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారు. పెద్దగా డబ్బులు ఖర్చు కాకుండా గ్రామాల్లో ఉన్నా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదివినవారు సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకున్నవారు చాలా మందే ఉన్నారు. తమ పిల్లవాడు చదువులో రాణించలేకపోతున్నాడని భావించినప్పుడు తల్లిదండ్రులు వేరేరంగానికి పంపించేవారు.కానీ ఇప్పుడు కార్పొరేట్ భూతం ఆవహించిన పాడుకాలం దాపురించింది. దీన్ని గుర్తించి తమ పిల్లలను సంఘజీవులుగా మలుచుకోవాలనే కోరిక తల్లిదండ్రులకు కలగకపోతే పరిస్థితి మరింత విషమిస్తుంది. ●

ఎన్ని చట్టాలున్నా మహిళకు భద్రత కరవే!

డాక్టర్ ముచ్చుకోట సురేష్‌బాబు

చట్టాల గురించి కనీస అవగాహన దేశంలో ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింసలు, వేధింపులు, భౌతికంగా నిర్మూలించడంలాంటి అఘాయిత్యాల నిరోధించడానికి ఇండియన్ పీనల్ కోడ్‌తోసహా ఎన్నో చట్టాలు ఉన్నాయి. కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన ప్రాణాలను నిలువరించలేకపోతున్నాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం పంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతిసహగమన చట్టం, పోస్కో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, ఆశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్నివచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, ఆసిడ్, లైంగిక దాడులను నివారించలేకపోయాయి.ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది.రోజురోజుకు పేట్రేగిపోతున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలు,కట్టడి చేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప చేసిందేమి లేదు. దిశ చట్టం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే దాదాపు ఇరవై మంది అమ్మాయిలు హత్యకుగురయ్యారు. అంటే వార్తలకందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో? 'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కొద్దు అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా ఫీలవుతోంది. శ్రద్ధగా చదువుకొని లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో చెడు ధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ధోరణి దేశంలోని యువతలో బాగా కనిపిస్తోంది. దేశంలో పెడతోవ పట్టిన యువకుల మైండ్‌లో ఇది బలంగా స్థిరపడిపోయినట్లుగా కనిపిస్తోంది.అందుకే ప్రేమ పేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారిపట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడ ధోరణి నానాటికీ పెరుగుతోంది.తాజాగా ప్రేమోన్మాదానికి మరో యువతిబలైంది. తనకు దక్కని ప్రేమ ఇంకెవరికి దక్కకూడదన్న ఉన్మాదంతో తెలుగు రాష్ట్రాల్లో హింసాప్రవృత్తి నానాటికీ పెరిగిపోతోంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడటం సర్వసాధారణమైంది. మనదేశం సామాజికంగా ఇంకా వెనుకబడే ఉంది. చదువు,సంపాదన కోసం ఆడపిల్లలను కుటుంబాలకు దూరంగా పంపడం, తమకు నచ్చని ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై హత్యాయత్నాలు చేయడం దారుణం. ప్రభఉసంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతుంది. ప్రభుత్వం తరపున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో మరిన్నిహత్యలు తప్పవేమో.ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరంఎంతైనా ఉందని దేశ ప్రజలు కోరుతున్నారు. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు చేసినా,చుట్టూ ఉన్న సమాజం మనుషులలో మార్పురానిది ప్రయోజనం లేదు. ●

> బలహీనమైన, వివేకరహితమైన ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఉండదు. అట్టి ప్రభుత్వం వెంటనే ఆ స్థానాన్ని ఇతరులకు వదిలేయాలి.
>
> 
>
> మహాత్మాగాంధీ

> పర్వతం ప్రదేశాన్ని మార్చిందంటే నమ్మవచ్చునేమో కాని, మనిషి తన ప్రవర్తనను మార్చుకున్నాడంటే మాత్రం నమ్మశక్యం కాదు.
>
> 
>
> మహమ్మెట్

ప్రజావాక్కు

ఓటు హక్కు దుర్వినియోగం చేసుకోవద్దు!

రాష్ట్రంలో ఒకమంత్రికి ఆదాయం పన్నుశాఖబినామీ లావాదేవీలను ధృవీకరిస్తూ నోటీసులు జారీ చేసింది. మరో మంత్రికి, మాజీ మంత్రికి న్యాయస్థానాలు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేయడం చూశాం. అంటే పాలకులు,ప్రభుత్వం, అధికారులు చట్టాలపై ఏమాత్రం గౌరవం భయం లేకుండా పాలన కొనసాగిస్తున్నారు. ఈ విపరీత పోకడలతో న్యాయస్థానాల్లో కేసులు పెరిగిపోవడం, పరిష్కారానికి నోచుకోని దుస్థితి. కొద్ది రోజులక్రితం కేంద్ర న్యాయశాఖమంత్రి కేసులు పెరిగిపోవడానికి జడ్జీల తప్పుకాదు. వ్యవస్థల తప్పు అని చెప్పారు. నిజానికి వ్యవస్థల కంటే కూడా ఈ దుస్థితికి ప్రజలనే తప్పుపట్టాలి. ప్రలోభాలకు లొంగి ఏమాత్రం చట్టాలపై గౌరవం, భయం, వ్యక్తిత్వంలేని వారికి ఓట్లు వేసి అధికారం అప్పగించడం వలన వస్తున్న దుష్పరిణామాలపై అసలు కారణం. ఈ పోకడలతో భావితరాల ముందు దోషులుగా నిలబడక తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలనుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాల తరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షల మంది,ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షలమంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలోతప్ప వాసిలో ఎంతో వెనుకబడినదృశ్యమే.మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమికస్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం,పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడం సంస్థాగత లోపాలుఅనేకం. ప్రైవేట్‌పాఠశాలల్లో నాల్గవవంతుసీట్లను పేద పిల్లలకోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

ర్యాగింగ్ నివారణ కమిటీలు అవసరం

రాష్ట్రంలోనిప్రతివిద్యాసంస్థలలో ఇంటర్మీడియేట్,డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్, యూనివర్సిటీలలో,మెడికల్ కాలేజీలలో ఇంజినీరింగ్ కళాశాలలో తప్పనిసరిగా ర్యాగింగ్ నివారణ కమిటీలు ఏర్పాటుచేయాలి.రోజురోజుకు ఉన్నత విద్యాసంస్థలలో విద్యార్థులపై యాసిడ్ దాడులు,అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నాయి.విద్యార్థి సంఘాలు,లెక్చరర్స్,ప్రొఫెసర్స్, విద్యాశాఖ, పోలీసు శాఖ, మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

భద్రతా పర్యవేక్షణ ఏది?

రాష్ట్రంలో పలుకర్మాగారాల్లో ప్రమాదాలుచేసుకోంటున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతోమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి మీద ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయం. మరోవైపు ఇలా ప్రమాదాలు జరిగిన కర్మాగారాలు మూతపడటం, ఉత్పత్తి నిలిచిపోవడంతో ప్రభుత్వానికి పన్నులరూపంలో రావాల్సిన ఆదాయం లేకుండాపోతుంది. సమస్యకు మూలకారణం ప్రభుత్వం ఆయా కర్మాగారాల్లో భద్రతాచర్యల పర్యవేక్షణకు తగ్గినంత మంది సిబ్బందిని నియమించకపోవడం. ప్రమాదాలు జరిగిన తర్వాత కూడా నామమాత్రపుకంటితుడుపుచర్యలతో సరిపెడుతున్నారు. మౌలిక సమస్యలపై దృష్టిపెట్టకుండా పెట్టుబడులనుఆహ్వానించడం వల్లపెద్దగా ప్రయోజనంఉండదని పాలకులు తెలుసుకోవాల

మేయర్‌ను కలసిన అప్సా నాయకులు

గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు ని సంపత్‌నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రైవేటు పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేయర్‌కి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు మేకల రవీంద్రబాబు,వి.వేంకటేశ్వరరావు, బత్తిని వెంకటరావు,శ్రీనాథ్,మస్తాన్,చేబ్రోలు ఆదిత్య,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు అభినందనల వెల్లువ

గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త : అజాతశత్రువు అందరివాడు డొక్కా మాణిక్యవరప్రసాద్ జీవితంలో మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ప్రముఖ వ్యాపారవేత్త కనుమర్లపూడి సత్యనారాయణ,14వ డివిజన్ వైసీపీ అధ్యక్షులు ముస్తఫా ఆకాంక్షించారు.ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి,ఎమె ల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదిన వేడుకలు స్థానిక కృష్ణనగర్‌లోని డొక్కా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కనుమర్లపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో డొక్కాకు పుష్పగుచ్ఛం అందజేసి వైసీపీ కార్యకర్తలు,నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఎం జగన్ ప్రజారంజక పాలన అందిస్తున్నారు

తుళ్లూరు, మార్చి5, ప్రభాతవార్తః దేశంలోనే అత్యంత ప్రజారంజక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. ఆదివారం తుళ్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో గడపగడపకూ

మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ వారికి ప్రభుత్వ అందిస్తున్న పథకాల వివరాలను లబ్ధిదారులకు వివరించారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ గెలిపించుకుందామన్నారు. గ్రామానికి మొత్తం రూ.20.8 కోట్లు సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు బుర్రా వెంకటశివారెడ్డి, పోలు రమేష్, ఆరేపల్లి జోజి, కొప్పుల శేషగిరిరావు, శృంగారపాటి సందీప్, జొన్నకూటి సురేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమరావతి రైతుల నుంచి కత్తెరకు నిరసన సెగఃః

అనంతవరంలో గడపగడప కార్యక్రమం జరుగుతుండగా అమరావతి రాజధాని రైతులు కత్తెర సురేష్ వద్దకు వెళ్లి అమరావతిపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానంపై ప్రశ్నించారు. అమరావతి రైతుల సమస్యను పరిష్కరించి అప్పుడు గ్రామాల్లో తిరగాలన్నారు. అమరావతి రైతులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని.. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా పర్యవసనాలు అనుభవిస్తారని హెచ్చరించారు. అమరావతి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందంటూ కత్తెర సురేష్ కుమార్ వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

గుంటూరు వార్త

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

తుళ్లూరు, మార్చి5, ప్రభాతవార్తః రానున్న వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఆదివారం గుంటూరులోని ఆమె కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఈవోపీఆర్‌డీలతో సమీక్షా

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. అదే విధంగా పంచాయతీల పరిధిలోని ప్రధాన ఆదాయ వనరులపై దృష్టి సారించాలన్నారు. ఇంటి పన్ను, కుళాయి రుసుము, లైసెన్సు ఫీజులు వంటివి 100 శాతం వసూళ్లు చేయాలని అన్నారు. గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజలు పన్నుల వసూళ్లకు సహకరిస్తారన్నారు. గ్రామీణ గృహ యజమానులకు జరుగుతున్న రికార్డ్ ఆఫ్ రైట్స్ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయాల్లో ఉద్యోగులు, వలంటీర్ల పనితీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. సచివాలయాలకు ప్రజలు ఏ సమస్యపై వచ్చినా గడువులోగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఈవోపీఆర్‌డీలు పాల్గొన్నారు.

డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు అభినందనల వెల్లువ

గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త : అజాతశత్రువు అందరివాడు డొక్కా మాణిక్యవరప్రసాద్ జీవితంలో మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ప్రముఖ వ్యాపారవేత్త కనుమర్లపూడి సత్య నారాయణ,14వ డివిజన్ వైసీపీ అధ్యక్షులు ముస్తఫా ఆకాంక్షించారు.ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి,ఎమె ల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదిన వేడుకలు స్థానిక కృష్ణనగర్‌లోని డొక్కా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కనుమర్లపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో డొక్కాకు పుష్పగుచ్ఛం అందజేసి వైసీపీ కార్యకర్తలు,నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.



వైభవంగా నృసింహుని కల్పవృక్ష వాహనసేవ

మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త :

మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నరసింహస్వామి కల్పవృక్ష వాహనంపై అధిష్టించి భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు.ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా గొట్టుముక్కల రమణయ్య సుగుణలు వ్యవహరించారు.ఆలయ అర్చకులు ఉత్సవ విశిష్టతను వివరించారు. దేవదానవ సముద్ర మదన సమయ మందు ఉద్భవించిన విశేషవృక్షమే కల్పవృక్ష వాహనం ఈ కల్పవృక్ష వాహనం కామితార్థ ప్రధాయిని కల్పవృక్షం అంటే స్వామి కల్పవృక్ష వాహనంపై తిరువీధి ఉత్సవం వైభవంగా జరుపుకుంటారు.ఉభయ దేవేరులతో శ్రీస్వామివారు కల ్పవృక్ష వాహనంపై దర్శనం ఇస్తారు.స్వామివారిని దర్శించిన వారు కామితార్థములు అన్నియు పొందగలరని పురాణ ప్రతీతి ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

నేడు సగరుల పావుకోళ్ళ ఉత్సవం

తాడేపల్లి, మార్చి 5,ప్రభాతవార్త :

మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి కళ్యాణం సందర్భంగా దేవాలయం ఆవరణలో సగరుల పావుకోళ్ళ ఉత్సవం జరుగుతుందని గంగా భగీరథ సగర సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు తెలిపారు.ఈ సందర్భంగా పందేటి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి కళ్యాణ మహోత్సవం రోజున దేవస్థానం ఆవరణలో అనాదిగా సగరులు పావుకోళ్ళ ఉత్సవం జరపటం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఇనుప మేకులు ఉన్న పావుకోళ్ళపై సగర నరసింహభక్తులు ఆలయం

చుట్టూ ప్రదక్షిణలుచేస్తూ భక్తులకు ఆశీర్వాదాలు ఇస్తారన్నారు.ఇనుప మేకుల పావుకోళ్ళపై ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసే సగర నరసింహ భక్తుల ఆశీర్వాదాలు తీసుకుంటే తమ సమస్యలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు.కృష్ణా,గుంటూరు జిల్లాలకు చెందిన పది బృందాలు వస్తున్నాయన్నారు.భక్తులు ఈ ఉత్సవాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.కార్యక్రమంలో సంఘం నాయకులు నంగళం ప్రసాద్,జుట్రు ఏడుకొండలు,కటారి విష్ణుమూర్తి,కర్నాటి శివసత్యనారాయణ,దుంపల సోములు,గండికోట అచ్చయ్య,రాజారావు పాల్గొన్నారు.

40ఏళ్ళు పైబడినవారు కంటివ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

గుంటూరుకల్చరల్,మార్చి5,ప్రభాతవార్త:

40ఏళ్ళు పైబడినవారు శుక్లాలు,నీటికాసులు,కంటికలక,రెటీనల్ డిజార్డర్,ఐలిడ్ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో శంకర్ ఐ హాస్పటల్ నేత్రవైద్య నిపుణురాలు డాక్టర్ మయూరి మాట్లాడుతూ అన్నారు.అవగాహనలో జరిగిన ఆరోగ్యసభకు సంగంధైరీ మాజీచైర్మన్ కిలారి రాజన్‌బాబు అధ్యక్షత వహించారు.సభలో డాక్టర్ మయూరి మాట్లాడుతూ 40ఏళ్ళు తర్వాత వివిధ కంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయని,చత్వారం సమస్య కళ్ళద్దాలు వాడటంతో పరిష్కారం అవుతుందన్నారు.కంటికి సంబంధించి ప్రధాన సమస్య గ్లూకోమా అని పిలవబడే నీటి కాసుల వ్యాధి అని కంటిలోప్లూయిడ్ ఎక్కువ అవటం వల్ల గ్లూకోమా పరిస్థితి నెలకొంటుందన్నారు.అవగాహన సంస్థ సభ్యులకు ఉచితనేత్ర వైద్య పరీక్షలు శంకర్ ఐ హాస్పటల్ సహకారంతో ఈ సందర్భంగా 236మంది అవగాహన సంస్థ సభ్యులకు ఉచితనేత్ర పరీక్షలు అందించడం జరిగింది.ఆరోగ్యసభలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఎన్.తిరుపతయ్య ప్రారంభించగా హాస్పటల్ పిఆర్ఓ కాళీప్రసాద్,అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు జి.వెంకటరావు,మురళీకృష్ణలు ప్రసంగించారు.

సహకార బ్యాంకులు ఖాతాదారుల ప్రయోజనాల కోసం పాటుపడాలి

గుంటూరు కల్చరల్, మార్చి 5,ప్రభాతవార్త :

110 సంవత్సరాల క్రితం దేశ గ్రామీణ,సాధారణ,మధ్యతరగతి ప్రజల ప్రయోజనార్థం ఏర్పడ్డ సహకార సంఘాలు,బ్యాంకులు,దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాయని ఖాతాదారుల విస్తృత ప్రయోజనాల కోసం కృషిచేయడం ద్వారా అవి అభివృద్ధి సాధించాలని గుంటూరు వ్రద్ధమపౌరులు, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాజాగారి తోట లోని "సందివెలుగు మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ ట్రిప్టు అండ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్" మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే తాను పుట్టిన గ్రామం పేరుతో కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రారంభించిన అనతికాలంలోనే రూ.10కోట్ల వ్యాపారంతో ఖాతాదారుల మన్ననలు అందుకోవడం అభినందనీయమన్నారు. క్రెడిట్ సొసైటీ చైర్మన్ తోట లక్ష్మీ కోటేశ్వరరావు మాట్లాడుతూ కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలో రూ.10కోట్ల వ్యాపారం చేయడంలో సహకరించిన డిపాజిట్‌దారుల వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.తమ క్రెడిట్ సొసైటీ ద్వారా తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలు,ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ,సీనియర్ సిటిజన్స్ మహిళలు వికలాంగుల డిపాజిట్లపై ఆరు సంవత్సరాల రెట్టింపు కన్నా ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు.డిపాజిటర్లకు చెల్లించే వడ్డీమూలం పైన ఎటువంటి పన్నుకోత ఉండదని చెప్పారు.సీనియర్ సిటిజన్స్‌తో పాటు మహిళలకు సంవత్సర కాలపు డిపాజిట్లపై 12శాతం వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు.త్వరలో గుంటూరు,విజయవాడల్లో శాఖలు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్,కాపునాడు జిల్లా అధ్యక్షులు మిరియాల గోపికుమార్,అఖిల భారత పంచాయతీ పరిషత్తు జాతీయ కార్యదర్శి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు,సొసైటీ డైరెక్టర్లు సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 46వ గుడారాల పండుగలు

గుంటూరు, మార్చి 5,ప్రభాతవార్త : బ్రదర్ ఏసన్న స్థాపించిన హోసన్న మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 46గుడారాల పండుగలు చివరిరోజు ఉదయం ఆరాధనను పాస్టర్ జేమ్స్ ప్రార్థనచేసి ప్రారంభించారు.అనంతరం పాస్టర్లు సిస్టర్ల బృందం అతి పరిశుద్ధుడా స్తుతి నైవేద్యం అనే ప్రత్యేక గీతాలను ఆలాపించిన అనంతరం హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ జాన్‌వెస్లీ మొదటి సందేశాన్ని అందిస్తూ నమ్ముట నీవలన అయితే దేవుని మహిమ కార్యాలు మీరు చూసేదరు అనే వాక్యాన్ని అందిస్తూ దేవుని యందు ప్రతి ఒక్కరూ పూర్తి విశ్వాసం కలిగి జీవించాలని దేవుని నమ్మి దేవునిపై భారం కలిగి జీవించిన ప్రతిఒక్కరి జీవితాలను దేవుడు ఆశీర్వదించి అధ్భుత కార్యాలుచేస్తాడని అటువంటి దేవుని యందు ప్రతి ఒక్కరూ నమ్మిక ఉండడం ద్వారా దేవుని కృపమనకు అనుగ్రహించి అత్యున్నత సింహాసనంపై నిత్యసంతోషం కలిగిన పరలోక రాజ్యానికి తీసుకెళ్తారు అని బోధించారు.అంతేకాకుండా ప్రతి ఒక్కరూ దేవుని వాక్యాన్ని దేవుని మాటలను వినుట వలన విశ్వాసం అభివృద్ధి చెందుతుందని అనవసరమైన పాపసంబంధమైన లోక సంబంధమైన మాటలకు పనులకు దూరంగా ఉండాలని సూచించారు.మన కష్టాలు నష్టాలు సమస్యలు శోధనలో ఏసుక్రీస్తు ప్రభువుకు కన్నీటితో ప్రార్థన చేసి

ఆయనపై విశ్వాసంతో నమ్మిక ఉండడం ద్వారా మన యొక్క కష్టాలను బాధలనుండి వ్యాధి సమస్యల నుండి విజయాన్ని అనుగ్రహిస్తాడని అన్నారు.చివరిరోజు ప్రార్థనలలో శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ ,లేళ్ళ అప్పిరెడ్డి,మార్కెట్‌యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం,గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు,పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పాల్గొని గ్రీటింగ్స్ తెలిపారు.అనంతరం హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు

అందించారు.రెండోవర్తమానాన్ని పాస్టర్ అబ్రహం అందిస్తూ ఏసుక్రీస్తు ప్రభువును నమ్మిన ప్రతి ఒక్కరి జీవితాన్ని దేవుడు అత్యున్నతంగా ఆశీర్వదిస్తాడని వారి యొక్క జీవితంలో అద్భుత ఆశ్చర్య కార్యాలు చేసేందుకు దేవుడు సిద్ధంగా ఉన్నాడని దేవుని యందు నమ్మిక కలిగి జీవించాలన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు సమస్యలు శోధనలలు వస్తూ ఉంటాయని అటువంటి సందర్భంలో ఎవరూ కూడా విశ్వాసం కోల్పోకుండా ఏసుక్రీస్తును విశ్వాసంతో ఆరాధించుట ద్వారా అద్భుత ఆశ్చర్యకరమైన జీవితాన్ని దేవుడు అనుగ్రహిస్తాడని బోధించారు.అనంతరం 4రోజుల గుడారాల పండుగకు లక్షల సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ప్రతిఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యంగా ఆర్టీసీ, రైల్వే,మెడికల్ హెల్త్ డిపార్ట్‌మెంట్,ఫైర్,పోలీసు సిబ్బందికి ఈ గుడారాల పండుగలో పనిచేసిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గుడారాల చివరిరోజు అనేకమంది భక్తులు బాప్తిస్మం తీసుకున్నారు.గుడారాలక లక్షలాది సంఖ్యలో హాజరైన భక్తులందరూ తిరిగి వారి వారి స్వస్థలాలకు బయలుదేరారు.వీరందరికి ఆర్టీసీ వారు,రైలే ్ శాఖవారు ప్రత్యేక టిక్కెట్ కౌంటర్‌ను ఏర్పాటుచేశారు.

రోడ్డు విస్తరణలో ఇల్లు దెబ్బతిన్న బాధితులకు పరామర్శ

ఇప్పటంలో పర్యటించిన జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ --మచిలీపట్నంలో జరిగే జనసేన ఆవిర్భావ సభ దృష్టి మళ్ళించేందుకే ఇప్పటం కూల్చివేతలు

తాడేపల్లి, మార్చి 5,ప్రభాతవార్త : సీఎం జగన్మోహనరెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని జనసేన పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఇప్పటం గ్రామంలో జనసేన పార్టీ నేతలతో కలసి గ్రామవీధుల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఇళ్ళు కూల్చివేతల్లో నష్టపోయిన బాధితులను వివరాలు అడిగి తెలుసుకునానరు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రజలు శోకంలో ఉంటే సైకో జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు.కావాలని సమస్య సృష్టించి రాక్షసానందంతో బతికే వ్యక్తి జగన్ అని అన్నారు.ఒక ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ,మరోచోట పెళ్ళి పెట్టుకున్న ఇంటిని కూలగొట్టారని అన్నారు.పాత మారి ్గంగ్ సమయంలో స్వచ్ఛందంగా ప్రజలే ప్రహరీ ఇప్పుడు కాల్వలు దాటి కొత్త మార్కింగ్ పెట్టడం దుర్మార్గమని అన్నారు.జనసేన సభకు పొలాలు ఇచ్చారని కక్ష కడతారా అని ప్రశ్నించారు.మాకు సహకరించిన ప్రజలకు మేము అండగా ఉంటామని అన్నారు.మరోసారి అధికారులు ఇక్కడ హడావిడి చేస్తే

పడగొట్టుకున్నారని పెరుగుతున్న ఆదరణ చూసి జగన్‌కు పిచ్చెక్కిందని అన్నారు.రోజు కూలీ చేసుకునే వారిపై ప్రతాపం చూపించడం మంచి పద్ధతి కాదన్నారు.151మంది ఎమ్మెల్యేలను ఇచ్చింది ఈలాంటి దాడి చేయమనా ఇంకా 175ఎమ్మెల్యేలను మీకిస్తే ప్రజలను బతకనిస్తారా అని ఎద్దేవ చేశారు.దమ్ముంటే అంటున్నారుగా...వైసీపీ నాయకులు ఊరుకోమని హెచ్చరించారు.మచిలీపట్నం సభకు ఆటంకాలు కలిగించేందుకు ఇక్కడ ఇబ్బంది పెడతారా అని మాపార్టీకి ఇక్కడికి రండి...వీళ్ళని చూడండి అధికారులకు కూడా తప్పు చేస్తున్నామని అర్థం అయ్యింది.మా అధినేత బాధ్యతగా ఇక్కడకు వచ్చారు.ద్వంశాలు,విధ్వంశాలు చేయడమే జగన్ పాలన అని విమర్శించారు.పేదల కన్నీటిని చూసేందుకు జగన్ పాలన చేస్తున్నారని పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మా పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ సైకో సీయంఎ వచ్చే ఎన్నికల తర్వాత తప్పకుండా ఇంటికి వెళ్ళడం ఖాయమన్నారు.

పర్యటనలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా నాయకులు పోతిన మహేష్,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు,రావిరమ, బడే కోమలి,తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,చవ్వాకుల కోటేష్‌బాబు,తదితరులు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి నేర్పిన పాఠం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : భారతీయ సంస్కృతి, సాంప్రదాయా విధానంలో మహిళలను గౌరవించుకోవడం అనేది అనాధిగా వస్తున్న ఆచారమని బ్రాహ్మణ పరిషత్ ముందస్తుగా మహిళా దినోత్సవ సత్కార కార్యక్రమాలను ఎంతో ఉన్నతంగా ఏర్పాటు చేయడం ముదావహమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని ముల్పూరు సుబ్రమణ్యశాస్త్రి కళ్యాణ మండపంలో ఆదివారం బ్రాహ్మణ పరిషత్ తెనాలి ఆపన్న ప్రదీప బ్రాహ్మణ సేవా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నతమైన రంగాల్లో రాణిస్తున్న బ్రాహ్మణ మహిళామ్మ తల్లులను మేటి మహిళ సత్కార కార్యక్రమంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న సైకాలజిస్టు దూరవాసుల శర్వాణి మాట్లాడుతూ మహిళల హక్కులు, అవసరాలు, వాటిని నెరవేర్చుకోవడానికి ప్రస్తుత సమాజంలో లభిస్తున్న అవకాశాలను గురించి క్లుప్తంగా వివరించారు. ఆత్మీయ అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విశేషంగా రాణిస్తున్న బ్రాహ్మణ సంఘీయ మహిళా మణులను బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ముందస్తుగా సత్కరించడం అభినందనీయమన్నారు. గడచిన మూడు దశాబ్దాలుగా సమాజంలో మహిళలు తాము ఎంచుకున్న రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా రాణిస్తున్నారని, ఇదొక శుభపరిణామన్నారు. భారతీయ సంస్కృతిలో ముఖ్యంగా హిందూ సాంప్రదాయంలో మహిళలకు లభించే గౌరవం ఎంతో ఉన్నతమైందన్నారు. తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబంలో ప్రతి ఒక్కరితో ఆత్మీయ సంబంధాలను ఏర్పర్చుకుని వారి శ్రయోభివృద్ధికి పాటుపడే మహిళల పట్ల మహోన్నతమైన గౌరవ భావం ఉంటుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మహిళా సాధికారత దిశగా అనేక రంగాల్లో విశేషమైనటువంటి అవకాశాలను మహిళలకు కల్పిస్తున్నారని అన్నారు. దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్‌శర్మ మాట్లాడుతూ రాజకీయంగా బ్రాహ్మణ సమాజం ఎదిగేందుకు ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను విశదీకరించారు. ఇదే సభలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో కుటుంబంలో మహిళ ప్రాధాన్యతను తమదైన శైలిలో వివరించారు. అనంతరం ఎంపిక చేసిన మహిళలను ఘనంగా సత్కరించారు. సహస్ర చంద్రదర్శన పావనమూర్తిగా అవధానుల హిమగిరిబాల, ధర్మవరం కౌన్సిలర్ తీర్థాల స్వర్ణలత, తెనాలికి చెందిన న్యాయవాది భాగవతుల లలితా శారద, పంచాయితీరాజ్‌లో విధులు నిర్వహించే వలివేటి ఉమ, ఎపి పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ కుప్పం ప్రసూన, త్రిపురారిభట్ల సత్యజ్ఞానప్రసూనాంబ, విజయనగరం కౌన్సిలర్ ద్వాదసి సుమతి, నర్సాపూర్ కౌన్సిలర్ కస్తూరి ఇందిరా దేవి, దూళిపాళ్ళ రాజ్యలక్ష్మీ, రాష్ట్ర మహిళా విభాగం ఎపిబివస్‌ఎస్‌ఎస్ అధ్యక్షురాలు నిక్కలశైలజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముళ్ళగురి కౌసల్య, కోశాధికారి దూపాటి శ్రీదేవిలను మేటి మహిళలుగా ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో మామిళ్ళపల్లి పూర్ణయ్యదీక్షితులు, ప్రెస్ అకాడమీ డైరెక్టర్ నిమ్మరాజు చలపతిరావు, బ్రాహ్మణ పరిషత్ కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

కొలకలూరులో డొక్కా మాణిక్యవరప్రసాద్ జన్మదిన వేడుకలు

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : వైఎస్ఆర్‌సిపి నాయకులు డొక్కా మాణిక్యవరప్రసాద్ జన్మదిన వేడుకలను ఆదివారం మండంలోని కొలకలూరు గ్రామంలో మాదిగ సంఘీయులు ఘనంగా నిర్వహించారు. మాణిక్యవరప్రసాద్ తమ సామాజిక వర్గంలో జన్మించడం తమ పూర్వజన్మ సుకృతమని సాహితీ రత్న ప్రజ్ఞాచారి ఈ సందర్భంగా అన్నారు. కఠోరశ్రమ, నిస్వార్థమైన రాజకీయ సేవలు అందిస్తూ ఎన్నో ఉన్నతమైనటువంటి పదవులకు మాణిక్యవరప్రసాద్ వన్నె తెచ్చారని, ఇక ముందు కూడా మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహిస్తారని ఆకాంక్షించారు. బాబు గజ్జివన్‌రామ్ రీడింగ్ రూమ్ ఆవరణలో మధురకవి నూతక్కి అబ్రహం శత జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సుద్దపల్లి ప్రశాంత్, గొరికపూడి నిఖిల్, సిద్దెల ఇమ్మానియేలు, సుద్దపల్లి యెహువా, ఉన్నం రాజశేఖర్, సన్నీ, ఉన్నం అక్కయ్య, నూతక్కి స్వరాజ్, అవినాష్, లంకా మహేష్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

5న ఢిల్లీలో జరిగే మహా సంఘర్షణ సభను జయప్రదం చేయాలి

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : దేశానికి వెన్నెముక రైతంటూ ప్రసంగాలకే పరిమితమవుతున్న పాలకుల తీరును ఎండగడుతూ అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని 4వ లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక కర్షక, మహా సంఘర్షణ ర్యాలీ ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నేపథ్యంలో ఆ ర్యాలీని జయప్రదం చేయాలంటూ ఆదివారం మండలంలోని జగ్గడిగుంటపాలెంలో రైతు సంఘ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 65శాతం ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ పరం చేసేందుకు తెచ్చిన మూడు నల్ల చట్టాలులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ దుందుడుకు విధానాలకు వ్యతిరేకంగా రైతు సంఘాలు కార్మిక వర్గం చేపట్టేఈ మహా ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దన సాంబశివరావు, తాతి వెంకటేశ్వర్లు, కరేటి వెంకట రమణ, దొడ్డక మల్లిఖార్జునరావు, తట్టుకూళ్ళ రవీంద్ర, బసవ శంకరరావు, దొడ్డక నాగేశ్వరరావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చింతలపాటి మంజులకు ఎన్టీఆర్ పురస్కారం

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఎన్టీఆర్ సినీ రంగంలో చేపట్టిన సంస్కరణలు అనే అంశంపై డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, మాధల కోటేశ్వరరావులు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ రేడియో ఆర్టిస్టు, డాక్టర్ చింతలపాటి మంజులను ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, ఉమ్మలనేని ధర్మారావు, సిఎస్ శ్రీనివాస్, సూరపనేని అనురాధ, రావూరి లక్ష్మీప్రసన్న, రమేష్‌కుమార్, మధు, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు క్యాన్సర్ వ్యాధులపై మెగా వైద్య శిబిరం

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : స్థానిక సుల్తానాబాద్‌లోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఆవరణలో ఆదివారం మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని డాక్టర్ శారద ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ వ్యాధులు చికిత్స విధానంపై వైద్య మెగా వైద్య శిబిరం ఉచితంగా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్త్రీలకు వచ్చే క్యాన్సర్‌లో ప్రధానంగా రొమ్ము క్యాన్సర్, ముఖద్వార క్యాన్సర్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా నేటికాలమాన పరిస్థితుల్లో తరచుగా సంక్రమించే బిపి, షుగర్ వంటి సమస్యలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమాన్ని కుమార్‌పంప్స్ ఎండి కొత్త సుబ్రమణ్యం, కృష్ణకుమార్, హరికుమార్; శేషుకుమార్, శ్రీనివాస్, సత్యనారాయణలు పర్యవేక్షించారు.

బాపట్ల జిల్లా వార్త

● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: పేద ముస్లిం వర్గాల అభ్యున్నతికి అంజుమన్ కమిటి విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక కబరస్తాన్ వెనుకవైపు ఉన్న ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే కిలారి భూమిపూజ చేశారు. గత 20సంవత్సరాల నుంచి వెనుకవైపు స్థలాన్ని వదిలేశారని, ఇన్ని రోజులకు షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి అడుగులు పడడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు ఇంకా మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణంతో ముస్లింల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పలువురు దాతలు ముందుకు వచ్చి ఎమ్మెల్యే కిలారి చేతుల మీదుగా విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, బొనిగల రాజారావు, గోపిశెట్టి అశోక్‌కుమార్ పలువురు నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

విశ్వజననీగా ప్రేమామృతాన్ని పంచిన జిల్కేలమూడి అమ్మ

బాపట్ల,మార్చి5,ప్రభాతవార్త : విశ్వజననీగా ప్రేమామృతాన్ని పంచిన అమ్మ నడయాడిన ప్రదేశాల్లో అప్పికట్ల గ్రామం ఉండటం విశేషం అని విశ్వజననీ పరిషత్ ట్రస్టీ సభ్యులు ఎం.దినకర్ అన్నారు.మండల పరిదిలోని అప్పికట్ల గ్రామంలో అమ్మ శతజయంతి ఉత్సవాల ను పురస్కరించుకుని ఆదివారం అమ్మశోభాయాత్ర అత్యంత శోభాయమానంగా జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ఎం.దిన కర్ మాట్లాడుతూ నాకున్నది తృప్తిగా తిని ఇతరులకు అదరంగా పెట్టుకో అని డ్రస్సు,అడ్రస్సును బట్టి కాక అకలే అర్హత గా అన్న ం పెట్టమని జిల్లెళ్ళమూడి అందరిల్లు అని పేరు పెట్టి విశ్వజననీగా ప్రేమామృతాన్ని పంచిందన్నారు. అమ్మవారి శోభాయాత్ర అప్పికట్ల పురవీదుల్లో జరిగిందన్నారు. తదనంతరం లలితా సహస్రనామస్తోత్ర పారాయణ చేసే సాయింత్రం 5 గంటలకు అమ్మ శతజయంతి సందేశసభ ను కొండమూది ప్రేమకుమార్ స్వాగత వచనాలు పలికి ప్రారంభించారు.అప్పికట్ల గ్రామ కరణం కొండమూడి రామకృష్ణ జన్మస్థలంలో అమ్మశతజయంతి ఉత్సవాల సందర్భంగా కరణం కుమారులు గ్రామాన్ని మర్చిపోకుండా సభను ఏర్పాటు చేయడం అనందంగా ఉందన్నారు.అనంతరం అమ్మను అ రోజుల్లో దర్శించుకున్న గ్రామ పెద్దలకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అప్పికట్ల గ్రామ సర్పంచ్ రజని, ఇనగంటి గాంధీ,భరతవేణు,మాధవరావు,గ్రామస్థులు కొండముడి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యండేటి

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో యానాదులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యండేటి వెంకట సుబ్బయ్య కోరారు. బాపట్ల జిల్లా మూలపాలెంలో జరిగిన ప్రభుత్వ పథకాలపై అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్టీల్లో అధికభాగమైన యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పారని, అన్నమాట ప్రకారం హామీని నెరవేర్చాలని కోరారు. యానాదులు విద్య, వైద్యం, ఆర్థిక చేయూతనిచ్చే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని కోరారు.యానాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరలో జరగబోయే ఎస్టీ కమీషన్ ఛైర్మన్ పదవిని యానాదులకు కేటాయించాలని కోరారు. సదస్సులో బాపట్ల బ్రహ్మయ్య, రావూరి రాజు, తలపల సాంబయ్య, చౌటూరి రమేష్, కొమరగిరి చెంచయ్య, బొజ్జ వెంకటేష్, కొమరగిరి గోపికృష్ణ, గాదె వెంకటరెడ్డి ఎస్టీ యానాదికాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1983-84, 1984-85బ్యాచ్ పూర్వవిద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం పాఠశాలలో విద్యనభ్యసించి ఎక్కడెక్కడో నివాసం ఉంటున్న వారంతా ఒక్కచోట చేరేసరికి ఎక్కడాలేని ఆనందం, అనురాగం వారిలో పెల్లుబికింది. ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని బాగోగులు తెలుసుకొన్నారు. ఏరా అని సంబోధించుకొంటూ ఉబ్బి తబ్బిబ్బయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. ఈ సందర్భంగా ఆనాడు చదువు చెప్పిన గురువులకు సన్మాన, సత్కారాలు నిర్వహించి గురుభక్తిని చాటుకొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

డొక్కాకు ఎమ్మెల్యే రోశయ్య శుభాకాంక్షలు

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డొక్కాను స్వయంగా కలిసి శాలువాతా సత్కరించి, బొకేలతో గౌరవించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో తులతూగాలని, రానున్న రోజుల్లో మంచి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

లోకేష్‌ను కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్

గురజాల, మార్చి 5 ప్రభాతవార్తః టీడీపీ సీనియర్ నేత, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టీ అధినేత, ప్రముఖ వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్ శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కలిశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో లోకేష్‌ను కలుసుకొని పలు విషయాలపై చర్చించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ లోకేష్ తలపెట్టిన పాదయాత్రలో డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



సాగర్‌మాత ఉత్సవాలకు పటిష్ట భద్రత

: మాచర్ల సి.ఐ. సమీముల్లా

విజయపురిసౌత్, మార్చి 5 ప్రభాతవార్త : మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో ఈ నెల 7,8,9 తేదీలలో జరిగే సాగర్‌మాత ఉత్సవాలకు సుమారు వంద మంది పోలీస్ బలగాలతో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మాచర్ల రూరల్ సి.ఐ. సమీముల్లా ఆదివారం తెలియజేశారు. విజయపురి సౌత్ ఎస్.ఐ. పి.అనీల్ కుమార్‌ెండ్డితో కలిసి సాగర్‌మాత ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సి.ఐ. మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా వాహనాలను గుడి వద్దకు అనుమతించేది లేదన్నారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం జింఖానా గ్రౌండ్ సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్సుల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు. భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసే సమయంలో పుష్కరఘాట్ ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గత ఈతగాళ్లను సిద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయానికి వెళ్ళే ప్రధాన కూడళ్ళలో పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం ఆలయ విచారణ గురువులు పామిశెట్టి బాలసాగర్‌ను కలిసి సాగర్‌మాత ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయన వెంట ఏఎస్ఐ మస్తాన్‌వలి, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా నాగిడి సాంబశివరావు జన్మదిన వేడుకలు

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : మండల పరిధిలోని కొలకలూరు, కంచర్లపాలెం, తెనాలి ప్రాంతాల్లో ఆదివారం అగ్నికుల క్షత్రియ యూత్ ఫోర్స్ జాతీయ అధ్యక్షులు నాగిడి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రకుమార్ మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజాభిమానం చూరగొన్న నేతగా అందరి మన్ననలు పొందుతున్న సాంబశివరావు జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల విశేషంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కిలిగడ్డ అజయ్‌కుమార్, ధనరాజు, అంకరాజు, లక్ష్మారావు, నాగరాజు, ఆనంద్, మహేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జన ఔషధీ పర్యోజన వారోత్సవాల్లో ఉచిత వైద్య శిబిరం

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : స్థానిక ప్రకాశం రోడ్డులోని జన ఔషధీ మందుల షాపు వద్ద ఆదివారం ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన జనఔషధ వారోత్సవాల్లో భాగంగా ఉచిత ప్రజా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ డి.శారద, డాక్టర్ వినీల్, డాక్టర్ రాఘవేంద్రరావు, డాక్టర్ వినయ్, అంజలీ క్రిస్టినా, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తెనాలి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మంగమ్మ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మందులను తక్కువ ధరలకు అందించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జన ఔషధీ దుకాణాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు ఈ దుకాణాల్లో మందులు కొనుగోలు చేయడం ద్వారా కొంత సొమ్ము ఆదా చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 7వ తేది వరకు జన ఔషధ వారోత్సవాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని జనరిక్ మందుల దుకాణాల వద్ద నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుకాణ నిర్వాహకులు దివ్య ఏడుకొండలు, పి.శివశంకరరావు, భార్గవ్, జ్యోతి, పద్మావతి, రమాదేవి, అఖిల్ పాల్గొన్నారు.

గంజాయి అక్రమంగా రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు

కొల్లిపర,మార్చి 5 ప్రభాతవార్త: గంజాయి అక్రమంగా రవాణా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ రవీంద్రరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని అనుమానిత ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ గంజాయిని ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే పోలీస్‌స్టేషనులో పిర్యాదు చేయాలన్నారు.గంజాయి అమ్మిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

సీబీఐ వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి

రాష్ట్ర తెలుగురైతు రాష్ట్ర కార్యాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,మార్చి 5 ప్రభాతవార్త: వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని రాష్ట్ర తెలుగురైతు రాష్ట్ర కార్యాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ ప్రచురణ చేసిన జగనామర రక్ష చరిత్ర బహిరంగం అనే పుస్తకాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు విడుదల చేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వివేకా హత్య జరిగిన రోజు గుండెపోటుగా తొలుత నమ్మించే ప్రయత్నం చేసి వీలుకాక హత్యగా బయటి ప్రపంచానికి తెలియజేసారన్నారు,.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆరిమండ వెంకటరెడ్డి,కొల్లి కోటిరెడ్డి,కంచర్ల అమృతరాజు,ఆరే శేఖర్,షేక్ రఫీ,తాతా ఆంజనేయులు,కోటా మార్కండేయులు,టీడీపీ వెంకటరెడ్డి,కోమటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపరలో కన్నుల పండువగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

కొల్లిపర,మార్చి 5 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా ఆదివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు.ఉదయం 9 గంటలకు స్వామి వార్లకు పుష్పోత్సవము వంటి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలు చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వసుపు,కుంకుమ,గాజులను అమ్మవారికి సమర్పించారు.భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు.ఆలయం విద్యుత్‌దీపాలతో దగదగ మెరిసింది.ఆయా కార్యక్రమాలకు భీమవరపు శివకోటిరెడ్డి,సుజాత దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు.కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు,పెనుమర్తి వెంకటరమణశర్మ,పోగుల రామలింగేశ్వరశర్మ,చిలుకూరు వెంకటేశ్వరశర్మ,కలువకొల్లు వీరభద్రయ్య,భక్తులు పాల్గొన్నారు.

పలాండు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

రొంపిచర్లలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

రొంపిచర్ల, మార్చి 5 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రొంపిచర్ల లో పర్యటించారు. మండలంలోని గోగులపాడులో ఆయన పర్యటించి పార్టీ నాయకులు దావులూరి అంజయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డికి ఘనంగా దావులూరి అంజయ్య సన్మానం చేశారు. అదే విధంగా పార్టీ నాయకులకు స్వాగతం పలికి వారిని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా పార్టీలోనూ విభేదాలు, అసంతృప్తులు సహజమన్నారు. గత రెండు సంవత్సరాలుగా పార్టీ నాయకులు అంజయ్య పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉంటున్నారని ఆయనను తిరిగి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిల్లి ఓబుల్‌రెడ్డి, పచ్చవ రవీంద్ర, ఒద్దుల సుబ్బారెడ్డి, అన్నెం పున్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో దొంగల ముఠా హల్‌చల్

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : పట్టణంలో దొంగల ముఠా ఆదివారం తెల్లవారుజామున హల్‌చల్ చేసింది. ముఠా సభ్యులు ప్రధానంగా అపార్ట్‌మెంట్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రకాష్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ వద్ద ఉన్న సాయిసుకృతి టవర్స్‌లో లోపలికి వెళ్ళాడు. గేట్లు దూకి అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించాడు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న వాహనాల పార్కింగ్ స్థలాల్లో వారు కలియతిరిగారు. లిఫ్ట్ వద్దకు వెళ్ళి పైకి వెళ్ళేందుకు ప్రయత్నించారు. అపార్ట్‌మెంట్ నుండి చిన్న వస్తువులను తమ వెంట తీసుకెళ్ళారు. అయితే ముసుగులు ధరించి గుర్తు పట్టకుండా ప్రత్యేకమైన డ్రస్‌కోడ్‌ను ధరించినట్లు సిసిపుటేజ్ కెమేరాలలో నమోదైంది. కాగా చోరీకి ప్రయత్నించిన వారు ఖచ్చితంగా బయట నుంచి వచ్చిన ముఠా సభ్యులని భావిస్తున్నారు. రెక్కీ నిర్వహించి ఇటువంటి వారు దొంగతనాలకు పాల్పడతారని చెప్తున్నారు. దొంగల ముఠా సమాచారాన్ని పోలీసులకు అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచుతామని పోలీసులు తెలిపారు. అయితే ఎల్లప్పుడు రద్దీగా ఉండే ప్రకాష్‌నగర్‌లోని స్టేషన్‌రోడ్డులో ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఈ సంఘటన జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు ట్రస్ట్ ఆర్థిక సహాయం

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : బొల్లు రాజేశ్వరి - కృష్ణారావు చారిటబుల్ ట్రస్ట్ ఆదివారం బిటెక్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ వైస్ ఛైర్మన్ బొల్లు వెంకటేశ్వర్లు, సభ్యులు మార్లపాటి రామకృష్ణ, జాస్తి గోపాలకృష్ణ, పోపూరి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ళం హరినాథ్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్న మండం ఉషశ్రీ పేద కుటుంబానికి చెందినవారని తెలిపారు. ఆమె ఇంజనీరింగ్ విద్య కోసం రూ.20 వేలను ట్రస్ట్ తరపున స్కాలర్‌షిప్‌గా అందించామని ట్రస్ట్ వైస్ ఛైర్మన్ బొల్లు వెంకటేశ్వర్లు తెలియజేశారు. విద్యార్థిని ఉషశ్రీ, వారి కుటుంబసభ్యులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మండల ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్

కారంపూడి, మార్చి 5 ప్రభాతవార్తః గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జోసఫ్‌కుమార్ అన్నారు. ఆదివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. బోర్లను మరమ్మతులు చేయించి నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. నీటిని వృదా చేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు అందని గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు సహకారంతో మండలంలో రెండు వాటర్‌ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కారంపూడి తండా, రామాపురంతండాలలో ఎంపీ నిధులతో వాటర్‌ప్లాంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, హౌసింగ్ ఏఈ జయరావు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న టీడీపీ నేతలు

కారంపూడి, మార్చి 5 ప్రభాతవార్తః తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో టీడీపీ మండల నేతలు ఆదివారం పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా పీలేరులో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేష్‌ను కలిశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ మండల నాయకుడు కర్ణా అమర సైదారావులు పాల్గొన్నారు. పార్టీకి అండగా ఉంటూ పార్టీ చేపట్టే కార్యక్రమాలు విజయవంతం చేస్తామన్నారు. పాదయాత్రలో అడపా నాగేంద్ర, నిజాముద్దీన్, మాధవ్, శివశంకర్, గంధం కోటేశ్వరరావు, పెండ్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కష్టించేతత్వం ఉన్న నేత బాలస్వామిరెడ్డి

మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్తః కష్టించితత్వం ఉన్న వ్యక్తి చవ్వా బాలస్వామిరెడ్డి అని పలువురు కొనియాడారు. వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షునిగా బాలస్వామిరెడ్డి ఎన్నికకావడంతో శనివారం రాత్రి పట్టణం లోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో రెడ్డిజన సేవా సమితి సభ్యులు ఆయన్ను దుశ్శాలువలు, పూలమాలలతో సన్మానించారు. బాలస్వామిరెడ్డి క్రమ శిక్షణ గల కార్యకర్తగా సిద్ధాంతాన్ని నమ్ముకొని ఎదిగిన నేత అని మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, కోటిరెడ్డి, రాజశేఖరరెడ్డి, రెడ్డి జన సేవా సమితి అధ్యక్షుడు వెన్నా వెంకటరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, రఘురామిరెడ్డి, పి వెంకటరెడ్డి, సొంఠిరెడ్డి నాగిరెడ్డి, గిరివర్ధనరెడ్డి, చెన్నకేశవరెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి : ఎస్‌టియుఏపి

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టియుఏపి కృషి చేస్తుందని నాయకులు ఎల్.వి.రామిరెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నాయకులు రామిరెడ్డి పాల్గొని మాట్లాడారు. సరెండర్ లివ్‌లు, ఎమౌంట్ గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉంచడం అన్యాయమన్నారు. ప్రావిడెంట్ ఫండ్ నిధి జమ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎంలకు డిడిఓ అధికారాలు ఇవ్వాలన్నారు. నాయకులు ఎస్ఎం సుభాని, గంగాధర్‌బాబు, బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను వేధించడం తగదన్నారు. డిసెంబర్ నెల వరకు పాఠ్య పుస్తకాలను ఇస్తూ సిలబస్ పూర్తి కాలేదని ఒత్తిడి చేయడం సమంజసం కాదన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు నుండి ఉపాధ్యాయులను తప్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రజీతే, పెదబాబు, కరిముల్లా, ఏమండీ, ఆంజనేయులు, అక్కయ్య, భీష్మారావు, రాజశేఖర్, రాఘవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 మంది ఉపాధ్యాయినులను సన్మానించారు.

మెడికల్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : మెడికల్ క్యాంప్‌లను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి వైద్యశాల, రోటరీక్లబ్, డాక్టర్ రాధాసుందర్ మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రామిరెడ్డిపేటలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ కంటి చూపు ఎంతో ప్రధానమైందన్నారు. ఉదయం నిద్ర లేచిన సమయం నుండి తిరిగి నిద్రపోయే వరకు ఏ పని చేయాలన్నా కంటి చూపు ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. కుల,మతాలకు అతీతంగా రోటరీక్లబ్ ఇటువంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరంలో మొత్తం 400 మందికి పరీక్షలు నిర్వహించి 110 మందిని శుక్లముల ఆపరేషన్‌లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు, నెల్లూరి సూపర్ స్పెషలిటీ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ నెల్లూరి సురేష్, ప్రముఖులు కె.పి.రంగారావు, జిల్లా అధికారి ఎ.భువనేశ్వరి, డాక్టర్ జి.శోభారాణి, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పోపూరి గోపాలకృష్ణమూర్తి, ఇ.ఎం.స్వామి, మూరబోయిన శ్రీనివాసరావు, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కపలవాయి రాజేంద్రప్రసాద్, పి.అచ్యుత్, ఎస్.కె.జిలానీమాలిక్, కపలవాయి రమేష్‌చంద్రదత్, పురుషోత్తం రాజా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

నరసరావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం డిసిసి అధ్యక్షులు జి.అలెగ్జాండర్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాధాకృష్ణ, యల్లమందారెడ్డి, చంద్రపాల్, వేదాద్రి, మూర్తి, శ్రీరాములురెడ్డి, భాష, కృష్ణ, ప్రసన్న, విజయలక్ష్మి, నాగాంజనేయులు, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ కమిటీలను బలోపేతం చేసేందుకు సమావేశం నిర్వహించామన్నారు. భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించామన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ లేదు : టిడిపి

నరసరావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త : పట్టణంలోని పారిశుద్ధ్యంపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎటువంటి శ్రద్ధ లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలో పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక 2వ వార్డులోని ఐలాబజార్, గుంటూరు రోడ్డు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పారిశుద్ధ్యం గురించి వైకాపా నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం పన్నులతో ప్రజలను దోచుకుంటుందని విమర్శించారు. పారిశుద్ధ్యంపై హడావుడిగా అధికారపార్టీ నాయకులు, అధికారులు ఫోటోలకు ఫోజులిస్తున్నారని ఎద్దేవ చేశారు. అమ్మఒడి వంటి పథకాలపై ప్రభుత్వం మాట తప్పిందని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబు, శివ, శేఖర్, పూర్ణచంద్రరావు, సురేష్ పాల్గొన్నారు.

హిందూ స్కూల్‌లో ప్రపంచ చిరుధాన్యాల మేళా

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : పట్టణంలోని హిందూస్కూల్‌లో ప్రపంచ చిరుధాన్యాల మేళా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్యామ్‌ప్రసాద్ ఆయన సతీమణి భాగ్యలక్ష్మి, జిల్లా కలెక్టర్ సతీమణి లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరుధాన్యాల వంటకాలను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ ఏడాది ప్రపంచ చిరుధాన్యాల సంవత్సరంగా దేశ ప్రధాని మోడీ ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పి.వి.రావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు, శివసాయికృష్ణ, ప్రిన్సిపాల్ మానస, డైరెక్టర్ శివప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో డాక్టర్ అరవింద్‌బాబు మాటామంతి కార్యక్రమం

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : నియోజకవర్గంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాలనపై స్థానికులను కలిసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్థానిక సమస్యలను వ్యాపారులు, మహిళలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులతో కలిసి టీ తాగి ఆయన మోర్ సెంటర్‌లో పర్యటించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను అమాంతంగా పెంచిందన్నారు. ఏది కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. ప్రజలపై భారాలు వైకాపా పాలనలో అమాంతంగా పెరిగాయన్నారు. మధ్యతరగతి ప్రజలతో పాటు రైతులు ఏ మాత్రం సంతోషంగా లేరన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. అన్నివర్గాల ప్రజలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. భూ మాఫియా, ఇసుక మాఫియా, మైనింగ్, మద్యం, కల్తీ వ్యాపారాలు చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా బోటిమీద ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ

ఈపూరు,మార్చి5,ప్రభాతవార్త: మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బోటిమీద ప్రసన్నాంజనేయ స్వామి తిరున ాళ్ల ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి విడుదల రజిని, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయస్వామి చిత్రపటం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ప్రార్థించారు. వారి వెంట మండల వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

మక్కెన మల్లిఖార్జునరావు ప్రత్యేక పూజలు..... ఈపూరు గ్రామంలోని శ్రీ బోటిమీద ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు మక్కెనకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. స్వామివారి ఆశీర్వాలు గ్రామస్తులపై, ప్రజలపై ఉండాలని మక్కెన స్వామివారిని కోరారు. మక్కెన పలువురు నేతలు, అభిమానులు ఉన్నారు.

జీ.వీ ఆంజనేయులు ప్రత్యేక పూజలు..... పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఈపూరు బోటిమీద ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వేద మంత్రాలతో, పూర్ణకుంభంతో జీ.వీకి స్వాగతం పలికారు. పూలమాలలు,శాలువాతో జీ.వీని సన్మానించారు. స్వామివారి జా ్ఞపికను జీ.వీకి అందజేశారు. అనంతరం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అల్పాహార స్టాల్స్‌ను జీ.వీ ప్రారంభించారు. ఉచితంగా పులిహోర, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన వెంట మండల తెదేపా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతి కళామండలి కార్యవర్గ సమావేశం

సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : ప్రగతి కళామండలి కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు నూతలపాటి సాంబయ్య సూచనల మేరకు మాట్లాడారు. ఆయన సూచనల మేరకు కళామండలి 73వ వార్షికోత్సవం ఏప్రిల్ నెల 30వతేదీన నిర్వహించేందుకు తీర్మానించారు. కార్యక్రమ వివరాలను తర్వాత వివరిస్తానని ప్రగతి కళామండలి అధ్యక్షులు కంబాల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

తారక రామా సాగర్ నిర్మాణం అద్భుతం

- సినీనటులు నారా రోహిత్

సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : తారక రామా సాగర్ నిర్మాణం ఒక అద్భుతమని సినీనటులు నారా రోహిత్ అన్నారు. ఆదివారం నారా రోహిత్ పట్టణంలో ని తారక రామా సాగర్‌ను సందర్శించారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణలో ఆయన పాల్గొన్నారు. శాసనసభాపతిగా ఉన్న సమయంలో మాజీ సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సాగర్‌ను ఏర్పాటు చేసినట్లు యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ తెలిపారు. డాక్టర్ కోడెల అంటే ఎన్టీఆర్‌కు ఎంతో అనుభవం ఉందని తెలియజేశారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా నారా రోహిత్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న కాశీనగర్ 1947

సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో శ్రీ గణేష్ దేవి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై రాయదుర్గం రమాదేవి రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తూ నిర్మిస్తున్న కాశీనగర్ 1947 సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. సెంటిమెంట్ ఆధ్యాత్మిక చైతన్యంతో ఉన్న చిత్రాన్ని కంటెపూడి శివాలయం, బాసులింగారెడ్డి, వేంపాటి శ్రీనివాసరెడ్డి గృహాలలో షూటింగ్ సన్నివేశాలను నిర్మిస్తున్నారు. పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి ముందుగా టెంకాయ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. ప్రముఖ నటులు జెన్ని, కెవిఎల్ నరసింహారావు, దిలీప్ రాథోడ్, ఆరోహి, రాయదుర్గం, రమాదేవిరెడ్డి, వల్లెం చెన్నకేశవనాయుడు, షేక్.సుభాని, ఓంకార్ నటిస్తున్నారు. కథ, మాటలు, దర్శకత్వం చిత్తజల్లు ప్రసాద్, జి.కృష్ణనాయుడు, మురళీకృష్ణ, సంగీతం లక్ష్మణసాఈయి, పాటలు జి.సీతారామచౌదరి, రఘుబాబు, ఫైట్స్ హుస్సేన్ బాయ్, కొరియోగ్రాఫర్ బండ్ల రామారావులు ఈ చిత్రాన్ని ఉగాదికి రిలీజ్ చేస్తున్నామన్నారు.

అద్దె చెల్లించలేదని ఆర్‌బికేకి తాళం వేసిన యజమాని

పెదకూరపాడు, మార్చి 5 ప్రభాతవార్త : అద్దె చెల్లించలేదని ఆర్‌బికే కు తాళం వేసిన సంఘటన లగడపాడులో నెలకొంది. నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో రైతు భరోసా కేంద్రానికి ఇంటి యజమాని మైనేని వెంకటేశ్వరరావు తాళం వేశారు. అద్దె చెల్లిస్తే కానీ తాళం తీసేది లేదని తేల్చి చెప్పారు. నెలకు రూ.4400ల చొప్పున అద్దెకిస్తూ రెండు సంవత్సరాల కాలానికి వెంకటేశ్వరరావు వ్యవసాయశాఖతో ఒప్పందం చేసుకున్నారు. అధికారులు రెండు సంవత్సరాలుగా అద్దె చెల్లించలేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

బెల్లంకొండ, మార్చి 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని బెల్లంకొండ రోడ్డు వద్ద ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకుంది. బైక్ పై వస్తున్న ఇద్దరు యువకులను సత్తెనపల్లి వైపు నుండి వస్తున్న లారీ ఢీ కొనడంతో నందిరాజుపాలెం గ్రామానికి చెందిన నూతన పార్టీ వెంకటేశ్వర్లు (24) అక్కడికక్కడే మృతిచెందగా అదే బైక్‌పై ఉన్న చౌటపాపాయపాలెం గ్రామానికి చెందిన మోటిపల్లి నరసింహారావు తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను చికిత్స నిమిత్తం 108 సహాయంతో సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు వెంకటేశ్వర్లుకు సంవత్సరం క్రితం వివాహం జరిగింది. వృత్తి రీత్యా బేకరీలో పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

అచ్చంపేట, మార్చి 5 ప్రభాతవార్త : ఎస్‌టియు 76వ మధ్యంతర కౌన్సిల్ సమావేశాలు ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగాయి. ఈ సందర్భంగా ఎస్‌టియు పల్నాడు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట, క్రోసూరు మండల టీచర్లు స్వరూపరాణి, అంజలిదేవి, విజయ నిర్మలాలను ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పెద్దబాబు, ప్రధాన కార్యదర్శి చంద్రజిత్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పి.వెంకటేశ్వరరావు, జిల్లా బాధ్యులు భానుమూర్తి, ఏరియా కార్యదర్శి రాఘవ, ఎస్టీయూ అచ్చంపేట అధ్యక్షులు జి.గంగయ్య, ప్రధాన కార్యదర్శి వి.వీరవాసు, రామకోటయ్య, పూర్ణచంద్రరావు, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడాలి -పనిచేయకపోతే చర్యలు తప్పవు

: సమీక్షా సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి5, ప్రభాతవార్త:

ప్రజా సమస్యలపై నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ప్రజలకు అండగా ఉండాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం తన నివాసంలో జరిగిన 32,33వ వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, ఓటర్లజాబితాలో మార్పులు,చేర్పులు, పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన చర్యలపై క్లస్టర్ ఇన్‌చార్జిలతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి తీసుకున్న ప్రతి ఒక్క నాయకుడు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాడకపోతే ఉపయోగంలేదని ఘాటుగా వ్యాఖ్యానిం చారు. ఎవరెవరు ఏం పనిచేస్తున్నారో తనకు మొత్తం తెలుసునని, పదవులు వస్తేనే పనిచేస్తాం అనటం సరికాదని తెలిపారు. పనిచేస్తే పదవులు కోరకుండానే వస్తాయ న్నారు. ప్రజా సమస్యలపై మరింత దూకుడుగా పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, 12వ క్లస్టర్ ఇన్‌చార్జి జంగా వినాయకరావు, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షుడు అవ్వారు బసవయ , యూనిట్ ఇన్‌చార్జి మరియు134వ బూత్ కన్వీనర్ ఇసగంటి జగదీష్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు అవ్వారు లక్ష్మణ్, అవ్వారు నాగరాజు, బిట్రా బ్రహ్మం, బిట్రా శ్రీదేవి,33వ వార్డు ఇనగంటి బెంజిమెన్,బూత్ కన్వీనర్లు మూకిరి సతీష్, కొండెపాటి రమేష్, దాసరి సురేష్, పార్టీ సీనియర్ నాయకులు షాలెం రాజు, అన్నలదాసు తులసమ్మ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బొల్లినేని పూర్ణచంద్రరావు చిత్రపటానికి ఘననివాళి

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: అడిషనల్ డైరక్టర్ ఆఫ్ హెల్త్, విశ్రాంత డిఎంహెచ్ఓ, డాక్టర్ బొల్లినేని పూర్ణచంద్రరావు గారి సంస్మరణ సభ ఆదివారం గుంటూరు నగరంలోని సిద్ధార్థ గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ శాసనసభ్యుడు, ఎంఎల్‌సి అభ్యర్థి, కృష్ణ,ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి పార్టీ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని డాక్టర్ బొల్లినేని పూర్ణచంద్రరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

వరుపుల రాజా మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు

- మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి5, ప్రభాతవార్త:

తూర్పుగోదావరి జిల్లా కేంద్రసహకారబ్యాంక్ మాజీ ఛైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వరుపుల రాజా హఠాన్మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్నేహశీలి తెలుగుదేశం పార్టీ నాయకుడు వరుపుల రాజా పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

కె మల్లికార్జునరావు (మల్లిబాబు) మృతిపట్ల సంతాపం తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన 25వ వార్డు వాస్తవ్యుడు, టిడిపి సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కుంకలగుంట మల్లికార్జున రావు (మల్లిబాబు) శనివారం స్వర్గస్తులైనారు. కాగా ఆయన మృతిపట్ల మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మల్లిబాబు మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఆదివారం ఉదయం పార్టీ నాయకులు బిట్రా వారి బజార్‌లో ఉన్న మల్లిబాబు నివాసానికి పెద్ద ఎత్తున చేరుకొని ఆయన బౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిరా ్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గు ర్రం నాగపూర్ణచంద్రరావు, పార్టీ సీనియర్ నాయకులు తనుబొద్ది హరిబాబు, అబ్దుల్ మజీద్, మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఇంజనీరింగ్ విద్యార్థికి రూ 10వేలు ఆర్థిక సహాయం అందజేత

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: ఇంజనీరింగ్ చదువుతున్న పట్టణానికి చెందిన డి సాయికిరణ్‌కు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా ఆదివారం రూ 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ధనలక్ష్మి కంపెనీలో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న డి కుమార్ కుమారుడు సాయి కిరణ్ తిరుమల ఇంజనీరింగ్ కాలేజీలో తృతియ సంవత్సరం చదువుతున్నాడు. సాంకేతిక సమస్యవలన ఫీజ్ రీ ఇంబర్స్‌మెంట్ రాని కారణముగా ఫీజ్ కట్టలేని పరిస్థితిలో ఇబ్బంది పడుచున్నారు. విషయం తెలుసు కున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా సాయికిరణ్‌కు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంవి రత్నారెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్నా జన్మదిన వేడుకలు

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: మారె ్కట్ యార్డ్ మాజీ చైర్మన్, వైసిపి నాయకుడు బొల్లెద్దు చిన్నా జన్మదిన వేడుకలను పట్టణంలోని నరసరావుపేటసెంటర్‌లో గల పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహఖాన్, సొసైటి చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలీ తదితరులు పాల్గొని బొల్లెద్దు చిన్నాచే కేక్ కట్‌చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వవార్డు కౌన్సిలర్ యూసఫ్‌ఆలీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ముందస్తు ఆంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె నరేంద్రరెడ్డి పాల్గొని మహిళలకు రాజ్యాంగంలో కల్పించిన రక్షణ తదితర చట్టాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు వివరించారు. న్యాయవాదులు మాట్లాడుతూ గృహహింస, ఫోక్సో తదితర చట్టాలగురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జివిహెచ్ఎస్ ప్రసాద్, మున్సిపల్ స్టాండింగ్ కమిటి న్యాయవాది ఎన్ శ్రీనివాసులు, న్యాయవాదులు మాదాసు భానుప్రసాద్, తోట రాజాంజనేయులు, రాజేష్, పోతుల వెంకట్, వి గణేష్, కట్టా కాళిదాస్, గుంటూరు ఎస్సిహెచ్ ఝాన్సి, తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహసముదాయాలను పరిశీలించిన బిజేపి నాయకులు

చిలకలూరిపేటటౌన్,మార్చి5,ప్రభాతవార్త: పట్టణంలో 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో గృహాలను ఆదివారం బిజేపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహాలకు కనీస వసతులు కూడా లేవని, 4512 గృహాలలో కేవలం 500 గృహాలలో మాత్రమే నివాసం ఉంటున్నారన్నారు. 2272 ఇళ్లను పంపిణీ చేసినట్లు నాయకులు తెలుపుతున్నారని అవన్నీ అవాస్తవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు సింహభాగం విడుదల చేసినప్పటికి కేవలం స్టిక ర్లకే పరిమితం చేశారన్నా రు. రెక్కాడితేగాని డొక్కాడని పేదవాడు అద్దెలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నాడని, నవరత్నాల పేరుతో పేదవాడి నడ్డివిరిచి వైసిపి ప్రభుత్వం ఆటలాడుతున్నదని విమర్శించారు. వెంటనే అన్ని వసతులతో టిడ్కో గృహాలను లబ్దిదారులకు అందచేయాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు గోపిదేశి అశోక్, ఎ డేవిడ్ దండా వెంకట శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరావుకు రూ 50వేలు ఆర్థిక సహాయం అందజేత

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: పట్టణంలోని వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయంలో బాపట్ల మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన బండారు ఉమామహేశ్వర రావుకు బెంగుళూరులో ఈనెల 11వతేదీనుండి 18వ తేదీవరకు జరగనున్న అంతర్జాతీయ త్రోబాల్ పోటీలలో పాల్గొనేందుకు రూ 50వేలు ఆర్థిక సహాయాన్ని ఎపి సమైక్య వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల అంజమ్మ కుమారుడు శివగణేష్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్యలు అందచేశారు.ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు శివయ్య మాట్లాడుతూ పోటీలలో విజయం సాధించాలని, భవిష్యత్తులో కూడా ఎన్నో విజయాలు సాధించాలని ఉమామహేశ్వరరావును కోరారు. ఈ కార య్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరి సురేష్‌బాబు, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు కుంచం శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరిక్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పేదవిద్యార్థికి రూ20వేలు ఆర్థిక సహాయం

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: రోటరీక్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థికి రూ 20వేలు ఆర్థికసహాయాన్ని అందించారు. ఎన్ఆర్ఐ కాలేజిలో షేక్ ఫరూఖ్ బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కాగా పేద విద్యార్థి ఫరూక్ కు రోటరీక్లబ్ సభ్యుడు ఎండి యూసుఫ్‌ఆలీ ఫీజ్ నిమిత్తం రూ20వేల రూపాయిలను ఆదివారం రోటరిక్ల్బ్ లో జరిగిన కార్య క్రమంలో అందచేశారు. ఈ కార్య క్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, గోగినేని నాగేశ్వరరావు, హరిదాసుల శ్రీనివాసరావు, గొట్టిపాటి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

నేడు శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి తిరునాళ్ల

యడ్లపాడు, మార్చి 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఫీస్కాన్‌పేట పంచాయితీ పరిధిలోని సంగం గోపాల పురం గ్రామ సమీపంలో కొండలలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి 32వ తిరునాల ఈ నెల 6వ తేది సోమవారం జరుపనున్నట్లు అలయ నిర్వాహక కమిటి తెలుపుతుంది. పురాతన చరిత్ర కలిగిన ప్రాంతములో కొండమీద కొండలలో వెలసిన ఈ స్వామికి ప్రతిసంవత్సరం క్రమం తప్పకుండా ఈ ప్రాంత వాసులు తిరునాల నిర్వహించుతున్నారు. పరిసర ప్రాంత వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి స్వామిని దర్శించుకొనుటకు భక్తులు భారీగా తరలి వస్తారు. ఈ తిరునాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా స్థానిక పంచాయితీ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

రెండు వందల సంవత్సరాల పురాతన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాలు

..నాడు రాజుల పాలనలో ప్రాచుర్యం పొందినవి..నవాబుల కాలంలో కనుమరుగైనవి

..పరిసర ప్రాతాల గ్రామస్తులు నేడు పూర్వవైభవం తెస్తున్నారు

చెంఫీజ్‌కాన్‌పేట (యడ్లపాడు) మార్చి 5, ప్రభాతవార్త :

పురాతన చరిత్ర కలిగిన ప్రాంతము కొండవీడు. ఇక్కడ ఎందరో రాజులు, నవాబులు, బ్రిటీష్‌వారు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. అనాడు ఈ ప్రాంతాల్లో అనేక దేవాలయాలు నిర్మించి భక్తి శ్రద్ధలతో పూజించే వారని నేడు వారు నిర్మించిన దేవాలయాలను చూస్తే తెలిసిపోతున్నది. ఎక్కడో కొండలలోని మారు మూల ప్రాంతములలో వారు దేవాలయాలను నిర్మించారు. రాజుల పాలన అంతరించి నవాబుల పాలనలో ఇక్కడి దేవాలయాలను విచ్ఛిన్నం కాకుండా అప్పటి ప్రజలు విగ్రహమూర్తులను భూమిలో బద్రపరిచారు. నేడు వారు బద్ర పరచిన దేవాలయాలు ఒకొక్కటిగా బయట పడుతున్న మాటవాస్తవం.

అటువంటి కొవకు చెందిన దేవాలయాలు మండల పరిదిలోని గోపాలపురం గ్రామసమీపంలో ఉన్న శ్రీ ప్రస్నాంజనేయస్వామి దేవాలయం, మరోకటి చెంఫీజ్‌కాన్‌పేట గ్రామసమీపంలో రెండు కొండల మధ్యనున్న దేవాలయం పూలలోద్ది ప్రస్నాంజనేయస్వామి. వీరి ఇరువురిని గతంలో ప్రాచుర్యంలో ఉన్న పేరు దొంగలగుడి అంజనేయస్వామి. వెనుక ఈ ప్రాంతములో సరిఅయిన రహదారులు లేక పోవటంతో ఇక్కడ దోంగలు దేవాలయాలను అశ్రయాలుగా చేసుకోని దొంగతనాలు నిర్వహించి, ఇక్కడకు వచ్చి దేవాలయంలో పంచు కోనేవారని పూర్వీకులు తెలుపుతున్నారు. ఈ ప్రాతాలల్లో గుప్తనిధ్దులు దోరుకుతాయాని సుదూర ప్రాంతానుండి వచ్చి కొందరు త్రవ్వకాలు గతంలో నిర్వహించేవారని పరిసర ప్రాంత వాసులు అంటున్నారు. కాలక్రమేణా కొందరు సాధువులు ఈ దేవాలయాలను అశ్రయాలగా చేసుకొని పూజించారని వారు గతించిన తదుపరి సుమారు 60 సంవత్సరాలనుండి పరిసర గ్రామమైన సోలస గ్రామస్తుడు గౌడకులస్తుడు నాగయ్య స్వామి వారికి చిన్న దేవాలయాన్ని నిర్మించారని అంటున్నారు. అయన తదనంతరం అదేగ్రామానికి చెందిన శిరిగిరి అంజిరెడ్డి కుటుంబీకులు, మర్రి వెంకటేశ్వర్లు కుటుంబీకులు గత 35 సంవత్సరాల నుండి దేవాలయం వద్ద భారీగా తిరుణాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ అనవాయితీని పోనియ్య కుండా సోలస గ్రామస్తులు మద్దూరి భస్కరరెడ్డి, వీరారెడ్డి, చెంఫీజ్‌కాన్‌పేట గ్రామస్తులు బశల శివరామకృష్ణ, ధూళిపాళ వెంకటేశ్వర్లు, గోపాలపురం గ్రామస్తులు తిరుణాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బక్తులు కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా ఈ ప్రాంతములో పేరుగడించారు. తిరుణాల కార్యక్రమం ఈ నెల 6వ తేది జరగ నున్నది. చుట్టు ప్రక్కల పది గ్రామాల నుండే కాకుండా సుదూర ప్రాంతా నుండి భక్తులు అశేషంగా స్వామి వారిని తదర్శించు కోని అయన సన్నిధిలోనే పొంగళ్ళు పొంగించి స్వామివారికి సమర్పించి అనంతరం జరిగే తిరుణాల కార్యక్రమాలలో పాల్గొంటారు.

కార్పొరేట్ కాషాయ మనువాద ఫాసిజాన్ని అరికట్టాలి

గుంటూరు కల్చరల్, మార్చి 5,ప్రభాతవార్త :

ఆర్ఎస్ఎస్ బిజేపి కార్పొరేట్ కాషాయ మనువాద ఫాసినిజాన్ని అరికట్టడానికి ఫాసినిజాన్ని వ్యక్తులు సంస్థలు ఐక్యం కావాలని,బ్రాహ్మణిజం క్యాపిటలిజం ఈ దేశంలోని శ్రామిక కులాలకు మైనార్టీ మతాలకు బద్ధశత్రువు అని, ఈ మనువాద ఫాసినిజాన్ని ఓడించడం అంటే రాజ్యాధికారం నుంచి తొలగించడం సామాజిక సాంస్కృతిక ఆధ్యాత్మిక రంగాల్లో బ్రాహ్మణిజాన్ని తుదముట్టించడం ఈ బహుత్తర కార్యాన్ని సాధించడానికి ఫాసిజాన్ని వ్యతిరేకించే శక్తులన్నీ ఏకమై జాతీయస్థాయిలో విశాలమైన ఐక్యవేదికను ఏర్పాటుచేయాలని భారత్ బచావో ఉమ్మడి గుంటూరు జిల్లా సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ ఎం.ఎఫ్ గోపినాథ్ పేర్కొన్నారు. భారత్ బచావో ఉమ్మడి గుంటూరు జిల్లా సదస్సు జరిపిన విధంగా (గ్రామస్థాయి నుండి)గల్లీ నుంచి ఢిల్లీవరకు ఏర ్పాటుచేసి ప్రజలను చైతన్యపరిచి దేశాన్ని రక్షించుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే వారందరూ విడివిడిగా (పాయలు పాయలుగా) ఉన్నవారంతా ఒక ప్రవాహం లా మారి ఫాసిస్టు దుష్టశక్తుల నుండి దేశద్రోహుల నుండి ఈ భారతదేశాన్ని కాపాడాలని వ క్త ంచేశారు.మరో ముఖ్యఅతిధి వీక్షణం మాసపత్రిక సంపాదకులు మాట్ల్లాడుతూ ఈ దేశంలో కులాలను మతాలను అడ్డుకపెట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టి కార్పొరేట్ శక్తులను మనువాదాన్ని ముందుపెట్టి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ఆర్ఎస్ఎస్ బిజేపి చేస్తున్న ఫాసిజాన్ని గుర్తెరిగి ప్రజాస్వామ్యవాదులు సామాజిక న్యాయం కోరే ప్రతిఒక్కరూ అప్రమత ్తంగా ఉండాలని సూచించారు.మనువాదాన్ని ఆధారంగా చేసుకొని మతోన్మాద శక్తులు వారికి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చి కొత్తగా ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని అది ప్రజలకు పెద్ద పెనుముప్పని తెలిపారు.బ్రిటిష్ సామ్రాజ్య వలస దోపిడి,న నిరంకుశత్వం ఆదిపత్యం నియంతృత్వ పాలన పోయి ప్రజాస్వామ్య పాలన ఏర్పడాలంటే ఈదేశంలోని సరైన దేశభక్తులు ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద శక్తులు కులాలాకు మతాలకు అతీతంగా దళిత గిరిజన బహుజన మైనార్టీ శక్తులు మరియు అన్ని రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా సంఘటిత శక్తిగా ఏర ్పడి భారత్ బచావో అనే నినాదాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.భారత్ బచావో ఉమ్మడి గుంటూరు జిల్లా సదస్సు స్థానిక మల్లయ్య లింగం భవనం గుంటూరులో ఆదివారం సదస్సు కన్వీనర్ కోలా నవజ్యోతి అధ్యక్షతన నిర్వహించటమైంది.మరో ముఖ్యఅతిధి విశ్రాంత అధ్యాపకులు విన్సెంట్ పాల్ మాట్లాడుతూ భారతదేశంలోని మహిళలు ప్రస్తుత పరిస్థితి ఫాసిజంపై అనర్గళంగా లోతైన అంశాన్ని ప్రసంగించారు.భారత్ బచావో గుంటూరు జిల్లా సదస్సుకి సీనియర్ నేతలు కె.రామిరెడ్డి,ఎన్వి నరసింహారావు పర్యవేక్షించారు.కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావు,ముస్లీం ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ జియాఫూర్ రెహ్మాన్,సామాజిక తత్వవేత్త డాక్టర్ అంజయ్య,ద్రవిధ సమ్మేళనం చైర్మన్ ఆకురాతి మురళీకృష్ణ,సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్,జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుల వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విరసం రాష్ట్ర నాయకుల సి.ఎస్.ఆర్.ప్రసాద్,కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ,జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు,అఖిలభారత షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు అందేశ్యామ్,ప్రగతి నారీశక్తి రాష్ట్ర నాయకురాలు పొట్లూరి దేవి,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి రామ్‌దేవ్,పికేఎస్ రాష్ట్ర నాయకుడు డి.సుధాకర్ పోతురాజు,పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక ఎన్ రాజు,జన విజా ్ఞన వేదిక బి.కోటేశ్వరారవు,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాసా ్వమి,నూర్‌భాషా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి బిసి మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు ప్రజా కళామండలి యు.నాగేశ్వరరావు, గని అనేక దళిత బిసి ప్రజాసంఘాల రాజకీయ పార్టీల నేతలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

డొక్కా మరిన్నీ ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త :

దళిత, బహుజనుల అభ్యున్నతే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న మాజీమంత్రి డొక్కామాణిక్య వరప్రసాద్ జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ ఆకాంక్షించారు.ఆదివారం ఉదయం వైసీపీ జిల్లా అధ్యక్షులు,మాజీ మంత్రి,శాసనమండలి సభ్యులు,డొక్కా మాణిక్య వరప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కృష్ణనగర్‌లోని డొక్కా కార్యాలయంలో ఏర ్పాటుచేసిన కార్యక్రమంలో పాగళ్ళ ప్రకాష్ ఆధ్వర్యంలో భీమ్ భారత్ ప్రతినిధులు డొక్కాకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఏపి ఫార్మా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

గుంటూరు, మార్చి 5,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ఫార్మా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం పట్టాభిపురంలోని నార్త్‌క్లబ్‌లో డి.ఆర్.కె.గోపాల్,బండా శశిధర్ పర్యవేక్షణలో వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. 2023-2024 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఎస్ రాజశేఖర్ అధ్యక్షత వహించారు.నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఎం.సాంబశివరావు,ఉపాధ్యక్షులుగా పి.ఎల్.వెంకటేశ్వరరావు,కార్యదర్శిగా శివరామకృష్ణ,సంయుక్త కార్యదర్శిగా జగదీష్‌రెడ్డి,కోశాధికారిగా బి.రవికాంత్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణం

గుంటూరు కల్చరల్, మార్చి 5,ప్రభాతవార్త :

స్థానిక అర ండలోపేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత ్సవాలు ఆదివారం నుండి గురువారం వరకు నిర ్వహిసు ్తన్న క్రమంలో ఆదివారం ఉదయం ఆలయ ప్రధానాచార్యులు మర్రిపాటి ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో శ్రీచక్రాభిషేకాలు,నిత్యపూజలు అనంతరం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణం కనుల పండువగా జరిగింది.తొలుత కళ్యాణంలో గణపతి పూజ,పుణ్యాహ వాచనం, కలశస్థపన, రక్షాధారణ, నవగ్రహారాధన, ప్రవర, సుముహూర్తం, మాంగల్య పూజ వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న దంపతులచే ఆచార్యులు మంత్రర్థాలను వివరిస్తూ కనుల పండువగా కళ్యాణాన్ని నిర్వహించారు.విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణమూర్తులకు పుష్పాభిషేకం నిర్వహించారు.మహాహారతి,మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు,పేదలకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ ప్రతిరోజు కళ్యాణ అమ్మవార్లకు కుంకుమపూజ సువాసినులచే నిర్వహిస్తున్నామన్నారు.అమ్మవార్ల కళ్యాణంలో భాగంగా సోమవారం ఉదయం విద్యాలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజు రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా విశేష నక్షత్రహారతి ఉంటుందని,భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి,స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

తిరువూరు (ఎస్సీ) ఎమ్మెల్యే సీటుపై ముగ్గురు మహిళా నాయకమణుల చూపు

ఎ కొండూరు, మార్చి 5, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు (ఎస్సీ) నియోజకవర్గం నుండి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరువూరు అసెంబ్లీ సీటు ప్రస్తుత హై కమాండ్ కేటాయిస్తే పోటీలో మాజీ ఎమ్మెల్యే దిరివం పద్మజ్యోతి, ఏపి లిడ్‌క్యాప్ డైరెక్టర్ మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు రంగారావు మనవరాలు కోనేరు సత్యప్రియ, టిడిపి నుండి మాజీ ఎమ్మెల్యే ఎస్.స్వామిదాస్ సతీమణి సు

ఇండోనేసియాలో భారీ అగ్నిప్రమాదం

ఇద్దరు పిల్లులు సహా 16 మంది దుర్మరణం

జకార్తా, మార్చి 5: ఇండోనేషియా రాజధాని జకార్తాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా 16 మందికిపైగా అగ్నికి ఆహుతి అయ్యారు. 50 మందికి పైగానే తీవ్రంగా గాయపడ్డారని అగ్నిమాపక దళ చీఫ్ సత్రియాడి గుణవన్ చెప్పారు. శుక్రవారం రాత్రి పెర్టామినా ప్రభుత్వం నిర్వహించే ఓ ఫ్యూయెల్ స్టోరేజ్‌లో మంటలు ఎగిసిపడి ఈ ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడి శరవేగంగా చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించాయి. స్థానికులు ఆర్తనాలు చేస్తూ తమ ప్రాణాలు రక్షించుకునేందుకు యత్నించారు. ఈ ప్రమాదం కారణంగా ఇంధన డిపో సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేసుకుని అగ్నిమాపక సిబ్బంది పలువురిని రక్షించారు. ప్రమాద తీవ్రత కారణంగా మృతుల సంఖ్య మరింతగా పెరిగేలా కనిపిస్తోంది. మంటలను అదుపు చేయడానికి 50కిపైగా అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగాయి. పరిస్థితి అదుపులోకి రావడానికి గంటల తరబడి సమయం పట్టింది. మిలిటరీ చీఫ్ అబ్దురచ్‌మన్ స్వయంగా దగ్గరుంచి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నది. జకార్తా ఇంధన డిపోలో 2009, 2014 సంవత్సరాల్లో రెండు అగ్నిప్రమాదాలు సంభవించాయి. 2021లో పశ్చిమ జావాలోని బలోంగన్ రిఫైనరీలో భారీ మంటలు చెలరేగాయి.

అయోధ్యలో ధన్నీపుర్ మసీదు నిర్మాణానికి అనుమతి

అయోధ్య, మార్చి 5: బాబ్రీ మసీదు – రామజన్మభూమి వివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా అయోధ్యలో దన్నీపుర్ మసీదు నిర్మాణానికి అయోధ్య అభివృద్ధి అథారిటీ' తుది ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ సర్కారు ఇచ్చిన అయిదు ఎకరాల స్థలంలో ఓ మసీదు, ఆసుపత్రి, పరిశోధన సంస్థ, గ్రంథాలయం, సామూహిక వంటశాల నిర్మాణాలు చేపడతారు. ఇండో-ఇస్లామిక్ కల్చరల్ ఫౌండేషన్ (ఐఐసిఎఫ్) ట్రస్టు ఆధ్వర్యంలో వీటిని నిర్మిస్తారు. స్థలమార్పిడి సమస్యతోపాటు మరికొన్ని అభ్యంతరాల కారణంగా ఈ ప్రక్రియ గత రెండేళ్లుగా ఆలస్యమవుతూ వస్తోంది. "శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో అయోధ్య మసీదు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపాము. శాఖాపరమైన లాంఛనాలు పూర్తయ్యాక మంజూరైన ప్లాన్‌ను రెండు రోజుల్లోన్ల ఇండో - ఇస్లామిక్ ట్రస్టుకు అందజేస్తాం" అని అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్‌దయాళ్ తెలిపారు. ఏప్రిల్ 21తో రంజాన్ నెల ముగిశాక ట్రస్టు సమావేశమై మసీదు నిర్మాణం ప్రారంభ తేదీని నిర్ణయిస్తుంది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 2021లో ఇప్పటికే శంకుస్థాపన రాయి వేశాము" అని ఐఐసీఎఫ్ కార్యదర్శి అతహర్ హుసేన్ వెల్లడించారు. కొత్త నిర్మాణానికి శైలిపరంగా బాబ్రీ మసీదుతో పోలికఉండదు కానీ, విస్తీర్ణంలో అంతకంటే పెద్దగా ఉంటుందన్నారు. అయోధ్య రామాలయానికి ఇది 22 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

పాక్ మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు రంగం సిద్ధం

లాహోర్, మార్చి 5: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆదివారం మధ్యాహ్నం లాహోర్‌లోని జమాన్ పార్క్‌లో ఉన్న ఆయన నివాసం వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. తోషాఖానా కేసులో ఖాన్‌ను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పిటిఐ కార్యకర్తలు అక్కడికి భారీ సంఖ్యలో చేరుకొని అడ్డుకునేందుకు ప్రయత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఇమ్రాన్‌ఖాన్ ప్రసంగించారు. షెహబాజ్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడకపోతే దేశం బానిసగా మారుతుందన్నారు. అవినీతికి పాల్పడి అరెస్ట్ కావాల్సిన నేతను ప్రధానిని చేయడం వల్లే తమ దేశం దీనస్థితికి (అడుక్కుతినే స్థితికి) చేరిందన్నారు.

తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ఖాన్‌కు ఇస్లామాబాద్ అడిషనల్ సెషన్స్ జడ్జి జాఫర్ ఇక్బాల్ నాన్‌బెయిలెబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఫిబ్రవరి 28న ఈ వారెంట్ జారీ అయింది. కోర్టుకు గైర్హాజరు అవుతున్నందున ఖాన్‌కు ఈ వారెంట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. షెహబాజ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాన్ హయాంలో జరిగిన అవినీతిపై కూపీ లాగడం ప్రారంభించింది. ఖాన్ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీ పర్యటనలు జరిపినపుడు వచ్చిన బహుమతులను అమ్ముకున్నారన్న ఆరోపణలున్నాయి. ఆ బహుమతులను పాక్ చట్టాల ప్రకారం తోషాఖానాలో జమ చేయాలి. అలా చేయలేదన్నది ఖాన్‌పై ఆరోపణ. ఈ కేసులో ఖాన్‌ను మూడుసార్లు పిలిచినా హాజరు కాలేదని కోర్టు ఆయనకు నాన్‌బెయిలెబుల్ వారెంట్ జారీ చేసింది. ఖాన్‌ను మార్చి 7 వరకల్లా కోర్టు ఎదుట హాజరుపరచాలని ఆదేశించింది. ఖాన్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లేందుకే పోలీసులు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. తాము ఖాళీ చేతులతో వెళ్లేది లేదని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు చెప్పినట్లు తెలుస్తోంది.ఓవేళ ఖాన్‌ను అరెస్ట్‌చేస్తే నిరసనల్ని మరింత ఉధృతం చేస్తామని పార్టీ శ్రేణులు హెచ్చరించాయి.

ఇంటి వద్దకు భారీగా చేరుకున్న పోలీసులు

అరెస్ట్‌ను అడ్డుకుంటామన్న కార్యకర్తలు..ఉద్రిక్తత

హనీమూన్ కోసం వెళ్లిన నవజంటను సముద్రం మధ్యలో వదిలేసిన పర్యాటక ఏజెన్సీ

రూ.40 కోట్ల పరిహారం కోరుతూ కోర్టుకెక్కిన జంట

వాషింగ్టన్, మార్చి 5: హనీమూన్ కోసం వెళ్లిన ఓ కొత్త జంటను ఓ పర్యాటక ఏజెన్సీ సముద్రం మధ్యలోనే వదిలేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అమెరికాకు చెందిన ఆ జంట ఎలాగోలా సముద్రం మధ్య నుంచి ఈదుకుంటూ ఒడ్డుకు చేరింది. తమ ప్రాణాలతో చెలగాటమాడిన పర్యాటక ఏజెన్సీని రూ. 40 కోట్ల భారీ పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టును ఆశ్రయించింది..

కాలిఫోర్నియాకు చెందిన ఎలిజెబెత్ వెబ్‌స్టర్, అలెగ్జాండర్ బర్కుల్‌లు 2021లో పెళ్లి చేసుకున్నారు. హవాయి దీవుల్లోని లనాయ్ ప్రాంతానికి హనీమూన్ వెళ్లాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. సెయిల్ మౌయా అనే పర్యాటక ఏజెన్సీని అందుకు సంప్రదించారు. సెప్టెంబర్ 2021లో టూర్‌కు వెళ్లారు. డైవింగ్ మాస్కులు, స్విమ్ సూట్ ధరించి సముద్ర గర్భంలోకి బయలుదేరారు. దాదాపు 44మంది ప్రయాణీకులను తీసుకెళ్లిన పడవను ఓ చోట నిలిపారు. ఈతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పిన బోట్ కెప్టెన్ ఎక్కడికి, ఎంత సమయంలోపు తిరిగి రావాలో మాత్రం స్పష్టం చేయలేదు. ఓ గంటసేపు నీటిలో గడిపిన ఆ దంపతులు సముద్రంలో అలజడిని గమనించారు. దాంతో, 15 నిమిషాలపాటు ఈదుకుంటూ పడవ దగ్గరకు చేరుకునేందుకు యత్నించగా..ఆ పడవ దూరంగా వెళ్లినట్లు అర్థమైంది. దానిని అందుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దాంతో, ప్రాణాలకు తెగించి ఈదుకుంటూ అతికష్టంమీద ఒడ్డుకు చేరుకోగలిగారు. మధ్యలో ఓ చోట నీరసం ఆవహించగా..ఐలాండ్‌లో నివసించే ఓ వ్యక్తి సాయం చేసినట్లు తెలిపారు. తాము ఆ సమయంలో ఎంతో మానసిక వేదనకు, భయాందోళనకు గురయ్యామని ఆ జంట పేర్కొంది. తమను ఒంటరిగా వదిలేసిన టూర్ ఏజెన్సీపై ఈ యేడాది ఫిబ్రవరి 23న కోర్టులో దావా వేశారు. తమ ప్రాణాలకు ముప్పు కలిగేలా వ్యవహరించిన ట్రావెల్ ఏజెన్సీ నుంచి 5 మిలియన్ డాలర్లు (రూ.40 కోట్లు) ఇప్పించాలని కోర్టును కోరారు.

విఐటిలో ముగిసిన 'ఐటోపియా-2023'

క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం

ప్రసంగిస్తున్న పివి సింధు

చెన్నై, మార్చి 5 ప్రభాతవార్త : వీఐటీ ఎపిలో ఐటోపియా-2023' క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండుసార్లు బ్యాడ్మింటన్‌లో ఒలింపిక్ పథకాలు సాధించిన పద్మభూషణ్ పి.వి.సింధు హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా క్రీడలలో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకడమిక్స్ మరియు స్పోర్ట్స్‌కు సమాన ప్రాముఖ్యత ఇవ్వాలని, జీవితంలో రెండూ ముఖ్యమైనవి కాబట్టి విద్యార్థులు అకడమిక్స్, స్పోర్ట్స్ రెండింటిపై దృష్టి పెట్టాలని అన్నారు. క్రీడలు మనల్ని శారీరకంగా దృఢంగా చేస్తాయని, శారీరక ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనదని తెలిపారు. నేను బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఎంబీఏ పూర్తిచేశానని అన్నారు. ఐటో పియా- 2023 క్రీడా విజేతలను ఆమెఅభినందించారు. విద్యార్థులు కెరీర్‌లో రాణించడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పి.వి.సింధు తండ్రి పి.వి.రమణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. విఐటీ-ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్‌డాక్టర్ కోటారెడ్డిమాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రీడలు కీలక పాత్రపోషి స్తాయని, విద్యార్థులు తమనైపుణ్యాలను పెం పొందించుకోవడానికి చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ఇక్కడి ప్రజలు మంచివారు, ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది

ఉత్తరాది కార్మికులకు తమిళనాడు గవర్నర్ భరోసా

చెన్నై, మార్చి 5: ఉత్తరాది రాష్ట్రాల నుంచి తమిళనాడుకు వచ్చిన వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి కావడం కలకలం రేపింది. దాంతో, బీహార్‌లాంటి రాష్ట్రాల నుంచి వలస వచ్చి తమిళనాడులో ఉంటున్న కార్మికుల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తమిళ నాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఇప్పటికే బీహార్ ముఖ్యమంత్రితో మాట్లాడి వివరణ ఇచ్చారు. ఇదే అంశంపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి స్పందించారు. తమిళనాడు ప్రజలు మంచివారని, స్నేహపూర్వ కంగా ఉంటారని ఉత్తరాది కార్మికులకు భరోసా ఇచ్చారు. ఉత్తరాది రాష్ట్రాల నుంచి తమిళనాడులో ఉంటున్న కార్మికులు ఎలాంటి భయాందోళనలకు గురి కావొద్దని, వారి రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. గవర్నర్ తరఫున తమిళనాడు రాజ్‌భవన్ ఈమేరకు ట్వీట్‌చేసింది. బీహార్‌తోపాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వలసకార్మికులపై తమిళనాడులో దాడులు జరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరలైన వీడియోలతో భయానక పరిస్థితి నెలకొంది. దాంతో, తమిళనాడు సిఎం స్టాలిన్‌కు బీహార్ సిఎం నితీశ్‌కుమార్ ఫోన్ చేసి పరిస్థితిపై ఆరా తీశారు. తమ రాష్ట్ర కార్మికులకు భద్రత కల్పించాలని స్టాలిన్‌ను నితీశ్ కోరారు.అయితే, వైరల్ అయిన వీడియోలు తమ రాష్ట్రానికి చెందినవి కావని స్టాలిన్ తెలిపారు.ఈ నేపథ్యంలో వదంతులు సృష్టించిన ఇద్దరు హిందీ పత్రికల జర్నలిస్టులపై కేసులునమోదు చేసినట్లుతమిళనాడు అధికారులు తెలిపారు.

విమానంలో తోటి ప్రయాణికుడిపై మూత్ర విసర్జన

ఈసారి అమెరికన్ ఎయిర్‌లైన్స్‌లో..

న్యూఢిల్లీ, మార్చి 5 : ఎయిరిండియా మూత్ర విసర్జన ఘటన మరువకముందే అమెరికన్ ఎయిర్‌లైన్స్‌లో అదే తరహాలో మరో ఘటన వెలుగు చూసింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఓ ప్రయాణీకుడు పక్కనే కూర్చున్న మరో వ్యక్తిపై మూత్ర విసర్జనకు పాల్పడ్డాడు. ఎఎ 292 నెంబర్ విమానంలో ఈ ఘటన జరిగింది. ఈ విమానం శుక్రవారం రాత్రి 9..16కు న్యూయార్క్‌లో బయలుదేరింది. దాదాపు 14 గంటలు ప్రయాణించి ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ ఘటనలో నిందితుడు అమెరికాలోని ఓ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థి అని గుర్తించారు. మూత్రం పోసే సమయంలో అతడు తాగిన మైకంలో నిద్రమత్తులో ఉన్నట్లు చెబుతున్నారు. ఆ మూత్రం పక్కనే ఉన్న తనపై పడినట్లు తోటి ప్రయాణీకుడు వెంటనే విమాన సిబ్బందికి తెలియజేశాడు. ఆ తర్వాత నిందితుడు క్షమాపణ చెప్పడంతో బాధితుడు మనసు మార్చుకొని పోలీసుల దాకా తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. అయితే, విమాన సిబ్బంది మాత్రం ఈ విషయాన్ని వెంటనే పైలట్ ద్వారా ఇందిరాగాంధీ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ దృష్టికి తీసుకెళ్లారు. మూత్ర విసర్జన చేసిన భారత విద్యార్థిని భవిష్యత్‌లో తమ విమానాల్లో అనుమతించబోమని అమెరికన్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. మూత్ర విసర్జనే కాకుండా అంతకుముందు ఆ విద్యార్థి తమ సిబ్బందితో వాగ్వాదానికి దిగినట్లు పేర్కొంది.

కులాంతర వివాహం చేసుకున్న జంటకు రూ.6 లక్షలు జరిమానా విధించిన గ్రామ పెద్దలు

చామరాజనగర్, మార్చి 5: కులాంతర వివాహం చేసుకున్న ఓ జంటకు గ్రామ పెద్దలు రూ.6 లక్షల జరిమానా విధించిన ఘటన కర్నాటకలో జరిగింది. చామరాజనగర్ జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న ఓ జంటను గ్రామ పెద్దలు తమ గ్రామం నుంచి బహిష్కరించడంతోపాటు రూ.6 లక్షల జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కునగల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు వేరే కులం అమ్మాయిని ప్రేమించి కుటుంబ పెద్దల అంగీకారంతో ఐదేళ్ల క్రితమే వివాహం చేసుకున్నాడు. అయితే, ఇద్దరూ వేర్వేరు కులాలకు చెందినవారని గ్రామ పెద్దలకు ఇటీవలే తెలియడంతో వారి పట్ల అమానుషంగా వ్యవహరించారు. దాంతో, ఆ జంట మార్చి 1న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఉప్పరశెట్టి కులానికి చెందిన గోవిందరాజు..మాండ్యాకు చెందిన శ్వేత అనే దళిత యువతిని ప్రేమించాడు. ఇరు కుటుంబాల అంగీకారంతో ఈ జంట ఐదేళ్ల క్రితమే రిజిస్టర్డ్ మ్యారేజ్ చేసుకుంది. అయితే, వారిద్దరూ వేర్వేరు కులాలకు చెందినవారని ఇటీవలి వరకూ గ్రామస్థులకు తెలియదు. ఓ సందర్భంలో శ్వేత తాను దళిత కులానికి చెందిన వ్యక్తినని ఒకరితో చెప్పడంతో..అది గ్రామమంతా తెలిసింది. దాంతో, ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ పెద్దలు ఈ యేడాది ఫిబ్రవరి 23న సమావేశం ఏర్పాటు చేసి..వారి తల్లిదండ్రులను పిలిపించారు. రూ.3 లక్షల జరిమానా చెల్లించాలంటూ హుకుం జారీచేశారు. దాంతో, గోవిందరాజు తమ గ్రామంలోని 12మందిపై కేసు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దలు జరిమానాను రెట్టింపు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.6 లక్షలు జరిమానా చెల్లించడంతోపాటు గ్రామం నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని అధికారులు తెలిపారు.

టాయిలెట్‌లో రూ.2 కోట్ల విలువైన బంగారు కడ్డీలు!

న్యూఢిల్లీ, మార్చి 5: టాయిలెట్‌లో రూ.2 కోట్ల విలువ చేసే బంగారు కడ్డీలు కనిపించడం కలకలం సృష్టించింది. ఈ ఘటన ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఆదివారం చోటుచేసుకుంది. ఎయిర్‌పోర్టు అధికారులు ఆగి ఉన్న విమానాన్ని తనిఖీ చేస్తుండగా..వాష్‌రూంలో సింక్‌కు దిగువన టేప్‌తో అతికించిన బూడిద రంగు పర్సు కనిపించింది. దాంతో, వెంటనే అధికారులు ఆ పర్సును స్వాధీనం చేసుకొని చూడగా..అందులో మూడు వేల గ్రాముల బరువున్న బంగారు కడ్డీలు లభించాయి. వాటి విలువ రూ.2 కోట్లపైనే ఉంటుందని అధికారులు తెలిపారు. దీనిపై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఒక్కరోజులో కరోనా కేసులు 324, మృతులు జీరో

దేశంలో మొత్తం బాధితులు

4,46,87,820

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి5: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 324కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,87,820కి చేరిందని కేంద్రఆరోగ్య,కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,41,54, 254 మంది కోలుకోగా 2791 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకుదేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్‌బారినపడి కోలుకుంటున్న వారి(రిక వరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,824కి చేరగా,79,89,127 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,014కి చేరింది.అందులో 67,58,033మంది కోలుకున్నారు. 71,588 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,135కి చేరింది.అందులో 40,33,433 మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,974కి చేరింది. అందులో 35,56,791 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



వైజాగ్ సమ్మిట్‌లో ప్రముఖులతో శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి

శ్రీసిటీ పారిశ్రామికవాడలో మరో ఐదు కొత్త పరిశ్రమలు

14 ప్లాంట్ల విస్తరణ, 7,075 కోట్ల పెట్టుబడికి ప్రతిపాదనలు

అన్నీ అనుకూలిస్తే ఇంకా 17,500 ఉద్యోగాలు

వైజాగ్ సమ్మిట్‌తో శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో నూతనోత్సాహం

తడ, మార్చి 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా ప్రచారంలో ఉన్న విశాఖపట్నంలో రెండురోజుల గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ఆక్కడికి సుదూరంలో ఉన్న శ్రీసిటీకి నూతనోత్సాహం తీసుకొచ్చింది. వైజాగ్ పారిశ్రామిక సదస్సు కారణంగా శ్రీసిటీ పారిశ్రామికవాడలో కొత్త పరిశ్రమలకు ప్రతిపాదనలు వచ్చాయి. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ 2023లో మరో ఐదు కొత్త పరిశ్రమలకు ప్రతిపాదనలు వచ్చినట్లు శ్రీసిటీ అధికారులు ఆదివారం తెలిపారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలలో 15 ప్లాంట్లు విస్తరించనున్నట్లు కూడా చెప్పారు. విశాఖపట్నం పెట్టుబడుల సదస్సు వేదిక నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో 14 పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభించగా, అందులో సగం అంటే 7 పరిశ్రమలు శ్రీసిటీకి చెందినవి ఉండటం విశేషం. కేంద్ర, రాష్ట్రమంత్రుల సమక్షాన శ్రీసిటీ ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర ప్రముఖులు పెట్టుబడుల ఒప్పంద పత్రాల మార్పిడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎంఒయులపై డాక్టర్ రవీంద్ర రవీంద్ర సన్నారెడ్డి ఆదివారం సంతకాలు చేశారు. చురుకైన విధానాలతో రాష్ట్రంలో బలమైన పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో తిరుపతిజిల్లా శ్రీసిటీ అత్యంత ప్రాధాన్య పెట్టుబడి గమ్యస్థానాలలో ఒకటిగా ఆవిర్భవించిందన్నారు. ఈకారణంగా పెద్దఎత్తున ఉద్యోగాల కల్పనతోపాటు ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడానికి వీలు కలిగిందని రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కల్పన ఆవశ్యకతను గుర్తించి పలు కంపెనీలు ఇక్కడ ప్రజలకు ఉపయోగపడుతున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీకి సంబంధించి వర్చువల్ ప్రారంభోత్సవాలు జరిగిన పరిశ్రమలలో కింబర్లీ క్లార్క్, బ్లూస్టార్ ఉన్నాయి.నిర్మాణంలో ఉన్న డైకిన్ పరిశ్రమ స్కిల్‌డెవలప్‌మెంట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఇవికాకుండా జపాన్, యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దక్షిణ కొరియా, జర్మనీలతో పాటు మన దేశానికి చెందిన కంపెనీలు పెట్టుబడి ప్రతి పాదనలు చేశాయి.వీటిలో లైట్ ఇంజినీరింగ్, ఫార్ములేషన్స్, టెక్స్‌టైల్స్,ఎఫ్ఎంటిజి, కన్జుమర్ డ్యూరబుల్స్ తదితరవి ఉన్నాయి. ఇవన్నీ పూర్తయితే ఏకంగా 7,075కోట్లవిలువైన పెట్టుబడితోపాటు 17,500 ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు.

పుల్వామా అమర జవాన్ల భార్యలకు తీరని అవమానం

కారుణ్య మరణాలకు అనుమతివ్వాలంటూ రాజస్థాన్ గవర్నర్‌కు వినతిపత్రం

జైపూర్, మార్చి 5: పుల్వామా దాడిలో అసువులు బాసిన సిఆర్‌పిఎఫ్ అమరజవాన్ల భార్యలకు తీరని అవమానం ఎదురైంది. తమకు న్యాయం చేయాలని కోరుతూ రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని సాహిద్ స్మారకం వద్ద ధర్నాకు దిగిన ముగ్గురు సిఆర్‌పిఎఫ్ అమర జవాన్ల భార్యల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. రాష్ట్రంలోని అశోక్‌గెహ్లోట్ ప్రభుత్వం ఇంతగా తమను అవమానించడం భరించలేకపోతున్నామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తమకు న్యాయం చేస్తామని మాటిచ్చి నిలబెట్టుకోలేదని వాపోయారు. కారుణ్య మరణాలకు అనుమతించాలని కోరుతూ బాధితులు గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై అమర జవాను భార్య కంటతడి: రాష్ట్ర ప్రభుత్వం తమ గోడును పట్టించుకోకపోవడమే కాకుండా పోలీసు బలగాలతో తమను చెదరగొట్టారని పుల్వామా అమరవీరుడు రోహితేశ్ లంబా భార్య మంజు లంబా (23)వాపోయారు. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్‌కు తమ బాధలు చెప్పుకునేందుకు వెళ్లే ప్రయత్నం చేసినా తమను పట్టించుకోలేదని, ఆ మాత్రం సమయం కూడా ఆయనకు లేదా అని మంజులంబా ప్రశ్నించారు. పోలీసు అధికారులు కనీస గౌరవం కూడా ఇవ్వకుండా తమ పట్ల కరకుగా వ్యవహరించారని ఆమె వాపోయారు. " మేం ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాము. మా పట్ల ఇంత అమర్యాదగా ప్రవర్తించడం ఇది తొలిసారి కూడా కాదు" అని ఆమె అన్నారు. తమ పట్ల దురుసుగా ప్రవర్తించిన రాజస్థాన్ పోలీసులపై ముఖ్యమంత్రి చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రపోలీసు అధికారులు పుల్వామా అమరవీరుల భార్యలను ఈడ్చుకువెళ్తున్న ఫొటోలు కూడా వెలుగు చూశాయి. మరోవైపు అమర వీరుల భార్యలకు న్యాయం చేయాలని కోరుతూ బిజెపి ఎంపి కిరోడిలాల్ మీనా జైపూర్‌లో నిరసన చేపట్టారు.

గవర్నర్‌కు వినతిపత్రం: రాజస్థాన్ ప్రభుత్వం తమ గోడు పట్టించుకోవడం లేదంటూ పుల్వామా అమరవీరుల భార్యలు ముగ్గురు రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలుసుకున్నారు. తమను కారుణ మరణాలకు అనుమతించాలని కోరుతూ ఓ విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేశారు.

ప్రజాసేవకు చిరునామా సామినేని విశ్వనాథం : మంత్రి జోగి రమేష్

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత విశ్వనాథం : కేంద్ర మాజీ మంత్రి ఉమ్మారెడ్డి

జగ్గయ్యపేట, మార్చి 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రంలో జగ్గయ్యపేటకు ప్రత్యేక స్థానం ఉన్నదని, దాదాపు రెండున్న దశాబ్దాలపాటు ప్రజలకు సేవలు అందించిన, ఎందరో యువతకు రాజకీయ ఓనమాలు నేర్పిన నేత సర్దార్ సామినేని విశ్వనాథం అంటూ పలువురు వక్తలు కొనియాడారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలోని గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విశ్వనాథం కాంశ్య విగ్రహాన్ని ఆదివారం నాయకులు ఆవిష్కరించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను-విమలాభాను దంపతులు, రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, మాజీకేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎంఎల్సి తోట త్రిమూర్తులు, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు, నందిగామ, మైలవరం, తిరువూరు ఎంఎల్ఏలు మొండితోక జగన్మోహనరావు, వసంత కృష్ణప్రసాదు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, ప్రపముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్, నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా, యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ ఈకార్యక్రమంలో పాల్గొని విశ్వనాథం చేసిన సేవలను శ్లాఘించారు. దాదాపు 24



దివంగత నేత సామినేని విశ్వనాథం కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్ర మంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మంత్రి జోగి రమేష్, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

సంవత్సరాలపాటు జగ్గయ్యపేట పంచాయితీ సర్పంచ్‌గా పనిచేశారని, మార్కెట్ యార్డు చైర్మన్‌గా, పూర్వ చిల్లకల్లు సమితి అధ్యక్షునిగా విశేషమైన సేవలు అందించిన స్ఫూర్తిప్రదాత విశ్వనాథం అంటూ కీర్తించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ తనకు రాజకీయ భిక్ష పెట్టింది సామినేని వారి కుటుంబమేన్నారు. నియోజకవర్గంలో ఎటుచూసినా ఉదయభాను, విశ్వనాథం చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు. కాగా కార్యక్రమంలో విశ్వనాథం కుమార్తెలు ఉదయ్, జయశ్రీ, చాముండేశ్వరి, ఉదయభాను సతీమణి విమలాభాను, రవిచంద్ సతీమణి రమా, వేల్పుల పద్మకుమారి రవికుమార్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం పెనుగంచిప్రోలు మండలంలోని డ్వాక్రా మహిళలకు ప్రభుత్వవిప్ ఉదయభాను ఆధ్వర్యంలో మంత్రి రమేష్ పొట్టేళ్ళు పంపిణీచేశారు.

ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట:

రాష్ట్రంలో ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆదివారం జగ్గయ్యపేట బాలికల పాఠశాల సమీపంలోని మిట్టగూడెంలో జరిగిన ముదిరాజ్ సంఘ సమావేశంలో ఆయన పాల్గొని ముదిరాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, ముదిరాజుల రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి కృష్ణమోహన్, నాయకులు దువ్వల రమాదేవి రామకృష్ణ, నీలం నరసింహారావు, తేనె కృష్ణ, ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు తేనె కృష్ణసులోచన,నాయకులు కొంగితాల లక్ష్మీపతి, కాటుబోయిన గురునాధం, గరికంటి చెన్నయ్య, అర్వపల్లి నరసింహారావు, కోటయ్య, నాగేంద్రం, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీవివాన్ గ్లోబల్ స్కూలు వార్షికోత్సంలో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తున్న చిన్నారులు

విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు నేర్పాలి

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయ కార్యనిర్వాహక సభ్యులు వై పట్టాభిరామయ్య

జగ్గయ్యపేట, మార్చి 5, ప్రభాతవార్త : భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు నైతిక విలువలను కూడా నేర్పాలని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక సభ్యులు వై పట్టాభిరామయ్య (అబ్బు) ఆకాంక్షించారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీవివాన్ గ్లోబల్ స్కూలు తొలి వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ కీర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న పట్టాభిరామయ్య నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉన్నత స్థానాలను సాధించుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కీర్తి 2022-23 విద్యాసంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన పలు విద్యా విషయాలను, విద్యార్థులు సాధించిన విజయాలు, వారి ప్రతిభాపాటవాలను తలిదండ్రులకు వివరించారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందిస్తూ వారికి పతకాలు, సర్టిఫికెట్లను ప్రధానంచేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శివతాండవం, పల్లెల గొప్పతనం, గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ చేసిన ప్రదర్శనలు, పాశ్చాత్య, జానపద, భక్తి, దేశభక్తి గీతాలాపనలతో ప్రేక్షకులు, శ్రోతలను మంత్ర ముగ్ధుల్ని చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న శ్రీవివాన్ గ్లోబల్ స్కూలు చైర్మన్ ఏ శ్రీనివాస్, అతిథులను గౌరవించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను అభినందించారు.

తీరు మార్చుకోండి..

>> న్నట్లు పేర్కొన్నారు. ఇది మన దేశ ప్రజాస్వామ్య విలువలకు కలిగించడమే తప్ప మరోటి కాదన్నారు. 2014 నుంచి ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరు,వాటి ప్రతిష్ట మసకబారేలా చేసిందని, దీంతో పాటు ఆ సంస్థల స్వయంప్రతిపత్తి,నిస్పాక్షికతపై ప్రశ్నలను లేవనెత్తిందని, వీటిపై భారత ప్రజలకు నానాటికి విశ్వాసం సన్నగిల్లుతూనే ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయమే అత్యున్నతమైనది, వేరే పార్టీ భావజాలానికి అనుకూలంగా ప్రజలు తీర్పు ఇచ్చినప్పుడు ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని గౌరవించి తీరాలని వివక్ష నేతలు పేర్కొన్నారు.

దర్యాప్తు,విచారణల పేరుతో సుదీర్ఘకాలం పాటు ఉద్దేశపూర్వకంగా వేటాడి వెంటాడి ఎటువంటి అధారాలు లేకుండానే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సిబిఐ) ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఫిబ్రవరి 26 అరెస్ట్ చేసిందని, సిసోడియాపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనమని, రాజకీయ కుట్రతో కూడినవని, వారి అక్రమ అరెస్ట్ దేశ వ్యాప్తంగా ప్రజలను ఆగ్రహానికి గురి చేసిందన్నారు. పాఠశాల విద్యలో గొప్ప సంస్కరణలను తీసుకొచ్చిన మనీష్ సిసోడియా ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందారని వారు పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే లక్ష్యంతో చేపట్టే దురుద్దేశ పూర్వక దర్యాపు లేదా చర్య (విచ్-హంట్)కు తార్కాణంగా మనీష్ సిసోడియా అరెస్ట్ నిలిచిందన్నారు. నిరంకుశ బిజెపి పాలనలో, భారతదేశంలో ప్రజాస్వామ్య విలువలకు ముప్పు వాటిల్లిందని అనుమానిస్తున్న ప్రపంచానికి మనీష్ సిసోడియా అక్రమ అరెస్ట్ వారి అనుమానాన్ని నిజం చేసిందన్నారు. నరేంద్రమోడీ పరిపాలనలో 2014 నుంచి దర్యాప్తు సంస్థల చేత కేసులు నమోదు చేసి,అరెస్ట్ చేయబడటం, దాడులకు గురికావడం, విచారించబడిన మొత్తం ప్రముఖ రాజకీయ నాయకుల్లో ఎక్కువగా ప్రతిపక్షానికి చెందినవారే వున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... వీరిలో బిజెపిలో చేరిన ప్రతిపక్ష రాజకీయ నాయకుల కేసుల పరిశోధనలో దర్యాప్తు సంస్థలు సంయమనంతో ఉదారంగా వ్యవహరిస్తున్నాయని విపక్షాల నేతలు ఆరోపించారు.

ఉదాహరణకు 2014,2015 సంవత్సరాల్లో శారదా చిట్ ఫండ్ కుంభకోణం కేసులో కాంగ్రెస్ మాజీ సభ్యుడు,ప్రస్తుతం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వశర్మపై సిబిఐ, ఈడీ విచారణ జరిపాయని, అయితే ఆయన బిజెపిలో చేరిన తర్వాత కేసు దర్యాప్తు నీరుగారిపోయిందని పేర్కొన్నారు. 'నారద స్టింగ్ ఆపరేషన్' కేసులో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసీ) పార్టీకి చెందిన మాజీ నాయకులు సువేందు అధికారి,ముకుల్ రాయ్‌లపై,సిబిఐ,ఈడీలు వెంటాడినప్పటికీ,అసెంబ్లీ ఎన్నికల సమయంలో వారు బిజెపిలో చేరిన తర్వాత ఈ కేసులో ఎలాంటి పురోగతి నమోదు కాలేదన్నారు. ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే మహారాష్ట్రకు చెందిన శ్రీనారాయణ్ రాణేతో సహా అనేక ఉదాహరణలున్నాయని పేర్కొన్నారు. 2014 నుంచి ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం,కేసులు నమోదు చేయడం,అరెస్ట్ చేయడం వంటి సంఘటనలు గణనీయంగా పెరిగాయన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్(రాష్ట్రీయ జనతాదళ్), సంజయ్ రౌత్(శివసేన), ఆజంఖాన్(సమాజ్‌వాదీ పార్టీ), నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్ (ఎన్సీపీ), అభిషేక్ బెనర్జీ(టిఎంసీ) మొదలైన ప్రముఖ ప్రతి పక్షనేతలు కేంద్ర దర్యాప్తు సంస్థలను ఇదే విధంగా ఎదుర్కొన్నారు. ఈ సంఘటనలను పరిశీలిస్తే.... కేంద్రంలోని పాలక వర్గానికి అనుబంధ విభాగాలుగా కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయనే అనుమానం కలుగుతుందన్నారు. ఇలాంటి అనేక సందర్భాలలో నమోదైన కేసులు, అరెస్ట్‌లు వాటి సమయ సందర్భాలను పరిశీలిస్తే ఎన్నికల్లో లబ్ధి పొందడమే లక్ష్యంగా ఈ దాడులు సాగుతున్నాయని, అవి రాజకీయ ప్రేరేపితమైనవని స్పష్టంగా అర్థమౌతున్నదని తెలిపారు.

ప్రతిపక్షాలను అణచివేయడం, అడ్డు తొలగించుకోవడం కోసమే ప్రతిపక్ష పార్టీలకు చెందిన కీలక నేతలను లక్ష్యంగా చేసుకున్నారని,అందుకోసమే బిజెపి కేంద్ర ప్రభుత్వం 'దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరుస్తున్నదన్న ఆరోపణకు బలం చేకూరుస్తున్నదని తెలిపారు.

నరేంద్రమోడీ ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర దర్యాప్తు సంస్థల జాబితా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి మాత్రమే పరిమితం కాలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా నడుస్తూ, దర్యాప్తు సంస్థలు తమ ప్రాధాన్యతలను మార్చుకున్నాయని ఆరోపించారు.

ఎస్‌బిఐ,ఎల్‌ఐసి సంస్థలకు కలిగిన నష్టం గురించి అంతర్జాతీయ ఫోరెన్సిక్ ఆర్థిక పరిశోధన సంస్థ ఒక నివేదిక ప్రచురించిందని తెలిపారు. తమ షేర్ట మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.78.000 కోట్లకు పైగా ఒక నిర్దిష్ట సంస్థలో పెట్టుబడిగా పెట్టడం వల్లనే ఎస్‌బిఐ,ఎల్‌ఐసి సంస్థలు నష్టపోయినట్లు ఆ సంస్థ తన నివేదికలో స్పష్టం చేసిందన్నారు.ప్రజాధనాన్ని దుర్వినియోగప రిచినప్పటికీ,సంబంధిత సంస్థల ఆర్థిక అవకతవ కలపై దర్యాప్తు చేయడానికి కేంద్ర ఏజెన్సీలు ఎం దుకు ముందుకు రావడం లేదు? అని ప్రశ్నించారు. అంతేగాక, దేశ ఫెడరలిజానికి వ్యతిరేకంగా యుద్ధం చేపట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇంకో వ్యవస్థను ఉసిగొల్పుతున్నట్లు ఆనిపిస్తున్నదని పేర్కొన్నారు.

దేశ వ్యాప్తంగా గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్రాల పాలనకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. గవర్నర్లు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశపూర్వకంగా అణగదొక్కుతున్నారని తెలిపారు. బిజెపియేతర పార్టీలు పాలన సాగిస్తున్న తమిళినాడు, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్,పంజాబ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్లు,ఢిల్లీ లెఫ్ట్‌నెంట్ గవర్నర్లు కేంద్రం,రాష్ట్రాల మధ్య విభేదాలను పెంచే వాళ్లుగా,సహకార సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదకారులుగా తయారయ్యారని తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించడంలో కేంద్రం పూర్తిగా వైఫల్యం చెందిందని, అయినప్పటికీ, రాష్ట్రాలు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శిస్తూ రాజ్యాంగ విలువలను పాటిస్తున్నాయని పేర్కొన్నారు.

గవర్నర్ల వ్యవస్థ అనుసరిస్తున్న సమాఖ్య వ్యతిరేక వైఖరి పర్యవ సానంగా,నేడు భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్ర ఏమిటని ప్రశ్నించడం ప్రారంభిం చారని తెలిపారు.

విజయవాడ-హైదరాబాద్ హైవేపై గ్యాస్ సిలెండర్ల లారీకి నిప్పంటుకుని ప్రమాదం

జగ్గయ్యపేట, మార్చి 5, ప్రభాతవార్త : గ్యాస్ సిలెండర్లతో హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీకి నిప్పంటుకోగా డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్న సంఘటన ఒకటి ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి సమీపంలో జరిగింది. శనివారంరాత్రి ఈప్రమాదం జరిగింది. లారీ క్యాబిన్‌లో మంటలు రాగా డ్రైవర్ వెంటనే దిగిపోయి ప్రాణాన్ని రక్షించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న వెంటనే జగ్గయ్యపేట అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదు సంఘటనా స్థలానికి చేరుకుని నిప్పు లారీ వెనుకగల గ్యాస్ సిలెండర్లకు అంటుకోకుండా విశేష పరిశ్రమ చేశారు. మంటలను ఆర్పివేయటంతో ఘోర ప్రమాదం తప్పిపోయింది. లారీలో మంటలు ఎలా వచ్చాయి, అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

తిరుపతమ్మతల్లి దేవస్థానంలో 95 రోజులకు రూ.1.12 కోట్ల ఆదాయం

జగ్గయ్యపేట/పెనుగంచిప్రోలు :ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో గల సుప్రసిద్ధ పెనుగంచిప్రోలు గోపయ్య సమేత తిరుపతమ్మతల్లి దేవస్థానంలో శనివారం అధికారులు హుండీ లెక్కింపు నిర్వహించారు. మొత్తం 95రోజులకు రూ.1,12,92,200ల ఆదాయం సమకూరినట్లు నం దిగామ డివిజన్‌తనిఖీదారు కెవిఅనురాధ తెలిపారు.ఆలయంలోని సాధారణ ఖాతాకు రూ. 1,03,70,560లు, నిత్య అన్నదానం ట్రస్టుకు రూ.9,21,640లు, విదేశీ నగదు 248 డాలర్లు, మిశ్రమ బంగారం 87గ్రాములు, మిశ్రమ వెండి 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు, కెనరా బ్యాంక్ సిబ్బంది సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు.

ప్రీతి ఆత్మహత్యకు అసలు కారణం?

- డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిది..
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మెడికో ప్రీతి ఆత్మహత్య ఎలా జరిగిందో ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో చెప్పాలని, అలాగే డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఈఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఆదివారం జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం, గిర్నితండా గ్రామానికి చెందిన మెడికో ప్రీతి కుటుంబ సభ్యులను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరామర్శించారు. మెడికో ప్రీతి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితుల గురించి బండిసంజయ్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికో ప్రీతి ఘటనపై మంత్రి కేటీఆర్, కేసీఆర్‌లు ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. పనికిమాలిన అంశాలపై ట్వీట్లు చేసే కేటీఆర్ మెడికో ప్రీతి విషయమై ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రీతి డెడ్‌బాడీని నిమ్స్ నుంచి వరంగల్‌కు రహస్యంగా తీసుకరావాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో హోంమంత్రి ఎవరున్నారో తెలియదన్నారు. పాతబస్తీకే హోంమంత్రి పరిమితమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు, మహిళలపై దాడుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కానీ ప్రభుత్వం నుంచి స్పందనలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోజరుగుతున్న ఘటనపై ప్రభుత్వం ఎందుకు సమీక్షలు చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. కాగా, బండిసంజయ్ రాకతో గిర్నితండాలో ప్రీతి ఇంటిదగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండిసంజయ్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ స్థానిక నాయకులు యత్నించగా ఈ క్రమంలో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్, నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు సుధాకర్‌ను బెదిరిస్తున్న తెలంగాణ ఎంపి కోమటిరెడ్డి!

వెంకటరెడ్డి వ్యాఖ్యలతో కలకలం

సోషల్ మీడియాలో ఫోన్ ఆడియో రికార్డు క్లిప్ వైరల్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : ఎప్పుడూ ప్రభుత్వ విధానాలతోపాటు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి, నాయకుల పనితీరుపై విమర్శించే ఎంపి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తాజాగా పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ని, అతని కుమారుడు సహాస్‌ను, ఆసుపత్రిని తన అభిమానులు కూల్చి వేస్తారంటూ, చంపుతారని బెదిరింపులకు పాల్పడడం జిల్లా రాజకీయాల్లో దుమారం రేపుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌ను విమర్శించే బిజెపిలో చేరగా ఆయన అన్న కోమటిరెడ్డి మాత్రం హస్తం పార్టీలోనే ఉంటూ ఆ పార్టీని ఇబ్బందిపెట్టేలా మాట్లాడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఇప్పటివరకు ఆరోపణలు, విమర్శలు మాత్రమే చేసిన కోమటి రెడ్డి తాజాగా చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. పిసిసి ఉపాధ్య క్షుడు చెరుకు సుధాకర్‌ను చంపేందుకు తన అనుచరులు తిరుగుతున్నారని వారం కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమంటూ సుధాకర్ కొడుకు సుహా స్‌కు స్వయంగా ఫోన్‌చేసి హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన ఫోన్‌కాల్ ఆడియో వైరల్‌గా మారింది. కోమటిరెడ్డి ఫోన్‌చేసి ఇష్టమొచ్చినట్లు నోరు పారేసుకున్నారు. సుధాకర్‌ను చంపేందుకు వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారు. నిన్నుచంపుతారు. నీ హాస్పిటల్‌ను కూలగొడుతారు. నేను లక్షల మందిని బతికించాను. వారం దరినీ నేను కంట్రోల్ చేయలేను. వాడు(చెరుకు సుధాకర్) వాడు జైల్లో పెడితే నేను ఒక్కడినే పోయాను. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. ప్రజల్లో తిరిగినా నాపై స్టేట్‌మెంట్ ఇస్తే ఊరుకోం. చంపేయడం ఖాయం అని కోమటిరెడ్డి అల్టిమేటం జారీ చేశారు. కోమటిరెడ్డి బెదిరింపులు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.సుధాకర్‌పై తీవ్రపదజాలంతో దూషించడాన్ని తప్పుబడుతున్నారు.

దుమారం రేపుతున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలు..

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి 60 సీట్లు రావని, హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని కోమటిరెడ్డి అన్నారు. దీంతో ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలవక తప్పదన్నారు. కాంగ్రెస్‌కు ఒంటరిగా 40నుండి50 సీట్లు వస్తాయని తెలిపారు. అయితే కోమటిరెడ్డి వ్యాఖ్యలను చెరుకు సుధాకర్ ఖండించారు. దీంతో ఆగ్రహానికి గురైన కోమటిరెడ్డి, సుహాస్‌కు ఫోన్‌చేసి బెదిరించాడనే ప్రచారం జరుగుతుంది. కాగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో రాజకీయ దుమారం రేగుతోంది. పొత్తులపై కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. పార్టీకి నష్టం కలిగించేలా కోమటిరెడ్డి మరో వివాదంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చస్తారంటూ బెదిరించిన ఆడియో వైరల్ పిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్‌చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతారని వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారని వారం రోజుల్లో చంపేస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఈశాన్య రాష్ట్రాలను మోడీ అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారు

బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: దేశంలో ఈశాన్య రాష్ట్రాలను ప్రధానమంత్రి నరేంద్రమోడి అష్టలక్ష్మి రాష్ట్రాలుగా అభివృద్ధి చేస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం చిన్నచూపు చూసిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా అస్సాం రాజధాని గుహవటిలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల నుంచి తీవ్రవాదాన్ని తొలగించి, వెనుకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధిని కొత్త పరుగులను పెట్టిస్తున్నారన్నారు. అందుకే త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలకు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఏలినంత కాలం మాఫియా, గుండాయిజం రాజ్యామేలితే హిమంత బిశ్వశర్మ వచ్చిన తరువాత దేశభక్తి, అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఇలాంటి నిరాడంబర ముఖ్యమంత్రులు కేవలం బిజెపిలో మాత్రమే ఉన్నారన్నారు. పట్టుదలతో అవినీతి రహిత పారదర్శక పాలన వల్ల భారతదేశం ప్రపంచదేశాలకు మార్గదర్శకంగా మారుతుందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి దేశప్రజలు మోడి నేతృత్వంలో సర్కార్‌ను ఎన్నుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

సర్కారీ గొర్రెల కోసం ఎదురుచూపులు

డబ్బు కట్టి నెలలు గడచినా రాని యూనిట్లు

పెరిగిపోతున్న అప్పులు, వడ్డీల భారం

అసంతృప్తిలో లబ్ధిదారులు

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: తెలంగాణలో గొర్రెల పంపిణీ ఒక ప్రహసనంగా తయారైంది. డబ్బులు కట్టి నెలల తరబడి అయినా యూనిట్ల జాడ మాత్రం కానరావడం లేదు. దీంతో అప్పుల భారం పెరుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్హంటుగా డబ్బులు కట్టాలంటే అందికాడికి అప్పులు తెచ్చి అప్పటి కప్పుడు డీడీలు తీసి ఇచ్చామని, అయినా ఇప్పటి వరకూ గొర్రెలకు అతీగతీ లేకుండా పోయిందని వాపోతున్నారు. గొర్రెల యూనిట్లు ఎప్పుడు ఇస్తారా అని లబ్ధిదారులు ఎదురు చూపులు మాస్తున్నారు. అయితే ఏప్రిల్ తర్వాత గొర్రెలను పంపిణీ చేస్తామని అంటున్నారు పశుసంవర్ధక శాఖ అధికారులు. కాగా రాష్ట్రంలోని 3.50 లక్షల మంది గొర్రెల కాపరులకు 6,125 కోట్ల రూపాయల వ్యయంతో గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు గత ఏడాది పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రకటించారు. ఈ మొత్తం వ్యయంలో లబ్ధిదారుల వాటా కింద ఒక్కొక్కరికి 25 శాతం చొప్పున 1,531.25 కోట్ల రూపాయలు పోను మిగిలిన 4,593.75 కోట్ల రూపాయలను రుణంగా తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకుగాను జాతీయ సహకారాభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) సైతం 4,564 కోట్ల రూపాయల మేర రుణం మంజూరుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోపక్క ఇతర రాష్ట్రాల్లో గొర్రెల ధరలు ప

నాయకపోడ్ ఆదివాసీలకు భూమిహక్కు పత్రాలు ఇవ్వాలి

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కి సిపిఎం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: దండేపల్లి మండలం కోయపోచగూడెంలో అటవీ భూమిని సాగుచేసుకుంటున్న నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలకు భూమిహక్కు పత్రాలను ఇవ్వాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కమిటీ సబ్యులు పి ఆశయ్యతోపాటు సాగుదారులు ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. దండేపల్లి మండలం కోయపోచగూడెంలో 52 నాయకపోడ్ ఆదివాసీ కుటుంబాలు మాకులపేట శివారు సర్వే నంబర్ 25, 26లలోని 150 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 2002 నుంచి సాగుచేసుకుంటున్నారని.. అట్టి భూమిని సాగు చేయకూడదని అటవీ శాఖ అధికారులు పోలీసులతో కలిసి గ్రామంపై దాడి చేసి చిత్రహింసలకు గురిచేశారని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అక్రమ కేసులు పెట్టారని.. మహిళలని కూడా చూడకుండా 12 మందిని ఆదిలాబాద్ జైలులో ఉంచారని ఆందోళన వ్యక్తం చేశారు. వారు జైలు నుంచి విడుదలైన తరువాత తిరిగి అదే భూమిని వారు సాగుచేస్తున్నారని సీపీఎం నాయకులు మంత్రికి వివరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పోడుభూముల సర్వే చేసి హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని సర్వేపనులు ప్రారంభించిందని.. అయితే ఆ సర్వేలో ఈ గ్రామాన్ని చేర్చలేదన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ.. అక్కడే నివసిస్తున్న గిరిజనులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని నాయకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మంత్రిగా జోక్యం చేసుకొని ఆ భూమిని సర్వే జాబితాలో చేర్చి వాస్తవ సాగుదారులకు పట్టాలు ఇప్పించేందుకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా సీపీఎం నాయకులు, సాగుదారులు మంత్రిని కోరారు.

పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 100 మంది డిఎస్పిలు

వారికి ప్రమోషన్లు కల్పించండి

సిఎం కెసిఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో 1996 సబ్‌ఇన్‌స్పెక్టర్ బ్యాచ్ వాళ్లు కొన్ని సంవత్సరాలుగా డిఎస్పి పదోన్నతల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి పదోన్నతలు కల్పించాలని సిఎం కెసిఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు లేఖ రాసారు. గత 26సంవత్సరాలుగా వీళ్లు ఎదురుచూస్తున్నారన్నారు. 26 సంవత్సరాలలో వీరికి కేవలం ఇన్‌స్పెక్టర్‌గా ఒక్కటే ప్రమోషన్ వచిందన్నారు. ఇన్‌స్పెక్టరగ అయిన తరువాత వీరిలో కొందరికి మాత్రమే డిఎస్పిలుగా పదోన్నతులగా వచ్చాయన్నారు. ఇంకా 100మందికిపైగా డిఎస్పి పదోన్నతులుగా ఎదురుచూసున్నారన్నారు. మూడు సంవత్సరాలుగా డిఎస్పి ప్రమోషన్ కోసం వేచిచూస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ వీరికి పదోన్నతలు ఇవ్వాలని కోరుతున్నానన్నారు. ఈ అంశాన్ని ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ అంశంపై సభలో మంత్రి మహముద్ అలీ స్పందించి ఈ అంశాన్ని పరిశీలిస్తామని సిఎం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారన్నారు. అందుకే నేను మీకు గుర్తు చేసేందుకు లేఖ రాస్తున్నానన్నారు. వీరి అభ్యర్థతను పరిశీలించి డిఎస్పిలుగా పదోన్నతులు ఇవ్వాలనికోరుతున్నానన్నారు.

గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: తెలంగాణలోని గురుకుల జూనియర్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు తెలంగాణ స్టేట్ రెసిడెన్షిల్ జూనియర్ కాలేజ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టిఎస్‌ఆర్జేసీ) సెట్-2023 నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 2,996 సీట్లు ఉండగా, ఇందులో ఎంపీసీలో 1,496 సీట్లు, బైపీజీలో 1,440 సీట్లు, ఎంఈసీలో 60 సీట్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 31వ తేదీ కాగా, ప్రవేశ పరీక్షను మే 6వ తేదీన నిర్వహించనుంది. ఈ ప్రవేశ పరీక్షను రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట్, మెదక్ జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది.

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

రాష్ట్రంలో విద్యావిధానాన్ని జాతీయం చేయాలి

ప్రాథమికవిద్య నుంచి ఉన్నతవిద్య వరకు ఉచితంగా అందించాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 5, ప్రభాతవార్త: విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు ఫీజులను దండుకుంటున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ విద్యా సంస్థలు ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసించడం వల్లనే ప్రతి ఏడాది వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన సిఎం కెసిఆర్ గుండె కరగడం లేదని, చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన బిసి విద్యార్థి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలతో కుమ్ముకై భాగస్వామ్యులైనారని అందువల్లనే ఆ సంస్థలపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత మూడేళ్ల నుంచి ప్రభుత్వం విద్యార్థుల ఫీజుల రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల చదువులు మానేసి వేరే పనులు చేసుకుంటున్నారని, విద్యార్థులను చదువులకు దూరం చేసేందుకు బర్రెలు, గోర్రెలు, చేప పిల్లలు పంపిణి చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. విద్యను జాతీయం చేయాలని ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వారంపదిరోజుల్లోగా ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే సహించేది లేదని సిఎం కుర్చి కోసం ఉద్యమిస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. అనంతరం ఆయన తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు మహేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయితేజను నియమించారు. వారం రోజుల్లో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, నాయకులు విక్రమ్‌గౌడ్, గుడూరు భాస్కర్, బడెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం

బస్తీ దవాఖానాలు పేదల దోస్తీ దవాఖానాలు

ఆర్థిక, ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు

బస్తీ దవాఖానను ప్రారంభస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక, మార్చి 5, ప్రభాతవార్త: మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరిక మేరకు దుబ్బాక 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య,వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణంలో 16 వార్డులో వార్డు కౌన్సిలర్ దేవుని లలిత వార్డులో వంద పడకల ఆసుపత్రలో డయాలసిస్ సెంటర్‌తో పాటుగా రింగ్ రోడ్డు నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అలాగే రామ సముద్రం కట్టపై వీధి లైట్లు, బెస్తా సంఘం అభివృద్ధికి నిధులతో పాటుగా డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద బస్తీ దవాఖానను ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, ఫారుక్ హుస్సేన్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మలతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించే క్రమంలో ఆసుపత్రికి డయాలసీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కోరగా 100 పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు తగినా ఏర్పట్లు చేపిస్తాన్నాని మాట ఇచ్చాను, అదె మాట ప్రకారం ఈ రోజు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిచుకున్నామని తెలిపారు. కిడ్నీ సంబందిత వ్యాధులు ఉన్న రోగులు గతంలో కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వైద్యం కోసం వెల్లె వారిని నేటి నుండి కిడ్నీ సంబంధిత రోగుల సమస్యలు తీరుతాయన్నారు. డయాలసిస్ సెంటర్ డయాలసిస్ రోగులకు వరంగా మారిందన్నారు. డయాలసిస్ రోగులకు ఆసర పెన్షన్, ఉచిత బస్‌పాస్ అందిస్తున్న ఘనత కేవలం కేసిఆర్ సర్కార్‌దే నన్నారు. త్వరలో వంద పడకల ఆసుపత్రిలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో రోగులకు మేరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి కితాబు ఇచ్చారు. అన్ని వసతులతో కూడిన వెజ్, నాన్ వెజ్ ఇంటిగ్రెటేడ్ మార్కెట్ పనులను వారంలో ప్రారంభిస్తామని వెల్లడించారు. తెలంగాణ సర్కార్ పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా బస్తీదవాఖానాలను ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు, 154 రకాల మందులని ఉచితంగా ఆందిస్తున్నది ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కాశీనంధం, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతల జ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్, ఏఈ పృద్వీరాజ్, ఎంపిడిఓ భాస్కర శర్మ, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దివంగత సాయన్న సేవలు మరువలేనివి

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 5, ప్రభాతవార్త: నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్‌లోని సిల్వర్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే జి. సాయన్న విగ్రహాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. సాయన్న 72వ జయంతి సందర్భంగా కేక్ కటించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనంగా సాయన్న జయంతి వేడుకలు జరుపుకోవాల్సిన సమయంలో ఆయన భౌతికంగా మనమధ్య లేకపోవడం చాలా భాదాకరమన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా 5 పర్యాయాలు పని చసిన సాయన్న నిరంతరం ప్రజల మధ్యనే ఉంటు సమస్యల పరిష్కారంతో పాటు నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యాక్రమంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, సాయన్న కుమార్తె నివేదిత, టీఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి తదితరులు

మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకూ మద్యం విక్రయాల్లో 20.11 శాతం వృద్ధి రేటు నమోదైంది. రాష్ట్రంలో గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెల వరకూ రికార్డు స్థాయిలో 28, 894 కోట్ల రూపాయల మేర మద్యం విక్రయాలు జరిగి నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో లిక్కర్ వాటా 80 శాతం కాగా, బీర్ వాటా 20 శాతం గా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి బీర్ల విక్ర యాలతో పోలిస్తే ఇప్పుడు 20 శాతం పెరుగుదల నమోదైంది. ఇప్పటివరకూ 3.50 కోట్ల లిక్కర్, 4.52 కోట్ల బాక్సుల బీర్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది కాలంలో తెలంగాణో 2,467.36 బల్క్ లీటర్ల బీర్‌ను సేవిం చడంతో తలసరి బీరు వినియోగం 6.99 శాతంగా రికార్డయింది.

నిలిచిన పప్పు శనగ కొనుగోళ్లు

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పప్పు శనగ కొనుగోళ్లు నిలిచిపోయాయి. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ చౌరస్తాలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వారం రోజులుగా జరుగుతున్న పప్పు శనగ కొనుగోళ్లు నిలిపివేశారు. మార్కెట్‌లో అలంపూర్, కలుగొట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ మేరకు అలంపూర్‌కు 5,900 క్వింటాళ్లు, కలుగొట్ల సహకార సంఘానికి 2,600 క్వింటాళ్లకు అనుమతులు రాగా శనివారం మధ్యాహ్నమే ఈ కోటా పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. కోటా పూర్తి కావడంతో అప్పటి నుండి పప్పు శనగ కొనుగోళ్లను నిలిపివేసినట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు.

మరో రూ.1,000 కోట్ల అప్పునకు ఇండెంట్

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం చేసేందుకు ఇండెంట్ పెట్టింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంక్‌కు తెలిపింది. ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే బహిరంగ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించుకోనుంది. ఇందులో 500 కోట్ల రూపాయలు 11 ఏళ్ల కాలానికి, మరో 500 కోట్ల రూపాయలు 23 ఏళ్ల కాల పరిమితితోను రుణాన్ని సమకూర్చుకోనుంది.

కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు

హైదరాబాద్ జిల్లాలో అడ్డగోలు వ్యవహారాలు

కృత్రిమ కండల కోసం హార్మోన్ ఇంజక్షన్లు, ట్యాబ్లెట్లను విక్రయిస్తూ టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేరగాళ్లు

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: నగరంలోని జిందు అక్రమాలకు కేరాఫ్‌గా మారాయి. జిందలలో వ్యాయామం చేసేందుకు, దేహదారుడ్యం పెంచుకునేందుకు వచ్చే యువతకు కృత్రిమంగా కండలు పెరిగేందుకోసం నిర్వాహకులు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడుతున్న వైనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు నేరగాళ్లు పట్టుబడగా వారి వద్ద నుంచి 180 హార్మోన్ ఇంజక్షన్లతో పాటు 1100 ట్యాబ్లెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. వైజాగ్‌కు చెందిన దాల్‌సెట్టి ఒంప్రకాష్ (40) కొంతకాలంగా నగరంలోని సనత్‌నగర్‌లో వుం టూ ఫ్రీలాన్స్ జిం ట్రైనర్‌గా కొనసాగుతున్నాడు. కూకట్‌పల్లిలో జిం ట్రైనర్‌గా వుంటున్న ఇతను తన వృత్తిలో ఆశించిన మేరకు ఆదాయం రాకపోవడంతో పక్కదారి ప ట్టాడు. తన వద్ద జింలో శిక్షణకు వచ్చే వారికి కృత్రిమంగా కండలు పెంచుకునేందుకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను వాడాలని సూచించేవాడు. ఒంప్రకాష్ మాటలను కొంతమంది విశ్వసించి, వీటిని తమకు ఇవ్వాలని కోరేవారు. దీంతో హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను సమకూర్చుకునేందుకు ఓం ప్రకాష్ వైజాగ్‌కు చెందిన తన చిన్ననాటి స్నేహితుడు అవినాష్‌తో మాట్లాడాడు. అవినాష్ ఫార్మా రంగంలో వుండడం, అతను కూడా ఈ తరహా గోల్‌మాల్ వ్యాపారాలు చేస్తుండడంతో ఇద్దరి మధ్య డీల్ కుదిరింది. దీని తరువాత అవినాష్ హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను ఓం ప్రకాష్‌కు తక్కువ ధరకు ఇస్తుండగా దీనిని అతను ఎక్కువ ధరకు తన వద్దకు వచ్చే యువకులకు అమ్మేవాడు. ఇదే సమయంలో అంబర్‌పేట్‌కు చెందిన సరోడె నరేష్ (38)తోనూ ఓం ప్రకాష్ పరిచయం పెంచుకున్నాడు. ఇతని వద్ద నుంచి హార్మోన్‌లకు సంబంధించిన ట్యాబెట్లను కొనేవాడు. దీంతో పాటు చాంద్రాయణగుట్టకు చెందిన మరో జిం ట్రైనర్ సయ్యద్ ఫారుక్ (27)తోనూ ఓం ప్రకాష్ పరి చయం పెంచుకుని అతని వద్దకు వచ్చే యువకులకు హార్మోన్ ఇంజక్షన్లతో పాటు ట్యాబ్లెట్లను అమ్మసాగాడు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండ ల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలోని పోలీసు బృందం, సంజీవరెడ్డి నగర్ పోలీసులతో కలిసి గురువారం రాత్రి ఎస్ఆర్ నగర్ పరిధిలో దాడిచేయగా ఓం ప్రకాష్, నరేష్, సయ్యద్ ఫారుఖీలు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి హార్మోన్లకు సంబంధించి దురడెక్స్ 250 ఎంజి ఇంజక్షన్లు 120, సిజెట్ 250, ఎంజి ఇంజక్షన్లు 60, స్టాంబియర్ 10 ఎంజి ట్యాబెట్లు 500, ఎయిర్ క్లీన్ 40 ఎంజి మాత్రలు 500, డెబోలన్ 10 ఎంజి మాత్రలు 100 పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితులను త దుపరి విచారణ నిమిత్తం ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు.

ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

అక్టోబర్ 1న ఢిల్లీలో భారీ బహిరంగ సభ: స్థితప్రజ్ఞ

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ అన్నారు. నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం ఢిల్లీలోని ఎన్‌డి తివారీ భవన్‌లోని యూత్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 1న ఉద్యోగులతో ఢిల్లీలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఎన్నికలు జరుగనున్న హర్యానా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో సిపిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతోపాటు ఓటిఫర్ఓ పి ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. నాడు కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత బిజెపి ప్రభుత్వం కూడా పిఎఫ్ఆర్‌డి ఏ చట్టాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల సొమ్మును కార్పొరేట్ల పాలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవల హర్యానాలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులపై లాఠీ చార్జీ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈచర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎం.ఓపిఎస్ దేశంలోని ప్రతి జిల్లాలో ఏప్రిల్ 16న పెన్షన్ రాజ్యాంగ మార్చ్‌ను నిర్వహించాలన్నారు. జూన్ 1 నుంచి పాత పెన్షన్ స్కీం జాతీయ ఉద్యమం క్విట్ ఇండియా రథయాత్రను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వ హిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 9 వరకు జాతీయ కార్యవర్గం పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఘంటి బజావో, పెన్షన్ దిలావో, ఎంపి, ఎంఎల్ఏ కార్యక్రమాలను అదే విధంగా అక్టోబర్ 1న వ తేదీన ఢిల్లీ రాంలీల మైదానంలో పెన్షన్ శంఖ్ నాద్ భారీ బహిరంగ సభను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సమావేశానికి 22 రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులతోపాటు రైల్వే ఆర్డినెన్స్, పోస్టల్, సీపీడబ్ల్యూడీ తదితర శాఖల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు. తెలంగాణ సిపిఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్‌గౌడ్‌లతోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు విజయ్‌కుమార్ బందు, సుబ్జిత్‌సింగ్, దారివాల్, విత్తేష్ కండెల్కర్, పరమానంద దహేరియా, అమ్రిక్ సింగ్ పెమజోన్గజె తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం ప్రధాన కార్యదర్శి స్థితప్రజ్ఞ

ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు

నేటి సాయంత్రంలోపు పరీక్షా కేంద్రాల వివరాలు ఇవ్వాలి

డిఇఓలకు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఆదేశం

హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను ఆదేశించారు. జిల్లాల్లో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారో తెలుపుతూ నేటి(సోమవారం) సాయంత్రం వరకు వివరాలను డైరక్టర్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన వాటిలో సీఎస్ రూమ్‌లలో రెంటల్ పద్ధతిలో గానీ, పర్మినెంట్‌గా గానీ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో ఎన్ని పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశారు.. వాటిలో ఇప్పటికే సీసీటీవీ కెమెరాలు ఉన్న పరీక్షా కేంద్రాలు ఎన్ని.. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సిన కేంద్రాలు ఎన్ని అనే పూర్తి వివరాలను డైరక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా పంపించాలన్నారు. డీఈవోలు పంపించే వివరాల ఆధారంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అయితే ప్రైవేటు విద్యాసంస్థల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. ఆయా పరీక్షా కేంద్రంలోని సీఎస్ రూమ్‌లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రైవేటు విద్యా సంస్థలే ఏర్పాటు చేసేలా చూడాలని డీఈవోలను డైరక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది ఏప్రిల్ 3 నుంచి 13 వరకు ఎస్ఎస్‌సీ పరీక్షలు జరగనున్నాయి. గత ఏడాది రాష్ట్రంలో 2861 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2022-23లో జరిగిన పరీక్షలకు 5,09,275 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

శిక్ష తక్కువవుతుందని లొంగిపోయిన హరిహరకృష్ణ

నిందితుడిని మానసిక వైద్యునితో పరీక్షించే అవకాశం

హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 5, ప్రభాతవార్త: బిటెక్ విద్యార్థి నవీన్ హత్య కేసు నిందితుడు హరిహరకృష్ణ పక్కా ప్రణాళికతో హత్యచేసి సాక్ష్యాధారాలను మార్చే ప్రయత్నాలు చేసి చివరకు పోలీసులకు లొంగిపోయినట్లు కస్టడీలో వెల్లడించినట్లు సమాచారం. హత్య చేసిన అనంతరం పోలీసులకు స్వయంగా లొంగిపోతే శిక్ష తగ్గుతుందని, హత్య ప్రణాళిక కూడా పలు వీడియోలలో చూసి పథకం వన్ని హత్య చేసినట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ ఇచ్చే సమాధానాలతో పోలీసులే విస్తుపోయారు. ఇంత క్రూరంగా తన స్నేహితుడిని హత్య చేసినప్ప టికీ హరిహరకృష్ణలో ఎలాంటి పశ్చాతాపం లేకపోవడంతోపాటు మామూలుగా ఉండడంతో పోలీసులు మానసిక స్థితిని సైకాలజిస్టుకు చూపించే ఆలోచనలో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. హరిహరకృష్ణ హత్య జరిగిన అనంతరం ఖమ్మం, వరంగల్ తద

సానియా స్టార్ ఛాంపియన్: కెటిఆర్

జర్నీ మొదలు పెట్టిన చోటే ముగించిన సానియా

ఫేర్‌వెల్ మ్యాచ్‌లో టెన్నిస్ క్వీన్ కంటతడి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి5: టెన్నిస్ క్రీడలో ఎందరో రాణించేందుకు ప్రేరణగా స్టార్ ఛాంపియన్ సానియా మీర్జా నిలిచారని రాష్ట్ర మున్సిపల్,ఐటీ,పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జనవరిలో టెన్నిస్ కేరియర్‌కు వీడ్కోలు పలికిన భారతీయ టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా కోరిక మేరకు హైదరాబాద్‌లో ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫేర్‌వెల్ మ్యాచ్ ఆదివారం సాయంత్రం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెటిఆర్‌తో పాటు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సానియా మీర్జాకు జ్ఞాపికను అందజేసి మంత్రి కెటిఆర్ మాట్లాడారు. అంతకు ముందు... తాను ఒనమాలు నేర్చుకొన్న ఎల్‌బీ స్టేడియంలో స్థానిక అభిమానుల కేరింతలు,చప్పట్ల మధ్య వీడ్కోలు మ్యాచ్‌లో హుషారుగా ఆడారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత సానియా మీర్జా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. 20 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జరిగిన సంఘ టనలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కాగా, ఈ మ్యాచ్‌లో గతంలో తాను జోడీ కట్టిన గ్రాండ్‌స్లామ్ చాంపియన్లు రోహన్ బోపన్న,ఇ వాన్ డోడిగ్,మాటెక్ శాండ్స్,కారా బ్లాక్,మరియన్ బర్తోలీలతో సానియా పోటీ పడింది. తన ట్రేడ్ మార్క్ షాట్లతో అభిమానులను అలరించారు. సానియా చివరి మ్యాచ్ కావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. చప్పుట్లు,కేరింతలతో సానియాను ఉత్సాహపరిచారు.

ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దేందుకే నా సమయం..

మ్యాచ్ అనంతరం సానియా మిర్జా మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. బ్యాడ్మింటన్ తరహాలో టెన్నిస్ లోనూ సమర్థమైన వ్యవస్థ నిర్మితం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఇక భవిష్యత్ తరాన్ని తీర్చిదిద్దం కోసం తన సమయాన్ని వెచ్చి స్తానని ఆమె చెప్పారు. వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి పాలనలో భాగస్వామిని కావాలనుకొంటున్నా, సినిమా రంగం వైపు అడుగులు వేయాలని అనుకోలేదని, బాలీవుడ్ అవకాశం వచ్చినా తిరస్కరించానని మిర్జా వెల్లడించారు. తన కుమారుడు ఇజాన్‌కు బ్యాడ్మింటన్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. వింబుల్డన్ జూనియర్ ఛాంపియన్‌షిప్ నెగ్గి తొలిసారి ఇక్కడకు వచ్చినప్పు లభించిన అపూర్వ స్వాగతం తన జీవితంలో మరువలేని ఘట్టమని వివరించారు. సొంత గడ్డపై నన్ను ఎంతగానో అభిమానించే ఫాన్స్ మధ్య తుది మ్యాచ్‌తో కేరీర్‌కు వీడ్కోలు పలకాలని ఎంతగానో కోరకున్నా,గొప్ప ప్రయాణాన్ని పూర్తి చేసుకుని మొదలు పెట్టిన చోటీకి వచ్చానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాట్స్ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్, క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి నందీప్‌కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజరుద్దీన్, సిక్సిర్ల కింగ్ యువరాజ్‌సింగ్, సీతారామం హీరో దుల్కర్ సల్మాన్‌తో పాటు పలువురు ప్రముఖులు ఈ మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించారు.సానియా మీర్జా తల్లిదండ్రులు, చాముండేశ్వ రినాథ్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు, హీరోలు మహేశ్‌బాబు, అల్లు అర్జున్, ఎఆర్ రహమాన్, సురేష్ రైనా, జహీర్‌ఖాన్, ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు మరికొందరు ప్రముఖులు హాజరయ్యారు.

రాయల్ ఛాలెంజర్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

60 పరుగుల ఆధిక్యంతో గెలుపు.. 223 పరుగుల భారీ స్కోర్‌తో రికార్డు

కెప్టెన్ మెగ్‌లానింగ్ 72, షఫాలీ వర్మ 84 పరుగులతో రాణింపు

ముంబయి, మార్చి 5: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్ 2023)లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్‌లానింగ్(43 బంతులకు 14 ఫోర్లతో 72 పరుగులు), షఫాలీ వర్మ(45 బంతులకు 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84 పరుగులు) అర్ధ శతకాలతో జట్టును విజయ తీరాలకు చేర్చారు. ఈ భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 163 పరుగులకే పరిమితమైంది. రాయల్ జట్టులోని స్మృతి మంధాన(23 బంతులకు 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 35 పరుగులు),హీథర్ నైట్(34 పరుగులు), ఎల్లీస్ పెర్రీ(31 పరుగులు), మెగన్ స్కట్(30 పరుగులు) మాత్రమే చెప్పుకోదగిన స్కోర్ చేశారు.

ఢిల్లీ బౌలర్లలో తారా నోరీస్ ఐదు వికెట్లు, ఆలిస్ కాప్సే రెండు, శిఖాపాండే ఓ వికెట్ తీశారు. రాయల్ తరఫున బౌలింగ్‌లో హీథర్ చెప్పుకోదగిన ప్రతిభ కనబరిచింది. వరుస బౌండరీలతో విరుచుకుపడిన ఢిల్లీ బ్యాటర్లు షఫాలీ, మెగ్‌లానింగ్‌లను ఒకే ఓవర్‌లో ఔట్ చేయడం కొంత ఊరటనిచ్చింది. లానింగ్ క్లీన్‌బౌల్డ్ కాగా, షఫాలీ..వికెట్ కీపర్ రిచాఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేపట్టిన మెరిజన్నే 39 పరుగులు, జెమీమా 22 పరుగులతో రాణించారు. మొత్తమ్మీద ఢిల్లీ జట్టు 223 పరుగులతో ఓ రికార్డు నెలకొలిపింది. డబ్ల్యూపిఎల్ 2023కు సంబంధించి మొదటిరోజు 207 స్కోర్‌తో విజయం సాధించిన ముంబయి ఇండియన్స్‌కన్నా ఢిల్లీ క్యాపిటల్స్ అధిక స్కోర్ చేయడం గమనార్హం.

గుజరాత్ జెయింట్స్‌కు దడ పుట్టించిన లెఫ్ట్‌హ్యాండ్ బౌలర్ సైకా ఇషాక్!

ముంబయి, మార్చి 5: మహిళల ప్రీమియర్ లీగ్ తొలి మ్యాచ్‌లో ఓ అమ్మాయి అందరి దృష్టినీ ఆకట్టుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టుపై హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ 207 పరుగులు చేయగా, గుజరాత్ జెయింట్స్ 64 పరుగులకే కుప్పకూలింది. దాంతో, 143 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఘన విజయం అందుకుంది. గుజరాత్ జెయింట్స్‌ను తక్కువ పరుగులకే ఔట్ చేయడం వెనుక ముంబయి ఇండియన్స్ జట్టులోని బౌలర్ల కృషి కీలకమైంది. అందులోనూ ఓ అమ్మాయి బౌలింగ్ తీరు గుజరాత్ జెయింట్స్‌ను గడగడలాడించింది. ఆ అమ్మాయి పేరు సైకా ఇషాక్..3.1 ఓవర్లలో 11 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసింది. దాంతో, ఎవరా సైకా ఇషాక్ అంటూ నెటిజన్లు వెతకడం ప్రారంభించారు.

సైకా ఇషాక్.. బెంగాల్‌లోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్, లెఫ్ట్‌హ్యాండ్ ఆర్థోడాక్స్ బౌలర్ అయిన 27 యేళ్ల ఇషాక్..టీమిండియా తరఫున ఇప్పటివరకూ ఆడలేదు. ఇండియా డి ఉమెన్, ట్రైల్ బ్లేజర్స్, బెంగాల్ అండర్ 19,బెంగాల్ అండర్ 23, ఇండియా ఎ ఉమెన్ జట్ల తరఫున ఆమె ఆడింది. 2022లో జరిగిన టి 20 ఛాలెంజ్ టవర్నమెంట్‌లో ట్రైల్ బ్లేజర్స్ తరఫున కూడా ఆమె ఆడింది. సీనియర్ ఉమెన్ టి 20లో బెంగాల్ తరఫున పంజాబ్‌తో ఆడినపుడు భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తోపాటు యాస్తికాభాటియా వికెట్లను పడగొట్టిన రికార్డు ఆమెకుంది. 2021 డిసెంబర్ 24న ఇండియా సితో ఆడిన ఓ మ్యాచ్‌లో ఆమె తన సామర్థ్యాన్ని మొదటిసారి క్రికెట్ ప్రపంచానికి చూపింది. ఆ మ్యాచ్‌లో అమేలియా కెర్, హేలీ మాథ్యూస్‌లాంటి అంతర్జాతీయ స్పిన్నర్లను కూడా ఇషాక్ ఫేదవుట్ చేసి సత్తా చాటింది. అంతేగాక, ఆ మ్యాచ్‌లో ఇషాక్ ఐదు ఫోర్లతో వేగంగా 24 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆ ఒక్క మ్యాచ్‌లో ప్రదర్శనతో ఇషాక్ రాత్రికి రాత్రే స్టార్‌గా అవతరించింది. ఇప్పుడు ముంబయి ఇండియన్స్ జట్టు కోసం ఆమెను రూ.10 లక్షలకు కొనుగోలు చేశారు.

నాలుగో టెస్టుకూ ఆసీస్ కెప్టెన్ స్మితేనా..?

అహ్మదాబాద్, మార్చి 5: బోర్డర్..గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్..ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ ఈ నెల 9న అహ్మదాబాద్‌లో ప్రారంభం కానున్నది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో.. వరుసగా రెండు టెస్టుల్లో టీమిండియా విజయం సాధించగా, ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రం ఆసీస్ గెలిచింది. కాగా, నాలుగో టెస్ట్‌కు ఆసీస్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేది ఎవరు అన్న దానిపై ఇంకా స్పష్టత రానప్పటికీ..మూడో టెస్ట్‌కు స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్‌పైనే మరోసారి ఆ బాధ్యత మోపనున్నట్లు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా జట్టుకు రెగ్యులర్ కెప్టెన్ అయిన పాట్ కమిన్స్ రెండో టెస్ట్ తర్వాత స్వదేశానికి వెళ్లాడు. దాంతో, మూడో టెస్ట్‌కు స్మిత్ సారథ్యం వహించాడు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లిని చూసేందుకు కమిన్స్ సిడ్నీ వెళ్లాడు. కమిన్స్ ఇంకా అక్కడే ఉన్నాడు. దాంతో, నాలుగో టెస్ట్‌కు స్టీవ్ స్మిత్ మరోసారి స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే నాలుగో టెస్ట్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు సిద్ధం చేశారు.

నాలుగో మ్యాచ్‌ని తిలకించనున్న ఇద్దరు ప్రధానులు

తన సొంత రాష్ట్రంలో, అదీగాక తన పేరుతో నిర్మించిన స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌ని తిలకించేందుకు ప్రధాని మోడీ హాజరు కానున్నట్లు చెబుతున్నారు. ఆ స్టేడియంలో ప్రధాని మోడీ.. క్రికెట్ మ్యాచ్‌ని తిలకించడం ఇదే మొదటిసారి కాగలదని కూడా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆయనతోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ కూడా నాలుగో మ్యాచ్‌ని తిలకించేదుకు రానున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల భారత పర్యటన కోసం మార్చి 8న ఆల్బనీస్ రానున్నారు. మార్చి 11న ఆయన భారత ప్రధాని మోడీతో కలిసి మ్యాచ్ తిలకించనున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. భారత, ఆస్ట్రేలియన్లకు క్రికెట్ పట్ల ఉన్న అనురక్తి, స్నేహం సుదీర్ఘమైనదని ఆ ప్రకటనలో గుర్తు చేశారు.

విజయానికి వారెట్ బఫెట్ సూత్రాలు!

ముంబై, ఫిబ్రవరి 5: స్టాక్ మార్కెట్లో వారెన్ బఫెట్ అంటే తెలియని ఇన్వెస్టర్ ఉండరు. అంతటి గొప్ప వ్యక్తి, బిలియనీర్. ఆయన చెప్పే సూత్రా లను పాటిస్తూ, పెద్ద మొత్తంలో ఆర్జించే ట్రేడర్స్ ఉన్నారంటే ఆయన విలువేంటో అర్థం చేసుకోవ

చ్చు. యేడాదికోసారి ఇన్వెస్టర్లకు ఆయన సలహా లు ఇస్తుంటారు. ఓ లేఖ ద్వారా తన ఆలోచన లు, సూచనలను పంచుకుంటూ ఉంటారు. దానిపై మార్కెట్లో పెద్ద చర్చ నడుస్తుంది. పెట్టుబడిదారులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వారెన్ బఫెట్ లేఖను వార్షిక నివేదికతో పాటు తన కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే విడుదల చేసింది. కోకో-కోలా, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కంపెనీల్లో తన పెట్టుబడుల గురించి ఆయన అందులో పేర్కొన్నారు. 2.6 బిలియన్ డాలర్లను రెండు దశాబ్దాల్లో 47 బిలియన్లుగా ఎలా మార్చారో వివరించారు. 1994 ఆగస్టు నాటికి 400 మిలియన్ల కోకో-కోలా షేర్లను కొనుగోలు చేసి ఏడేళ్ల గడచినట్లు బఫెట్ చెప్పారు. అప్పటికి వాటి విలువ 1.3 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లోనూ దాదాపు ఇదే మొత్తాన్ని పెట్టి నట్లు తెలిపారు. అదే యేడాది కోకో-కోలా నుంచి 75 మిలియన్ డాలర్లను క్యాష్ డివి డెంట్ కింద అందుకున్నట్లు లేఖలో వెల్లడిం చారు. 2022 నాటికి ఆ డివిడెంట్ విలువ 704 మిలియన్ డాలర్లకు పెరిగినట్లు తెలి పారు. వయసు ఏ విధంగా పెరుగుతుందో అలాగే యేడాదికేడాది డివిడెండ్ కూడా పెరుగుతూ వచ్చినట్లు చెప్పారు. కేవలం తాము త్రైమాసికానికి ఒకసారి వస్తున్న ఆదాయాన్ని లెక్క వేసుకోవడం తప్ప, చేసింది ఏమీ లేద న్నారు. భవిష్యత్తులో ఈ షేర్ల విలువ ఎలా ఉంటుంది అనే విషయాన్ని పెట్టుబడి పెట్టక ముందు క్షుణ్ణంగా పరిశీలించి, విలువ పెరుగుతుందని ముందే ఊహించి నట్లు వివరించారు. అమెరికన్ ఎక్స్‌ప్రెస్ విషయంలోనూ దాదాపు ఇదే విధంగా జరిగినట్లు బఫెట్ వెల్లడించారు. 1995లో దాదాపు 1.3 బిలియన్ డాలర్లతో షేర్లు కొన్న ట్లు చెప్పా రు. 41 మిలియన్ డాలర్ల నుంచి మొద లైన వార్షిక డివి డెండ్, 302 మిలి యన్లకు పెరిగాయ న్నారు. కొన్న విలువతో పోలిస్తే ఇది అంతపెద్ద మొత్తం కానప్పటికీ, స్టాక్ విలువ పెరగడం లో డివిడెండ్ల పాత్ర ఎంతో ఉందని గమనిం చాలని సూచించారు. ఈ సంవత్సరాంతానికి కోక్‌లో పెట్టుబడి విలువ 25 బిలియన్ డాలర్లు కాగా, అమెక్స్ విలువ 22 బిలియన్లకు చేరినట్లు పేర్కొన్నారు. వీటి నికర విలువ తన కంపెనీలో హోల్డింగ్స్‌లో దాదాపు 5శాతం ఉందని స్పష్టం చేశారు. అయితే ఇదే మొత్తాన్ని అమెక్స్, కోకో-కోలాలో కాకుండా 30యేళ్ల హై గ్రేడ్ బాండ్స్‌లో పెట్టినట్లయితే బెర్క్‌షైర్‌లో వాటి విలువ కేవలం 0.3శాతం మాత్రమే ఉండేదన్నారు. 1990లలో ఈ పని చేసి ఉంటే, 2022 నాటికి పెట్టుబడిగా పెట్టిన అదే 1.3 బిలియన్ డాలర్ల సంపద మాత్రమే మిగిలేదని చెప్పారు. అప్పటి లాగానే ఇప్పటికీ 80 మిలియన్ డాలర్ల వార్షిక ఆదాయం మాత్రమే పొందగలిగే వాడినని స్పష్టం చేశారు. కాబట్టి పెట్టుబడి పెట్టే ముందు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, షేర్ విలువ పెరుగుదలను అంచనా వేయాల్సిన అవసరంఉందని సూచించారు. అప్పు డే పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్‌కు సరైన విలువ పొందవచ్చని హితవు పలి కారు.

ఇకపై డిపాజిట్ల సేకరణ బ్యాంకులకు సవాలే

ముంబై, మార్చి 5: మార్జిన్ల పై ఒత్తిడిపడకుండా డిపాజిట్లను సమీకరించుకోవడం బ్యాంకులకు సవాలేన ని ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ అభిప్రాయపడింది. రుణాలకు నిధుల కేటాయింపు ల్లో కొత్త నమూనాకు మారుతుండడం కూడా వాటికి సవాలేనని పేర్కొంది. ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్యమైన బ్యాంకింగ్ రంగంపై వచ్చే ఆర్థిక సంవత్సరానికి న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపింది. బ్యాలన్స్ షీట్లు బలంగా ఉండడంతోపాటు రుణాలకు వ్యవస్థలో అధిక డిమాండ్, వడ్డీరేట్ల అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర బ్యాంకులు పెంపును అమలు చేసినట్లు తెలిపింది. గతేడాది మే నుంచి ఆర్‌బిఐ రెపోరేటును 2.5శాతం మేర పెంచడం విదితమే. బ్యాంకులు తమ రుణ వితరణ డిమాండ్‌ను చేరుకునేందుకు అవి హోల్‌సేల్ డిపాజిట్లు, బల్క్ డిపాజిట్లపై ఆధారపడుతున్నట్లు వెల్లడించింది. సూక్ష్మ రుణ సంస్థలు కరోనా సమయంలో తగిలిన గట్టి ఎదురుదెబ్బ నుంచి బయటకు వచ్చాయని, ఇండియా రేటింగ్స్ మరో నివేదికలో పేర్కొంది. అయితే రానున్న 12-18 నెలల కాలంలో సూక్ష్మ రుణ పరిశ్రమ ముందు రెండు కీలక రిస్క్‌లు ఉన్నట్లు ఇండియా రేటింగ్స్ నివేదిక తెలిపింది. ఇందులో ఒకటి ద్రవ్యోల్బణం కాగా, రెండవది ఎన్నికలకు సంబంధించి పరిణామాలని తెలిపింది. అయితే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలకు గడ్డుకాలం ఎదురైంది. పెరుగుతున్న వడ్డీరేట్లు, ప్రాపర్టీ ధరలు గృహాల అందుబాటుపై ప్రభావం చూపిస్తోందఇ. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో హెచ్‌డిఎఫ్‌సిల రుణాల వృద్ధి కొత తగ్గి 12.3 శాతానికి పరిమితం అవుతుందని ఇండియా రేటింగ్స్ తెలిపింది. ఇందుకు సంబంధించి ఓ నివేదికను విడుదలచేసింది. ఈ అంశాలకు తోడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కూడా రుణ గ్రహీతల నగదు ప్రవాహంపై ప్రభావం చూపిస్తున్నట్లు పేర్కొంది.

వాణిజ్యం

న్యూఢిల్లీ, మార్చి 5: చెక్కులకు సంబంధించిన మోసాల నుంచి వినియోగదారులను రక్షించేం దుకుగానూ ప్రభుత్వ రంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన మొత్తాల చెక్కులకు చెల్లింపులు చేసేం దుకు, సదరు చెక్ ఇచ్చిన వ్యక్తి నుంచి కీలక వివరాల పునఃధ్రువీకరణ తప్పనిసరిఅని పిఎన్‌బి తెలిపింది. పాజిటివ్ పే సిస్టమ్ (పిపిఎస్)లో భాగంగా ఏప్రిల్ 5 నుంచి ఇది అమల్లోకి వస్తుం దని స్పష్టం చేసింది. అధిక విలువ కలిగిన చెక్కుల విషయంలో మోసాలు జరగకుండా బ్యాంకు ఖాతాదారులను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్యాంకు వెల్లడించింది. పిపిఎస్ సదుపాయాన్ని ఉపయోగించు కోవడంలో తుది నిర్ణయం ఖాతాదారుదే ఉంటుంది. కానీ రూ.5 లక్షలు లేదా అంతకు మించి విలువున్న చెక్కుల కు పిపిఎస్ తప్పనిసరి చేయడంపై బ్యాంకులు నిర్ణయం తీసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలు చెబుతు న్నాయి. ఇందులో భాగంగానే గతేడాది మార్చిలో పిఎన్‌బి రూ.10 లక్షల కంటే ఎక్కువ విలు వైన చెక్కులకు పిపిఎస్ విధానం తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసు కుంది. తాజాగా దీన్ని రూ.5 లక్షల కుపైగా చెక్కులకు అమలు చేస్తున్న ట్లు తెలిపింది. ఈ విధానం వల్ల చెక్కుల చెల్లింపుల కోసం వినియోగ దారులు బ్యాంకు అకౌంట్, చెక్‌నంబర్లు, చెక్‌ఆల్ఫా కోడ్, ఇష్యూ తేదీ, విలువ మొత్తం, ఎవరికి చెల్లింపు లు చేయాలో సదరు వ్యక్తి పేరు వంటి వివరాల ను తెలియచేయాలి. చెక్ క్లియరింగ్ కోసం పంపడానికి 24 గంటల ముందుగా ఈ వివరా లను బ్యాంకుకు తెలియచేయాల్సి ఉంటుంది. ఇంటర్నెట్, మొబైల్, ఎస్ఎంఎస్ బ్యాంకింగ్, లేదా ఆకౌంట్ ఉన్న బ్రాంచ్ ద్వారా వివరాలు ఇవ్వొచ్చు. ఎన్‌పిసిఐ రూపొందించిన ఈ పిపిఎస్ విధానం ద్వారా అధిక విలువైన చెక్ వివరాలను పునఃధృవీకరణ చేయడం ద్వారా బ్యాంకులు తమ వద్ద ఉన్న వివరాలతో సరిపోల్చుకున్న తర్వాతే చెక్ క్లియర్ చేసి చెల్లింపులు చేస్తాయి.

5 లక్షలపైన చెక్కులకు రీ-వెరిఫికేషన్ తప్పనిసరి: పిఎన్‌బి

ఆటోమొబైల్స్‌కు తీరని చిప్ సమస్యలు

న్యూఢిల్లీ, మార్చి 5: కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో వాహనాల పరిశ్రమకు మొదలైన సెమీ కండక్టర్ల కష్టాలు ఇంకా పూర్తిగా తీరలేదు. గతంతో పోలిస్తే తీవ్రత కొంత తగ్గినా ఇప్పటికీ చిప్‌ల కొరత వెన్నాడుతూనే ఉంది. దీంతో ఆర్డర్లు పుష్కలంగా ఉన్నా ఆటో మొబైల్ కంపెనీలు ఉత్పత్తిని పెంచుకోలేకపోతు న్నాయి. ఫలితంగా పెండింగ్ ఆర్డర్లు పేరుకుపోతు న్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా ఆటోమొబైల్ కంపెనీ లు దాదాపుగా ఇవే విషయాలను ప్రస్తావించాయి. రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసి కంలో పరికరాల సరఫరాపరమైన సమస్య స్వల్పంగా పెరిగిందని మారుతీ సుజుకి ఇండియా (ఎంఎస్ఐఎల్) పేర్కొంది. మూడవ త్రైమాసికంలో దాదాపు 46వేల వాహనాలను ఉత్పత్తి చేయలేక పోయినట్లు తెలిపింది. ఎలక్ట్రానిక్ పరికరాల లభ్యతపై స్పష్టత లేకపోవడంతో ఉత్పత్తి ప్రణాళికలు వేసుకోవడం సవాలుగా మారిందని ఎంఎస్ఐఎల్ వివరించింది. దీనితో మూడు త్రైమాసి కం ఆఖరు నాటికి 3,63,000 వాహనాల ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయ,ఇ వీటిలో 1,19,000 ఆర్డర్లు ఇటీవల ప్రవేశపెట్టిన మోడల్స్‌వే ఉన్నట్లు కంపెనీ పేర్కొంది. ఎంఅండ్ఎం కూడా దాదాపు ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది. కొత్తగా ఎలక్ట్రిక్‌వాహనాల తయారీ టికీ ప్రస్తుతమున్న ప్లాంట్ల సామర్థ్యాలను పూర్తిస్థాయి లో వినియోగించుకోవడంలో సవాళ్లు ఎదురవుతు న్నాయి. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థల్లో ఆటంకాలే ఇందుకు కారణమని కంపెనీ ఈడీ రాజేశ్ జెజూరికర్ వెల్లడించారు. స్కార్పియో, ఎక్స్‌యుపి 700 వంటి వాహనాల తయారీలో దాదాపు 200 రకాల సెమీకండక్టర్ చిప్స్ అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంఅండ్ఎం వద్ద 2,66,000 వాహనాలకు ఆర్డర్లు ఉన్నాయి.



కోసం తెలంగాణ, మహారాష్ట్రలో దాదాపు రూ.11 వేల కోట్లతో పెట్టుబడి ప్రణాళికలను ప్రకటించినప్ప

నిధుల సేకరణకు గ్రీన్‌కో

రూ.5,700 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 5: పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ఉన్న హైదరా బాద్ కంపెనీ గ్రీన్‌కో రూ.5,700 కోట్ల నిధులను సమీకరించింది. సింగపూర్‌కు చెందిన జిఐసి, జపాన్ కంపెనీ ఓరిక్స్ కార్పొరేషన్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో పాటు (ఎడిఐఎ) సంస్థ వ్యవస్థాపకులు అనిల్ చలమలశెట్టి, మహేష్ కొల్లి ఈ మొత్తాన్ని సమకూర్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ ఈక్విటీ నిధులను 25 గిగావాట్‌అవర్ కంటే అధిక నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉండే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌లకు ఉప యోగిస్తామని గ్రీన్‌కో గ్రూప్ జెఎండి మహేష్ కొల్లి వెల్లడించారు. తాజాగా అందుకున్న పెట్టుబడిలో జిఐసి 51శాతం, ఓరిక్స్ 16, ఎడిఐఎ14, వ్యవస్థాపకులు 13శాతం సమకూరినట్లు తెలిపారు. పునరుత్పా దక ఇంధన వనరుల రంగంలో ప్రముఖ సంస్థల్లో ఒకటైన గ్రీన్‌కో గ్రూప్ భారత్ 15 రాష్ట్రాల్లో 7.5 గిగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన, జల విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14